7 లో



జగన్‌పై ఎన్నికల కమిషన్ చర్యలు

- ఉన్మాదిలా వ్యవహరిస్తున్న జగన్ : మంత్రి సోమిరెడ్డి



జ్ఞానభూమి.. విద్యా వికాసానికి హామీ

బినామీ కళాశాలలకు చెక్..

వివరాలు మధ్య పేజీలలో



ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

16 కడప

గురువారం 24 ఆగస్టు 2017



ఏబీఎన్ - ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో

నేడు మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

ప్రతి ఏడాదిలాగే ఈసారి కూడా ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సారథ్యంలో కడప నగరంలోని మూడు ప్రాంతాలలో మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేయనున్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా కొందరు ఔత్సాహికులతో కలిసి మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఆంధ్రజ్యోతి ఏటా నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా గురువారం సాయంత్రం 4 గంటలకు ఎంజాయ్ ఐస్‌క్రీమ్, ఎంజాయ్ ఫుడ్స్ సంస్థ అధినేత ఐస్‌క్రీమ్ రవి సారథ్యంలో ఎంజాయ్ ఐస్‌క్రీం ఆవరణలో విగ్రహాల పంపిణీ నిర్వహిస్తున్నారు. అలాగే సాయంత్రం 4.30 గంటలకు పతంజలి ఆరోగ్య కేంద్రం, మిత్రబృందం ప్రతినిధులు సి.మల్లికార్జున జగదీష్‌ల ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండు నుంచి రైల్వేస్టేషన్ వెళ్లే రోడ్డులోని పతంజలి ఆరోగ్య కేంద్రం వద్ద మట్టి విగ్రహాలు పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమానికి నాగార్జున మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.సూర్యనారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. సాయంత్రం 5 గంటలకు ఐటీఐ సర్కిల్‌లోని వికాస్ విద్యా సంస్థల కరస్పాండెంట్, టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ నేతృత్వంలో వికాస్ పాఠశాలలో విగ్రహాలను పంపిణీ చేస్తారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి (వాసు), కార్పొరేషన్ కమిషనర్ చంద్రమౌళీశ్వర్‌రెడ్డి హాజరు కానున్నారు.

- కడప, సెవెన్‌రోడ్స్

జోరు తగ్గిన బెట్టింగ్

ఆచితూచి పందేలు కాస్తున్న బెట్టింగ్‌రాయుళ్లు

ఎన్నికలు, క్రికెట్ మ్యాచ్‌లపై జిల్లాలో ఎప్పుడూ బెట్టింగ్ జోరుగా సాగుతుంది. జిల్లాలోనే కాదు పొరుగు జిల్లాల్లో ఎన్నికలు జరిగినా ఇక్కడ బెట్టింగ్ కోట్లలో జరగడం సర్వసాధారణం. అయితే ఈసారి బెట్టింగ్‌రాయుళ్లు డీలా పడ్డారు. నంద్యాల ఎన్నికలపై ముందు నుంచి బెట్టింగ్ కాయాలనుకుంటూ ఆరా తీస్తున్న వారు పోలింగ్ దాకా వేచి చూశారు. పోలింగ్ పూర్తయినా గెలుపోటములపై సరైన అంచనాలు రాకపోవడం, కొందరు టీడీపీకి సానుకూలంగా తీర్పు వుంటుందని అభిప్రాయ పడుతుండడంతో బెట్టింగ్ రాయుళ్లు ఆచితూచి అడుగు వేస్తున్నారు.

6 లో



నంద్యాల బరిలో అభ్యర్థులు భూమా బ్రహ్మానందరెడ్డి, శిల్పా మోహన్ రెడ్డి



భూ గందరగోళం

- అధికారుల పాత్రే కీలకం
- ఎటుచూసినా నకిలీ పత్రాల బాగోతం
- మైలవరం తహసీల్దార్ ఆఫీస్ తీరిదీ

భూ సమస్యలు పరిష్కరించాల్సిన రెవెన్యూ అధికార యంత్రాంగం కొన్ని చోట్ల కొత్త సమస్యలను సృష్టిస్తోంది. దీంతో దిక్కుతోచక ప్రజలు గొడవలకు దిగడం, న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు. ఎన్నో సంవత్సరాల తరబడి తరతరాలుగా వస్తున్న తమ భూమిని ఓ అధికారి మరొకరికి ధారాదత్తం చేశారంటూ బాధితులు వాపోతున్నారు. జిల్లాలోని మైలవరం మండలంలో సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు స్థలాలను సేకరించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ భూములతో పాటు రైతులకు సంబంధించిన భూములను కూడా కొనుగోలు చేసేందుకు పరిశ్రమ ప్రతినిధులు ముందుకు వచ్చారు. దీంతో ఉన్నఫలంగా భూముల ధరలకు రెక్కలొచ్చాయి. ఇదే అదునుగా కొంతమంది అక్కడున్న బంజరు భూములకు తప్పుడు రికార్డులు సృష్టించుకోవడం ఒక ఎత్తు అయితే.. అధికారుల సహకారంతో వేరే వ్యక్తుల భూములను తమ పేర్లతో నమోదు చేయించుకోవడం మరో ఎత్తుగడగా సాగింది.

6 లో

ఆంధ్రకేసరి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

జయంతి వేడుకల్లో కలెక్టర్ బాబూరావునాయుడు



పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్, మాట్లాడుతున్న కలెక్టర్ బాబూరావునాయుడు

కడప, కోటిరెడ్డిసర్కిల్ : ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్య మంత్రి స్వాతంత్ర్య సమరయోధుడు ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ బాబూరావునాయుడు పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్‌లోని మీ కోసం హాలులో ప్రకాశం పంతులు జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా కలెక్టర్ ఆంధ్రకేసరి చిత్రపటానికి పూల మాల వేసి నివాళలు అర్పిచాఆరు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోనే మొదటి బాషా ప్రయోక్త రాష్ట్రంగా ఏర్పడ్డాక ఆంధ్రకేసరి తొలి ముఖ్యమంత్రిగా పని చేసి ప్రజలకు అమ్యూలమైన సేవలు అందించారని గుర్తుచేశారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన ఆయన చదువుకునే రోజుల్లో బాలరిష్టాలు అనుభవించారన్నారు. స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని సైమన్ కమీషన్‌కు వ్యతిరేకంగా ఉద్యమం చేశారన్నారు. వ్యతిరేక ప్రదర్శనలో బ్రిటీషువారి తుపాకీకితగన గుండెను చూపి ఆంధ్రకేసరిగా బిరుదాకింతులయ్యారని తెలిపారు. ఎమ్మెల్సీ కత్తినరసింహారెడ్డి మాట్లాడుతూ ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశంపంతులు జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించడం అభినందనీయమన్నారు. ప్రకాశం పంతులు నిరాడబరంగా జీవించడంతో పాటు నిస్వార్థ సేవకు ఆయన మారుపేరన్నారు. ఆంధ్రకేసరి నేటితరానికి మార్గదర్శకుడని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అర్హులకు అంది సమసమాజ స్థాపన జరగాలన్నారు. ఈకార్యక్రమంలో డీఆర్వో నరసింహారావు, సీపీవో తిప్పేస్వామి, నీటి పారుదలశాఖ ఎస్ఈ గోపాల్‌రెడ్డి, పశుసంవర్ధక శాఖ జెడీ జయకుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీలక్ష్మీ, బీసీ కార్పొరేషన్ ఈడీ రామచంద్రారెరడ్డి, డీటీసీ బసిరెడ్డి, డీపీవో సుబ్రమణ్యం, స్టెప్ సీఈవో మమత, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

విగ్రహానికి పూలమాల వేసిన కలెక్టర్

ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 145వ జయంతిని పురస్కరించుకొని బుధవారం కడపలో ఘన ంగా వేడుకలను నిర్వహించారు. స్థానిక ఏడురోడ్ల కూడలిలో ఆంధ్రకేసరి విగ్రహానికి కలెక్టర్ బాబురావునాయుడు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా డీఈవో శైలజ, కమిషనర్ చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, ఆర్డీవో చినరాముడు, ఏజేసీ మధుసూదన్‌రెడ్డి, బీసీ కార్పొరేషన్ ఈడీ రామచంద్రారెడ్డి, తాహసీల్దార్ ప్రేమంత్‌కుమార్‌లు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆంధ్రకేసరి సేవలను గుర్తు చేసి సేవలను కొనియాడారు. విద్యార్థులు జాతీయగీతాలను ఆలపించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.

బయోమెట్రిక్‌లను వందశాతం అమలు చేయాలి

జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖాధికారి కాంతమ్మ

కడప, ఐటీఐ సర్కిల్ : జిల్లాలోని వెనుకబడిన తరగతుల వసతి గృహాల్లో వంద శాతం బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయాలని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖాధికారి కాంతమ్మ తెలిపారు. నూతన కలెక్టరేట్‌లో గల బీసీ సంక్షేమ శాఖ కార్యాలయంలో బుధవారం బయోమెట్రిక్ విధానంపై వాటిలో వచ్చే సమస్యలపై అమరావతి నుంచి వచ్చిన సాంకేతిక నిపుణులతో వసతి గృహాల సంరక్షణ అధికారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో గల ప్రీమెట్రిక్, పోస్టుమెట్రిక్ వసతి గృహాలకు సంబంధించి 113 బయోమెట్రిక్ మిషన్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు.

అయితే వాటిలో కొన్ని సాంకేతిక లోపాల వల్ల సక్రమంగా పనిచేయడం లేదని అధికారుల దృష్టికి రావడం జరిగిందన్నారు. ఈ సమస్యలను పరిష్కరించటానికి అమరావతి నుంచి టెక్నికల్ నిపుణులు వచ్చారన్నారు. వీరు బయోమెట్రిక్ మీద అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారులు గూడూబాయి తదితరులు పాల్గొన్నారు.

గ్రూపుల ద్వారానే మార్కెటింగ్ సులభతరం

ఉద్యానవనశాఖ డిప్యూటీ డైరెక్టర్ వైవీఎస్ ప్రసాద్

రాయచోటి టౌన్: వ్యక్తిగతంగా కాకుండా మామిడి రైతులు గ్రూపులుగా ఏర్పడితే పండించిన మామిడి పంటను మార్కెటింగ్ చేయడం సులువుగా ఉంటుందని ఉద్యానవనశాఖ డిప్యూటీ డైరెక్టర్ వైవీఎస్ ప్రసాద్ తెలిపారు. పట్టణ పరిధిలోని సుండుపల్లె మార్గంలో ఉన్న నారాయణ కల్యాణ మండపంలో రాయచోటి, లక్కిరెడ్డిపల్లె ఉద్యానవనశాఖ డివిజన్ల పరిధిలోని 9 మండలాలకు చెందిన మామిడి రైతులకు పంట మార్కెటింగ్‌పై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడి పంట దిగుబడిని రైతులు సాధిస్తున్నప్పటికీ మార్కెటింగ్ చేయడంలో విఫలమవుతూ నష్టపోతున్నారని తెలిపారు. రైతులు వ్యక్తిగతంగా మార్కెటింగ్ చేయడం కన్నా పది మంది రైతులు గ్రూపులుగా ఏర్పడి ఉద్యానవనశాఖ కల్పించే సబ్సిడీలను సద్వినియోగం చేసుకుని మార్కెటింగ్


సదస్సులో మాట్లాడుతున్న ఉద్యానవనశాఖ డీడీ వైవీఎస్ ప్రసాద్

చేయడం ద్వారా మంచి లాభాలు పొందవచ్చునన్నారు. మామిడిని విదేశాలకు ఎగుమతి చేసేవారు ఒక రైతు నుంచి పంటను కొనుగోలు చేసి ఎగుమతి చేయడం కొంత ఇబ్బందికరంగా ఉంటుందన్నారు. అదే పది మంది రైతులకు సంబంధించిన మామిడి పంటను ఎగుమతి చేయడానికి ఖర్చు తగ్గడంతో పాటు సులభతరంగా ఉంటుందన్నారు. అనంతపురం జిల్లాలో ఇప్పటికే రైతులు గ్రూపులుగా ఏర్పడి దళారులకు అవకాశం ఇవ్వకుండా స్వయంగా మార్కెటింగ్ చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా రాయలసీమ జిల్లాల్లోని అనంతపురం జిల్లా తాడిపత్రి, కడప జిల్లా పులివెందుల, రాజంపేట ప్రాంతాల్లో పండించే అరటికి విదేశాల్లో మంచి గిరాకీ ఉందని మార్కెటింగ్ ఎక్స్‌పోర్ట్ అధికారి పవన్ కుమార్‌రెడ్డి చెబుతున్నట్లు తెలిపారు. కాయలు రుచితో పాటు నాణ్యత కూడా బాగుందన్నారు. అలాగే మామిడి పంటను కూడా పండించే రైతులు గ్రూపులుగా ఏర్పడి మార్కెటింగ్ చేయాలని సూచించారు. ఏపీయంఐపీ పీడీ మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ సూక్ష్మ నీటి సేద్యం ద్వారా డ్రిప్‌తో పాటు స్ప్రింక్లర్లు కూడా రైతులకు సబ్సిడీ కింద అందజేస్తున్నామన్నారు. డ్రిప్, స్ప్రింక్లర్లతో ఉద్యానవన పంటలను మామిడి, సపోటా, దానిమ్మ, అరటి, బొప్పాయి, చీనీ తదితర పంటలను రైతులు తక్కువ నీటి ఖర్చుతో సాగు చేసి అధిక దిగుబడి పొందవచ్చునన్నారు. ఉద్యానవనశాఖ ఏడీ వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ వీరబల్లి బేనీషాకు దేశ, విదేశాల్లో పేరుందని, ఇక్కడ రైతులు పండించే పంటలు మార్కెటింగ్ చేసుకునేందుకు అవకాశం లేక దళారులకు ఇచ్చి నష్టపోతున్నారన్నారు. అలా కాకుండా ఆయా గ్రామాలకు చెందిన రైతులు గ్రూపులుగా ఏర్పడి పంటను స్వయంగా వారే మార్కెటింగ్ చేసుకుని లాభాలు పొందాలన్నారు. కార్యక్రమంలో ఉద్యానవనశాఖ అధికారులు వనితాభాయి, మధుమల్లేశ్వర్‌రెడ్డి, చందన, ఎంపీఈవోలు, రైతులు పాల్గొన్నారు.

అందరికీ ఆదర్శం

- సొంత నిధులతో ప్రజోపయోగ పనులు
- విశ్రాంత ఉపాధ్యాయుడి ఔదార్యం


పుల్లారెడ్డి కట్టించిన నవగ్రహాల గుడి

కాశినాయన : సంపాదనే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఈ రోజుల్లో కూడబెట్టుకున్న లక్షల రూపాయలను వెచ్చించి ప్రజోపయోగ పనులను చేపడుతూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడు ఆ విశ్రాంత ఉపాధ్యాయుడు పుల్లారెడ్డి. కాశినాయన మండలం పిట్టిగుంట గ్రామానికి చెందిన లెక్కల మాస్టర్ పుల్లారెడ్డి మధ్యతరగతి కుటుంబంలో పుట్టాడు. నిరాడంబరమైన జీవితం గడుపుతూ చుట్టుపక్కల మండలాల్లోనే దాదాపు 35 సంవత్సరాలు పైబడి లెక్కల మాస్టర్‌గా బోధన కొనసాగిస్తూ ఎంతో మంది విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించిన వ్యక్తి. చివరి అంకంలో తాను కూడబెట్టుకున్న డబ్బుతోనే బస్టాపుల వద్ద వేల రూపాయల ఖర్చుతో ప్రయాణికుల సౌకర్యార్థం నల్ల బండలతో అరుగులు వేయించారు. కలసపాడు మండలం పెండ్లిమర్రి ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో రూ.1.30 లక్షల ఖర్చుతో నవగ్రహాల గుడిని నిర్మించి పలువురి మన్ననలు పొందారు. ప్రస్తుతం గ్రామ సమీపంలోని పిట్టిగుంట బస్‌స్టేజీ వద్ద పలువురు ప్రయాణికులు తలదాచుకునే స్థలం లేక ఇబ్బందులు పడటం చూసి బస్‌షెల్టర్ నిర్మాణం కోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చాడు. అందులో భాగంగా దాదాపు రూ.1.50 లక్షల ఖర్చు కాగల ఈ పనికి గత శనివారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించాడు. వయసు పైబడినప్పటికీ స్వతహాగా తానే దగ్గరుండి పనులు చేయిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడు ఆ విశ్రాంత ఉపాధ్యాయుడు. భగవంతుని ఆశీస్సులు ఉంటే ముమ్ముందు మరిన్ని ప్రజోపయోగా పనులు చేస్తానని చెబుతున్నాడు.


బస్‌షెల్టర్ పనులను పరిశీలిస్తున్న పుల్లారెడ్డి

ఉపకారవేతనాల కోసం 30లోపు దరఖాస్తు చేసుకోవాలి

కడప, ఐటీఐసర్కిల్ : 2016-17 విద్యా సంవత్సరంలో బీఎస్సీ నర్సింగ్, బీఎస్సీ ఎంఎల్‌టీతో పాటు ఇతర కోర్సుల్లో అడ్మిషన్ పొందిన విద్యార్థులు పోస్టు మెట్రిక్ ఉపకార వేతనాల కోసం ఈ నెల 30వ తేదీ లోపు జ్ఞానభూమి వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకురాలు కె.సరస్వతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 15.12.2016 నుంచి పోస్టుమెట్రిక్ స్కాలర్‌షిప్‌నకు ఈపాస్ ద్వారా దరఖాస్తు చేసుకునే సర్వీస్ క్లోజ్ చేయడం జరిగిందన్నారు. 2016-17 విద్యాసంవత్సరంలో అడ్మిషన్ పొందిన విద్యార్థులు 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

26న ఎస్సీ, ఎస్టీ ప్రజల గ్రీవెన్స్‌సెల్

కడప, కోటిరెడ్డిసర్కిల్ : షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల ప్రజల సమస్యలు పరిష్కారం కోసం ఈనెల 4వ శనివారమైన 26వ తేదీ ప్రత్యేక మీకోసం కార్యక్రమంలో ఫిర్యాదులు స్వీకరిస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి నరసింహారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఎలక్ట్రిక్ స్టార్ట్‌తో సరికొత్త సీటీ100

కడప, ఎర్రముక్కపల్లె: భారతదేశపు నెంబర్ వన్ ఆటోమొబైల్ సంస్థ బజాజ్ అత్యంత ప్రజాదరణ పొందిన సీటీ100 అల్లాయ్‌ను ఎలక్ట్రానిక్‌ఫీచర్స్‌తో విడుదల చేసింది. కొత్త బజాజ్ సీటీ100ను కడప హరూన్‌బజాజ్ షోరూంలో బుధవారం కడప ఎమ్మెల్యే అంజద్‌బాష, మేయర్ సురేష్‌బాబు, సీవీ మేనేజర్ ఫణీంద్ర ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీటీ100 అత్యంత ప్రజాదరణ పొందిదన్నారు. అత్యధిక మైలేజీ, అత్యుత్తమ నాణ్యత అతితక్కువ ధరతోనే లభిస్తుందన్నారు. ఇప్పుడు దీనికి సరికొత్తగా అమర్చిన సెల్ఫ్‌స్టార్ట్‌తో కస్టమర్లకు అదనపు సౌకర్యం లభిస్తుందని, దీంతో మరింత ఆదరణ పెరుగుతుందన్నారు. బజాజ్ జిల్లా మేనేజర్ పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ సీటీ100 ఎలక్ట్రానిక్ స్టార్ట్‌తో మార్కెట్‌షేర్ మరింత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కిక్‌స్టార్ట్ వేరియట్‌తోనే కొత్త సీటీ100కు మరింత పొడవాటి 28 అంగుళాలు సీటు ఉందని తెలిపారు. ఆకర్షణీయమైన డిజైన్, వెడల్పాటి టైర్లు, అత్యధిక కెపెసాటి కలిగిన ప్యూయల్ ట్యాంకు కలిగి ఉందన్నారు. జిల్లాలో అన్ని షోరూమ్‌లలో లభిస్తుందని చెప్పారు. ఇప్పటి వరకు 30 బైకులు అడ్వాన్స్ బుకింగ్ జరిగాయన్నారు. షోరూమ్ మేనేజర్ మూర్తి, సునీల్ గిరి, బజాజ్ ఫైనాన్స్ గిరిధర్‌రెడ్డి పాల్గొన్నారు.


సీటీ100 బైకును విడుదల చేస్తున్న ఎమ్మెల్యే, మేయర్

రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

బ్రహ్మంగారిమఠం: నాగిశెట్టిపల్లె వాసి నిత్యపూజారెడ్డి కుమారుడు మనోజ్‌కుమార్ రెడ్డి(23) బుధవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందాడు. మనోజ్‌కుమార్ రెడ్డి బద్వేలు నుంచి కడపకు ద్విచక్రవాహనంపై తెల్లవారుజామున వెళుతుండగా, నందిపల్లె సగిలేటి వంతెన వద్ద గుర్తుతెలియని వాహనం ఢీ కొనడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి భూతగాదాల విషయాల్లో కొన్ని పోలీస్‌కేసులు ఎదుర్కొంటున్నందున ఇతని మృతిపై తల్లిదండ్రులు, బంధువులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు మఠం పోలీసులు కేసు నమోదు చేసి పూర్తి వివరాల కోసం దర్యాప్తు చేస్తున్నారు.


మృతదేహం వద్ద విలపిస్తున్న కుటుంబీకులు (అంతర్ చిత్రంలో) మనోజ్

రిమ్స్‌లో కార్పొరేట్ వైద్యం

సాఫ్ట్‌వేర్ ఉద్యోగి రెడ్డి తులసి ● ఆదర్శం డాక్టర్ గురువయ్య

కడప, ఐటీఐసర్కిల్: రిమ్స్‌లో కార్పొరేట్ వైద్యం అందుతోందని సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ రెడ్డి తులసి ప్రశంసించారు. చెప్పేకంటే చేసి చూపితే ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని చూపుతూ తన సతీమణికి రిమ్స్‌లో వైద్యప రీక్షలు సైతం చేయించి, ప్రసవం చేయించి ఆదర్శంగా నిలిచారు డాక్టర్ గురువయ్య. వివరాల్లోకెళితే....

డాక్టర్ గురువయ్య రిమ్స్‌లో ప్రభుత్వ వైద్యుడు. ఆయన సతీమణి రెడ్డి తులసి సాఫ్ట్‌వేర్ఇంజనీర్. అయితే వీరు సామాన్యుల్లాగా రిమ్స్‌లో వైద్యసేవలను పొందుతూ రిమ్స్‌లో పండంటి బిడ్డకు జన్మనిచ్చి ఆదర్శంగా నిలిచారు. రిమ్స్ రక్తనిధి ఇన్‌చార్జి డాక్టర్ గురువయ్య సతీమణి రెడ్డి తులసి గర్భిణిగా రిమ్స్‌లోనే వైద్యపరీక్షలు చేయించుకుంటున్నారు. ఆర్థికంగా ఉన్నతస్థాయిలో వున్నా బయట లభిస్తున్న కార్పొరేట్ వైద్య సౌకర్యాలను వినియోగించుకోకుండా సామాన్య ప్రజలకు రిమ్స్‌లో అందుతున్న వైద్యసేవలను పొందు తున్నారు. రిమ్స్‌లోనే బుధవారం పండంటి బిడ్డకు జన్మనిచ్చి పలువురికి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిమ్స్‌లో కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా వైద్యసేవలు అందుతున్నాయని దీంతో తాము ఇక్కడే సేవలను వినియోగించుకున్నామన్నారు. ఈ సందర్భంగా రిమ్స్ ఆర్ఎం వెంకటశివ అభినందించారు.


కడప రిమ్స్‌లో పండంటి బిడ్డకు జన్మనిచ్చిన డాక్టర్ గురవయ్య సతీమణి రెడ్డితులసి

గుర్తు తెలియని వృద్ధురాలి మృతి


గుర్తు తెలియని వృద్ధురాలు

రాజంపేట టౌన్: రాజంపేట ఏరియా ప్రభుత్వ ఆస్పత్రిలో బుధవారం గుర్తు తెలియని 60 ఏళ్ల వృద్ధురాలు మృతి చెందింది. ఆస్పత్రి వర్గాలు తెలిపిన వివరాల్లోకెళితే.... ఈ నెల 11న ఓబులవారిపల్లె బస్టాండులో వృద్ధురాలు పడి ఉందని, స్థానికులు 108 ద్వారా రాజంపేట ఆస్పత్రికి తీసుకువచ్చారు. అప్పటి నుంచి ఆమెకు చికిత్స అందిస్తూ ఉండగా బుధవారం మృతి చెందిందన్నారు. ఈమె కాకినాడకు చెందిందని, బంధువులు ఉంటే ఇక్కడికి వచ్చానని, రెండు నెలలుగా ఓబులవారిపల్లెలో ఉంటున్నానని వైద్య సిబ్బందితో అన్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ మృతదేహాన్ని రాజంపేట ఏరియా ఆస్పత్రిలో ఉంచారు.

భూ ఆక్రమణపై ఎస్పీకి ఫిర్యాదు

రాజంపేట రూరల్: రాజంపేట మండలం హేమాద్రివారిపల్లె వాసి తాళ్ళపాక గంగమ్మ భూములను ఆక్రమించారని ఎస్పీకి, ఆర్డీఓకు ఫిర్యాదు చేశారు. రాజంపేట మండలం హేమాద్రివారిపల్లె రెవెన్యూ పొలానికి సంబంధించిన సర్వే నెంబర్ 982, 983సర్వేనెంబర్‌లో 3.66ఎకరాల భూమిలో మామిడి చెట్లు, టేకు చెట్లను నాటుకుని జీవనం సాగిస్తున్నామన్నారు. 2008లో పెనిగిల పాటి నరసింహులునాయుడు, మరికొందరు మా భూమి ఆనుకుని చెయ్యేరు పొరంబోకు సర్వేనెంబర్ 20లో భూమిని ఆక్రమించుకున్నారు. నాకు దారి లేకుండా ఆక్రమించుకున్నారు. సదరు భూమిలో దారి ఉండేది. నా భూమికి సంబంధించి రస్తా ఉన్నా ఆక్రమణ దారులు ఫెన్సింగ్ వేసుకుని మామిడి చెట్లు నాటారు. సదరు ఆక్రమణ తొలగించి నాకు దారి కల్పించాలని 2008 నుంచి అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై అధికారుల చుట్టూ ఎన్ని సార్లు తిరిగినా అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆమె పేర్కొంది. నా భూమిలో ఉన్న మొక్కలను కూడా జేసీబీతో తొలగించి మామిడి చెట్లను నరికి వేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

టీకా వేయడంతో పసికందు మృతి ?

వైద్యసిబ్బందిదే తప్పు : బాలుడి కుటుంబీకులు

అలాజరగదు : వైద్యాధికారి

ప్రొద్దుటూరు కల్చరల్: టీకా వేయడంతో పసికందు మృతిచెందినట్లు ఆరోపణలువెల్లువెత్తాయి. ప్రొద్దుటూరు మండలం తాళ్ళమాపురం వాసులు శివనాగిరెడ్డి, ఓబుళమ్మ దంపతులకు రెండు నెలల 26రోజుల వయస్సు ఉన్న మగ కవలపిల్లలు జన్మనించారు. బుధవారం ఉదయం 10గంటలకు నెల వారి సూది మందు వేసేందుకు కల్లూరు పీహెచ్‌సీ వైద్య సిబ్బంది వచ్చి రెండు ఐవీపీ, రెండు పెంటావాలెంట్ సూదిమందులు వేశారు. ఈటీకా వేసిన అర గంటకే కవలల్లో ఒకరి శరీరం చల్లబడింది. ఈబాలుడిని హుటాహుటిన ప్రొద్దుటూరులోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారని బాలుడి చిన్నాన్న ప్రసాద్‌రెడ్డి ఆంధ్రజ్యోతికి తెలిపారు. సూది మందుతో పిల్లవాడు చనిపోయి ఉండరని, అదే మందును ఐదుగురికి వేశారని ఒక్కరికే ఈదుర్ఘటన జరిగిందని కల్లూరు పీహెచ్‌పీ వైద్యాధికారి శ్రీనివాస్ 'ఆంధ్రజ్యోతి'కి వివరించారు.



సోలార్ మోటార్లతో సిరుల పంట

ఎపీడీ చెన్నరాఘవేంద్రనాధ్


సోలార్ మోటార్ల వినియోగాన్ని రైతులకు వివరిస్తున్న అధికారులు

కడప, రవీంద్రనగర్: రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంలో సన్నకారు రైతుల ఇంట సిరుల పంటను పండించాలన్న సంకల్పంతో ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ జలసిరి పథకం ద్వారా సోలార్ మోటార్లను అమరుస్తున్నారని మైదుకూరు సహాయ పథక సంచాలకులు చెన్నరాఘవేంద్రనథ్ అన్నారు. బుధవారం ఉదయం వల్లూరు మండలం సి.కొత్తపల్లె రైతు గంగులయ్య పొలంలో ఎన్టీఆర్ జలసి-2 పథకం ద్వారా అమర్చిన సోలార్ పంపుసెట్లు వినియోగపు పని తీరుతెన్నులపై బ్రహ్మంగారి మఠం, దువ్వూరు, ఖాజీపేట ప్రొద్దుటూరు, చాపాడు మైదుకూరు మండలాల పరిధిలోని లబ్ధిదారులకు అవగాహన కల్పించి అపోహలను తొలగించారు. నెడ్‌క్యాప్ జిల్లా మేనేజర్ సత్యనారాయణ మట్లాడుతూ సోలార్ పంపుసెట్లు, విద్యుత్ మోటార్లు కన్నా బాగా పనిచేస్తామయన్నారు. రైతులు పగటిపూటే పొలాలకు నీటి తడిని వినియోగించుకోవచ్చన్నారు. తక్షణమే రైతులు ఎన్టీఆర్ జలసిరి ద్వారా సోలార్‌పంపుసెట్లను అమరిక కోసం లబ్ధిదారుల వాటాను చెల్లించాలన్నారు. కార్యక్రమంలో కమలాపురం సహాయ పథకం సంచాలకులు విజయకుమారి మాట్లాడుతూ సోలార్ వినియోగంలో రైతులు రాత్రిపూట పొలాల వద్ద మడవలు కట్టుకోవాల్సిన అవసరం ఉండదన్నారు. సోలార్‌ను అత్యదిక స్థాయిలో వినియోగంలోకి తీసుకువచ్చేందుకు రైతులు ముందుకు రావాలన్నారు. బద్వేల్ ఏపీడీ హరినాద్ మాట్లాడుతూ రైతులకు సోలార్ పంపుసెట్లు ఎంతా ఉపయోగమన్నారు. వల్లూరు ఏపీఓ రాధిక, జలసిరి లబ్ధిదారులు హాజరయ్యారు.

నంద్యాల ఎన్నికపై మంత్రుల ఆరా

ప్రొద్దుటూరు: నంద్యాల ఉప ఎన్నిక పోలింగ్ సరళిపై రాష్ట్ర మంత్రులు ఆరా తీశారు. ప్రొద్దుటూరులోని ఓ రెస్టార్‌లో మంత్రులు ఆదినారాణరెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, అమర్‌నాథ్ రెడ్డి, కాల్వ శ్రీనివాసులు, విప్, రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్ మల్లెల లింగారెడ్డి, ఎమ్మెల్యే ఉమ సహా పలువురు తెలుగుదేశం పార్టీ నేతలు సమావేశమయ్యారు. ఇక్కడి నుంచే సెల్‌ఫోన్ల ద్వారా నంద్యాల పోలింగ్ సరళిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని గౌరవిస్తూ సోమవారం రాత్రి నంద్యాల నుంచి జిల్లాకు చేరుకున్నామన్నారు. అయినా కొంతమంది మంత్రులు నంద్యాలలోనే ఉంటూ ఓటర్లను ప్రభావితం చేస్తున్నారనే ఆరోపణలు చేయడం తప్పుడు ప్రచారమేనన్నారు. అనంతరం మంత్రులు మీడియాతో సమావేశం అయ్యారు.


పోలింగ్ సమాచారం తెలుసుకుంటున్న మంత్రులు

రామయ్య సన్నిధిలో దివ్యదర్శనం భక్తులు

ఒంటిమిట్ట : ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామి ఆలయాన్ని బుధవారం ప్రకాశం జిల్లా కారంచెరువుకు చెందిన సుమారు 180మంది దివ్యదర్శనం భక్తులు సందర్శించి ఏకశిలా రామున్ని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ప్రధాన అర్చకులు వీణారాఘవాచార్యుల ద్వారా ఆలయ చరిత్రను తెలుసుకొని శిల్పసంపదను వీక్షించారు.



సంతలకు పెరుగుతున్న ఆదరణ



వారాంతపు సంతలో కూరగాయలు కొనుగోలు చేస్తున్న ప్రజలు



జనం రద్దీతో సంతలో సందడి

రాజంపేట

ఆధునిక సాంకేతిక విప్లవం దూసుకుపోతు న్న ఇప్పటికీ మార్కెట్ వారాంతపు సంతలకు ఆదరణ పెరుగుతుండడం విశేషం. సాంకేతిక పరంగా పట్టణాల్లో ఆన్‌లైన్ ద్వారా వస్తువులను తెప్పించుకుంటున్న విషయం విదితమే. అయితే గ్రామీణ పాంతాల్లో ఆన్‌లైన్ సౌకర్యం ఇప్పుడిప్పుడే ఉపయోగంలోకి వస్తున్న ముఖ్యమైన ప్రాంతాలలో నిర్వహిస్తున్న వారాంతపు సంతలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ప్రతి బుధవారం రాయచోటిలో వారాంతపు సంత జరుగుతుంది. ఈ సంతకు పట్టణ ప్రజలేకాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి భారీగా జనం వచ్చి కూరగాయలతోపాటు ఇంటికి కావాల్సిన వారానికి కావాల్సిన సరుకులను తీసుకెళ్తారు. గతంలో బస్సు సౌకర్యం మాత్రమే ఉండడంతో బుధవారం వచ్చిందంటే వారాంతపు సంతకు రావడానికి కాస్త ఇబ్బందులు పడేవారు. ప్రస్తుతం ఆటోలు, టూ వీలర్స్ రావడంతో సంతకు రావడం జనానికి సులభతరమైంది. రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల నుంచే కాక చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ఆ రోజూ నిత్యావసర వస్తువులతో పాటు కూరగాయలు తీసుకోవడానికి వేలా ది మంది రాజంపేటకు రావడం ఆనవాయితీగా వస్తోంది.

వారంతపు సంత యాచకుల దినోత్సవం

రాజంపేటలో బుధవారం జరిగే వారాంతపు సంతకు సుమారు నాలుగు జిల్లాల నుంచి 200మందికి పైబడి యాచకులు ఇక్కడికి వస్తుంటారు. చిత్తూరు, నెల్లూరు, కర్నూలు, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు తదితర ప్రాంతాల నుంచి యాచకులు బృందాలుగా ఏర్పడి రైళ్ళలోనూ, బస్సుల్లోనూ, లారీల్లోనూ ఉదయం 6గంటలకే రాజంపేటకు విచ్చేస్తారు. వారు దాదాపు 40పైబడి బృందాలుగా ఏర్పడి ప్రతి షాపు వద్దకు వెళతారు.అదేవిధంగా ఇళ్ళ వద్దకు పోతారు. ఆ రోజున తమకు తోచినది నగదుగా, దుస్తుల రూపేణా, భోజన రూపేణా తమకు తోచిన విధంగా వారికి ఆర్థిక సహాయం చేస్తారు. ఆ రోజు ఎవ్వరూ వారిని చీదరించుకోరు. ఎంతో ఆప్యాయంగా వారిని ఆదరించి తమకు తోచిన సహాయాన్ని అందజేశారు. ప్రధానంగా ఎక్కువ మంది వయసు మీరిన పెద్దలు వస్తుంటారు. వారితో పాటు వయసు మీరిన భార్యాభర్తలు పేద వర్గాలు ఇక్కడికి వస్తుంటారు. ఇలా ఒక్కొక్కరూ కనీసం 500రూపాయలు తక్కువ లేకుండా సంపాదిస్తారు. పట్టణంలో బుధవారం అంటే యాచికుల దినోత్సవంగా భావిస్తారు.

-20ఏళ్ళుగా రాజంపేటకు వస్తున్నాం..

నేను 20ఏళ్ళుగా ప్రతి బుధవారం రాజంపేటకు వస్తుంటాను. ప్రతిఒక్కరూ మమ్మల్ని ఆదరించి సహాయపడుతుం టారు. అందువల్ల నేను ఉదయాన్నే కోడూరు నుంచి బయలు దేరి రాజంపేటకు వస్తుంటాను. మేము అనేక మంది గుంపుగుంపులుగా వచ్చి అన్ని ప్రాంతాల్లో తిరిగి సంపాదించుకుంటాం.



-వసంతమ్మ, రైల్వేకోడూరు.

30సంవత్సరాలుగా వస్తున్నా..

రాజంపేటలో బుధవారం అంటే మా పేదోళ్ళకు పండగ. 30సంవత్సరాలుగా నేను ప్రొద్దుటూరు నుంచి తెల్లవారు జామున రైలులో రాజంపేటకు వస్తాను. మేము 20 బృందాలుగా ఇక్కడికి వస్తుంటాం. కనీసం 500రూపాయ లు ఒక్కొక్క వ్యక్తి సంపాదించుకొని వెళుతుంటారు. రాజంపేట వాసులు మమ్మల్ని ఎంతో బాగా ఆదరిస్తారు. జిల్లా లో ప్రొద్దుటూరు, కడప, జమ్మల మడుగు ఇలాంటి పట్టణాల్లో వారానికి ఒక రోజు మా యాచికు లను ఆదరిం చి ఆర్థిక సహాయం అందజేస్తారు.

-నారాయణస్వామి, ప్రొద్దుటూరు.

వారానికి తగ్గట్టు సంపాదించుకుంటాం..

జిల్లాలో రాజంపేటకు బుధవారం అంటే మంచి గుర్తింపు ఉంది. ఆ రోజున మేమిద్దరం తెల్లవారుజామునే రాజంపేటకు వచ్చి మా ఆత్మబంధువులైన పట్టణ వాసులను పలుకరించి వారు ఇచ్చే సహాయాన్ని, భో జనం, దుస్తులను తీసు కొని వారానికి తగ్గట్టు సంపాదిం చుకుం టూ ఉంటాం. ఇది మాకు అనేక సంవ త్సరాలుగా ఆదరించే ప్రాంతం.



-యాచకవృత్తి
చేస్తున్న రామయ్య, లక్షుమ్మ

నేడు ఉచిత మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ

రాజంపేట టౌన్ : పట్టణంలోని నాగులమాను వీధి గాంధీ విగ్రహం వద్ద వినాయక మట్టి విగ్రహాలను గురువారం పంపిణీ చేస్తున్నట్లు ఆ సంఘ నాయకులు తెలిపారు. వినాయక పర్వదినం సందర్భంగా వాసవీ సహృదయ ఆధ్వర్యంలో ఉచితంగా వ్రత పుస్తకంతో పాటు మట్టి గణపతులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

సినిమా గైడ్

రాజంపేట

సమద్ :లై
సుదర్శన్ :నేనే రాజు నేనే మంత్రి
పీవై : ఫిదా
బీఎస్: ఆనందోబ్రహ్మా
ఎన్ఎస్ఆర్: జయజానకి నాయక

మట్కాకు బానిసలు కావద్దు-సీఐ



పరివర్తన ర్యాలీలో మాట్లాడుతున్న సీఐ నరసింహారాజు

సుండుపల్లె: మట్కాకు బానిసై కుటుంబాలను నాశనం చేసుకోవద్దని రాయచోటి రూరల్ సీఐ నరసింహారాజు సూచించారు. బుధవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వీరభద్ర డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, కస్తూర్బా గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులు, ఉపాధ్యాయినులు కలిసి ప్రధాన రహదారిలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కూడలి వద్ద మానవహారం ఏర్పాటు చేసి మట్కా మానుకో జీవితం మార్చుకో, మట్కా వద్దు కుటుంబం ముద్దు అని నినాదాలు చేశారు. సమాజం పరివర్తన చెందాలంటే యువత కీలక పాత్ర పోషించాలని తెలిపారు. మట్కా, క్రికెట్ బెట్టింగ్ వంటి జూదాల జోలికి వెళ్లకూడదని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నరసింహారెడ్డి, హెడ్‌కానిస్టేబుల్ జోసఫ్, కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీ వైద్యులకు చట్టబద్ధ ఉత్తర్వులు

రాజంపేట రూరల్ : ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులకు చట్టభద్దత కల్పిస్తూ బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసినట్లు రాజంపేట డివిజనల్ డాక్టర్స్ సెల్ ప్రసిడెంట్ డాక్టర్ డీవీఎస్‌రాజు తెలిపారు. 40సంవత్సరాలుగా ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులకు చట్టబద్దతగా అధికారిక ఉత్తర్వులు ఇవ్వడం జరుగుతుందని తెలుగేదేశం ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో తెలిపిన నేపథ్యంలో బుధవారం ఉత్తర్వులు జారీ చేశారని ఆయన తెలిపారు. ఆర్ఎంపీలకు, పీఎంపీలకు శిక్షణతో పాటు సర్టిఫికెట్లను అందజేయడమే కాకుండా చట్టబద్ధమైన హక్కులు కల్పించడం జరిగిందన్నారు. ఈ అవకాశం కల్పించడం పట్ల ఆర్ఎంపీలు, పీఎంపీలు హర్షం వ్యక్తం చేశారు. వారికి 6నెలలు మెడికల్ కళాశాలలో శిక్షణ అందించడం, మరో మూడు నెలలుగా 104చంద్రన్న సంచార వైద్య చికిత్స వాహనాల ద్వారా గ్రామాల్లో వైద్యసేవలు అందించాల్సి ఉంటుందన్నారు.

వరిలో మెలకువలు పాటించాలి

సిద్దవటం : వరిపంట సాగు చేసే రైతులు తెగులు సోకకుండా మెలుకువలు పాటించాలని ఏవో పద్మావతి తెలిపారు. మండల పరిధిలోని మాచుపల్లె, లింగంపల్లె గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏవో మాచుపల్లెలో వరిపంట ను పరిశీలించి రైతులకు సలహాలు సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా వరిపంటపై వాతావరణంలో మార్పు కారణంగా బ్యాక్టీరియా ఆకుచారల తెగులు సోకిందన్నారు. ఈ తెగులుకు ఎలాంటి క్రిమి సంహారక మందులు వాడాల్సిన అవసరం లేదన్నారు. 10రోజులు ఎండ కాస్తే తెగులు నివారణ అవుతుందన్నారు. 10 రోజుల తరువాత ఎకరాకు 20కేజీలు చొప్పున పొటాష్ వేయాలన్నారు. అలాగే లింగంపల్లె, కడపాయపల్లెల్లో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు సూచనలు సలహాలు ఇచ్చారు. ఏఈవో సుధీర్‌కుమార్, సీకేపీ స్వామినాయుడు, సీఏ చిన్నక్క, రైతులు పాల్గొన్నారు.

మాధవరంలో డంపింగ్‌యార్డ్‌కు భూమి పూజ



సిద్ధవటం : మండల పరిధిలోని మాధవరంలో బుధవారం డంపింగ్‌యార్డ్ కోసం రాజంపేట డీఎల్‌పీవో రమణ, మండల ప్రత్యేక అధికారి వెంకటసుబ్బారావు భూమి పూజ చేశారు. ఉపాధి హామీ కింద రూ.8.40లక్షలు మంజూరు అయిందని ఇందు కోసం 50సెంట్లు స్థలం మంజూరు చేశామని, మరో 50సెంట్లు స్థలం ఇస్తే ఇక్కడ చెట్లకు పార్కింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. ఎంపీటీసీ మాసా బాలకృష్ణ, ఎంపీడీవో జయసింహ, రీసోర్స్‌పర్సన్ సురేష్, ఏపీవో భార్గవి, సెక్రటరీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వివాదాస్పదంగా బ్రాహ్మణ శ్మశాన వాటిక

● మరుగుదొడ్ల పేరుతో ప్రహరీ తొలగించిన అధికారులు ● న్యాయం కోసం కమిషనర్‌కు విన్నవించిన సంఘ నేతలు





బ్రాహ్మణ శ్మశాన వాటిక ప్రహరీని ధ్వంసం చేసిన దృశ్యం, కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బ్రాహ్మణ సంఘ నాయకులు

రాజంపేట : పట్టణంలోని రాంనగర్ ప్రాంతంలో బ్రాహ్మణ సంఘం శ్మశాన వాటిక వివాదాస్పదంగా మారింది. రాంనగర్ ప్రాంతంలో గుట్ట వద్ద బ్రాహ్మణ శ్మశాన వాటికను చాలా ఏళ్ల కిందట కేటాయించారు. అయితే శ్మశాన వాటికప్రహరీని పగలగొట్టి మున్సిపల్ అధికారులు మరుగుదొడ్లు కట్టడానికి ఏర్పాట్లు చేశారు. ఈ విషయం తెలుసుకున్న బ్రాహ్మణ సంఘ నాయకులు వెను వెంటనే మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి వద్దకు వెళ్ళి తమకు అనేక సంవత్సరాల కిందట కేటాయించిన బ్రాహ్మణ సంఘ శ్మశాన వాటికను ఎలా పగులగొడతారని నిలదీశారు. బ్రాహ్మణ శ్మశాన వాటిక ప్రహరీని పగులగొట్టడం దారుణమని పేర్కొన్నారు. బ్రాహ్మణ సంఘ యువజన నాయకులు గంపర్తి రాధాకృష్ణ, అనిల్‌కుమార్, మహేష్, కుమార్ తదితరులు మున్సిపల్ కమిషనర్‌ను కలిసి తమకు న్యాయం చేయాలంటూ విన్నవించారు. ఆ మేరకు వారు ఒక వినతిపత్రాన్ని కమిషనర్‌కు అందజేశారు. బ్రాహ్మణులు అంత్యక్రియలకు ఉపయోగించే స్థలంలో మలమూత్ర విసర్జన కోసం మరుగుదొడ్లు కట్టడం దారుణమని, వెంటనే విషయాన్ని విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు ఈ విధంగా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సబబుకాదన్నారు. కాగా ఈ విషయమై స్పందించిన కమిషనర్ రమణారెడ్డి అందరితో చర్చించి న్యాయం చేస్తామని వారికి హామీ ఇచ్చారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

సుండుపల్లె: మండల కేంద్రంలోని సుండుపల్లె ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయు లుగా పనిచేసిన శాంతి, రెడ్డెమ్మలను బుధవారం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈవో వెంకటేష్‌నాయక్ మాట్లాడుతూ ఉపాధ్యాయినులు సమయానికి పాఠశాలకు వచ్చి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించేవారని ప్రశంసించారు. అలాగే బదిలీపై వెళ్లిన చోట కూడా విధులు సక్రమంగా నిర్వహించాలని, విధులకు హాజరై మంచిపేరు తెచ్చుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయులకు బదిలీ తప్పనిసరి తెలిపారు. అనంతరం శాలువా, పూలమాలలు వేసి సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజునాయక్, ఉపాధ్యాయినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సిద్ధి, శ్రీ బుద్ధి ఉత్సవ మూర్తుల వితరణ

రాజంపేట టౌన్ : పట్టణంలోని ఈడిగ పాలెంలో వెలసి ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి, శ్రీ బాలసుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయానికి శ్రీ సిద్ధి, శ్రీబుద్ధి పంచలోహ ఉత్సవ మూర్తులను దాతలు బహూకరించినట్లు ఆలయ ధర్మకర్త మలిశెట్టి అనసూయ్య తెలిపారు. బుధవారం పంచలోహ ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు వేదపండితులచే చేయించారు. ముందుగా హోమాలు, పూజా కార్యక్రమాలు చేశారు.

బజాజ్ సీటీ 100 ఆవిష్కరణ



వాహనాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో మల్లీశ్వరి

నందలూరు : కొత్తగా సెల్ఫ్‌స్టార్ట్‌తో రూపొందించిన బజాజ్ సీటీ 100 ద్విచక్రవాహనాన్ని తాజ్ మోటర్స్ నందు ఎంపీడీవో మల్లీశ్వరి బుధవారం సాయంత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బజాజ్ వాహనాలు ప్రజల మన్ననలు పొందాయని తెలిపారు. తాజ్ మోటర్స్ అధినేత తేజుద్దీన్ మాట్లాడుతూ బజాజ్ సీటీ 100ను 2005 ప్రవేశపెట్టారని అధిక మైలేజీతో వినియోగదారుల ను ఆకట్టుకుందన్నారు.ఈ వాహనాన్ని ఆధు నిక పద్ధతిలో తిరిగి ప్రవేశపట్టడం జరిగిందన్నారు. బి.వి.కృష్ణయ్య, షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

జీడీఎస్ ఉద్యోగులకు పే కమిషన్ అమలు చేయాలి



రాజంపేటలో ధర్నా చేస్తున్న తపాలా ఉద్యోగులు

రాజంపేట టౌన్ : జీడీఎస్ ఉద్యోగుల పే కమిషన్ వెంటనే అమలు చేయాలని తపాలా ఉద్యోగులు డిమాండ్‌చేశారు. ఆమేరకు బుధవారం రాజంపేట పోస్టల్ డిపార్ట్‌మెంట్ ఎన్‌ఎఫ్‌పీఈ సభ్యులు ధర్నాచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తపాలా ఉద్యోగుల సమ్మెలో భాగంగా సమ్మె చేయడం జరిగిందన్నారు. పోస్టల్ కార్మికుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్య క్రమంలో ఎస్.ప్రభాకర్, ఎం.వెంకటేశ్వర్లు, డేవిడ్‌బాబు, పాపయ్య, సుబ్రమణ్యం, వెంకటసుబ్బయ్య, అలీ, నటరాజు, ప్రభాకర్ పాల్గొన్నారు.

సుండుపల్లెలో..

సుండుపల్లె: తపాలా ఉద్యోగుల సమస్యలు తక్షణం పరిష్కరించాంటూ బుధవారం ఒక్కరోజు సమ్మెలో భాగంగా తపాలా కార్యాలయాన్ని ఉద్యోగులు మూసివేసి నిరసన తెలియజేశారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఈ సమ్మె నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 7వ వేతన సంఘ సిఫార్సులు అమలు చేయాలని, గ్రామీణ తపాలా ఉద్యోగులను రెగ్యులర్ ఉద్యోగులుగా ప్రకటించాలని, కమలేష్‌చంద్ర అందించిన స్టే కమిటీ రిపోర్టును వెంటనే అమలు చేయాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కె. చంద్రమౌళి, రాయవరం ఎస్‌పీఎం రమణనాయక్, తపాలా ఉద్యోగులు పాల్గొన్నారు.

దేశ భక్తికి ప్రతీక ప్రకాశం పంతులు



ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

రాజంపేట టౌన్ : దేశభక్తికి ప్రతీక టంగుటూరి ప్రకాశం పంతులు అని కడప జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు అబ్బిగారి రాజేంద్రప్రసాద్ అన్నారు. బుధవారం సరస్వతిపురం ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి హెడ్‌మాష్టర్ చక్రధర్‌రాజు అధ్యక్షతన ప్రకాశం పంతులు జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాది వృత్తిలో ఎంతో ఆదాయం సంపాదిస్తున్నా వృత్తిని త్యజించి తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆనాటి ప్రధానిపై ఒత్తిడి తెచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉమామహేశ్వర్, సీఆర్‌పీ గురురాజ, ఉపాధ్యాయులు రామలక్షుమ్మ, సుబ్రమణ్యంరెడ్డి, అరుణకుమారి, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో ..



సరస్వతి విద్యామందిరంలో...

పట్టణంలోని గీతాంజలి కళాశాలలో బుధవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో టంగుటూరు ప్రకాశం పంతులు జయంతిని ఘనంగా నిర్వహించారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఎస్‌వీ రమణ అధ్యక్షతన ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప్పు సత్యాగ్రహంలోనూ, క్విట్‌ఇండియా ఉద్యమంలోనూ చురుగ్గా పాల్గొని గొప్ప దేశ భక్తిని పంతులు చాటారని కొనియాడారు. కార్యక్ర మంలో లయన్స్‌క్లబ్ సభ్యులు తరిగోపుల లక్ష్మీనారా యణచౌదరి, పోతుగుంట రమేష్‌నాయుడు, పోతుగుంట నాగేశ్వర్‌రావు, అబ్దుల్లా, గీతాంజలి జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ రామకృష్ణమరాజు, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ ఎస్.చలపతి పాల్గొన్నారు.

సరస్వతి విద్యామందిరంలో..



గర్ల్స్ హైస్కూల్‌లో పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయురాళ్ళు

పట్టణంలోని సరస్వతి విద్యామందిరంలో ఆంధ్రకేసరి టంగుటూరు ప్రకాశం పంతులు 146వ జయంతిని తెలుగు భాషా సంరక్షణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి జిల్లా కార్యదర్శి కాకర్ల రాముడు, జిల్లా సహాయ కార్యదర్శి గంగనపల్లె వెంకటరమణలు మహామనిషి ప్రకాశం పంతులు అంటూ చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు రామచంద్రయ్యనాయుడు, పబ్బిశెట్టి సుబ్రమణ్యం, సుబ్బరాయుడు, హెచ్‌ఎం గౌరీ, ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, రేఖారాణి, నాగలక్ష్మీ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

గర్ల్స్ హైస్కూల్‌లో..



సరస్వతిపురం స్కూల్‌లో మాట్లాడుతున్న అబ్బిగారి రాజేంద్రప్రసాద్

పట్టణంలోని బాలికల హైస్కూల్‌లో బుధవారం హెచ్‌ఎం లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ఘనంగా ప్రకాశం పంతులు జయంతి వేడుకలు నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమల, రమాదేవి, రేవతి, ప్రసన్న లక్ష్మీ, గీతావాణి, రాధ, భారతి, హైమావతి, కళావతి, స్వర్ణలత, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ నీయుడు ఆంధ్రకేశరి



సుండుపల్లెలో ప్రకాశం పంతులుకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

సుండుపల్లె: ఆదర్శనీయుడు ఆంధ్రకేశరి టంగుటూరి ప్రకాశం పంతులని మాచిరెడ్డిగారిపల్లె ప్రధానోపాధ్యాయుడు క్రిష్ణానాయక్ తెలిపారు. బుధవారం టంగుటూరి ప్రకాశం పంతులు 146 జయంతిని పురష్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తొలిముఖ్యమంత్రిగా ఆయన పనిచేశారని తెలిపారు. అలాగే జీకేరాచపల్లె పాఠశాలలో ఆయన సేవలను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

మంటపంపల్లె వద్ద లారీ ఢీకొని

విద్యార్థి దుర్మరణం

ప్రధాన రహదారిపై బైఠాయించిన ప్రజలు

మూడు గంటలపాటు ట్రాఫిక్‌కు అంతరాయం

ఒంటిమిట్ట


ఒంటిమిట్ట మండలం మంటపంపల్లె వద్ద బుధవారం సాయంత్రం లారీ ఢీకొని ఆదిన చక్రినాథ్‌రెడ్డి(11) అనే విద్యార్థి దుర్మరణం చెందాడు. దీంతో కోపోద్రిక్తులైన చుట్టుపక్కల ప్రజలు ప్రధాన రహదారిపై బైఠాయించి, స్పీడ్‌బ్రేకర్ల నిమిత్తం గాడి తీశారు. ఈ ప్రమాదంతో సుమారు 3గంటల పాటు ప్రధాన రహదారికి ఇరువైపులా వందల సంఖ్యలో వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పోలు బుచ్చాయి గారి పల్లెకు చెందిన ఆదిన వెంకట రెడ్డి కుమారుడైన చక్రినాథ్‌రెడ్డి మంటపం పల్లె పెన్నా ఇంగ్లీషు మీడియం పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నాడు. బుధవారం సాయంత్రం పాఠశాల నుంచి ఇంటికి బయలుదేరి మంటపంపల్లె ప్రధాన రహదారి వద్ద బస్సు కోసం వేచి ఉండగా కడప నుంచి తిరుపతి వైపు వెళుతున్న హెచ్ఆర్55యు 0204అనే నెంబరుగల లారీ వేగంగా వెళుతూ ఢీకొంది. ఈ ప్రమాదంలో చక్రినాథ్‌రెడ్డి తల నుజ్జునుజ్జయి మృతి చెందాడు. అయితే లారీ డ్రైవర్ భయపడి లారీని నిలపడకుండా నందలూరు చెక్‌పోస్టు వద్దకు తీసుకెళ్ళి ఆపి పారిపోయాడు. ఈ విషయం తెలుసుకున్న చుట్టుపక్కల గ్రామాలకు చెందిన సుమారు 200మంది సంఘటనా స్థలం వద్దకు వచ్చి ప్రధాన రహదారిపై బైఠాయించారు. ఈ సమాచారం అందుకున్న సీఐ రవికుమార్, ఎస్ఐ ధనుంజయుడు పోలీసు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలం వద్దకు వెళ్ళారు. మంటపంపల్లె వద్ద అధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు నివారణ చర్యలు తీసుకోవడం లేదని, ప్రధాన రహదారిపై స్పీడ్‌బ్రేకర్లు వేస్తామని చెబుతూ పట్టించుకోవడం లేదంటూ ప్రజలు ధర్నా చేశారు. పోలీసులు సర్దిచెప్పే ప్రయత్నం చేసినా వారు ససేమిరా అన్నారు. అనంతరం ప్రజలు గడ్డపారలు తీసుకొని ప్రధాన రహదారి తవ్వి గాడి తీశారు. దీంతో కడప-చెన్నైకి వెళ్ళే రహదారిపై వాహనాలు నిలిచిపోవడంతో సుమారు మూడు గంటల పాటు ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దూరప్రాంతాలకు వెళ్ళే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పోలీసులు ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. సాయంత్రం 5గంటల నుంచి రాత్రి 8గంటల వరకు ప్రధాన రహదారిపై ట్రాఫిక్ బంద్ అయింది. బాలుని మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం 108లో కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.


మంటపంపల్లె వద్ద లారీ ఢీకొని మృతి చెందిన విద్యార్థి చక్రినాథ్‌రెడ్డి


మంటపంపల్లె వద్ద ప్రధాన రహదారిని అడ్డగించిన ప్రజలు

భూ గందరగోళం


రసూల్‌కు ఇచ్చిన పట్టాదారు పాస్‌పుస్తకం


పెద్ద బుర్హాద్దీన్‌కు ఇచ్చిన ఒకే నంబరు పాస్‌పుస్తకం


బాధితులు

ప్రొద్దుటూరు

ఎన్నో తరాలుగా తమకు సంబంధించిన భూమిని ఇతరుల పేర్లతో రెవెన్యూ శాఖలో రికార్డులు ఇప్పించారంటూ సయ్యద్ రసూల్ అనే వ్యక్తి 'ఆంధ్రజ్యోతి' ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. మైలవరం మండలంలోని దొడియం‌కు చెందిన తమకు సర్వే నంబరు 1/18లో 2.71 ఎకరాలు, సర్వే నంబరు 1/21లో 2.21 ఎకరాలు మొత్తం 4.92 ఎకరాలకు సంబంధించి భూమి ఉందని, ఈ భూమికి వారసత్వపరంగా ఆరుగురికి భాగం రావాల్సి ఉందన్నారు. ఈ క్రమంలో తనకు 27 సెంట్ల భూమి వచ్చిందని, ఇందుకు సంబంధించి భూమి హక్కు రికార్డులో కూడా వివరాలు నమోదు చేశారన్నారు. కానీ తన పేరుతో పట్టా నంబరు 221 ద్వారా 4.92 సెంట్లకు పాస్‌బుక్కు తయారు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. తన పేరుతో అంత మొత్తం విస్తీర్ణంతో పాస్‌పుస్తకం తయారైన విషయమే తనకు తెలియదంటున్నారు. దీంతోపాటు ఈ మొత్తం భూమిని 2013 సంవత్సరంలో మరొకరి పేరుమీద రికార్డుల్లో పేర్కొన్నారన్నారు. తప్పుడు పత్రాల ద్వారా తమకు సంబంధించిన భూమిని వేరే వ్యక్తికి పట్టా చేశారని, ఈ మేరకు రికార్డులను ఆన్‌లైన్‌లో పొందుపరిచారని బాధితులు వాపోయారు. నిబంధనల ప్రకారం పూర్వీకులకు సంబంధించిన ఆస్తికి ఎక్కువ మంది భాగస్థులు ఉంటే అందరి సమన్వయపరచి అందరి సమ్మతం మేరకు భాగస్తుల్లో ఒకరికి పాస్‌పుస్తకం చేయడం నిబంధనగా తెలుస్తోంది. కానీ ఇక్కడ రెవెన్యూ శాఖలోని అధికారులు ఉద్దేశ పూర్వకంగానే రసూల్, వారి వంశస్థులకు సంబంధించిన భూమి స్వాహా చేసేందుకు ప్రణాళిక రూపొందించుకుని తప్పుడుపత్రాలు సృష్టించారంటూ బాధితులు వాపోతున్నారు. నిబంధనల ప్రకారం అందరి వద్ద సంతకాలు చేసుకోకుండా కేవలం ఒక రసూల్ పేరుతోనే పాస్ పుస్తకం ఎలా తయారు చేస్తారంటూ వారు ప్రశ్నిస్తున్నారు.

ఒకే పాస్ పుస్తకం పలువురు రైతులకు...

రైతు పట్టాదారు పాస్‌పుస్తకం ఒకటే అయినప్పటికి దానిని కేవలం ఫోటో మార్పు చేయడం, ముందురాసిన పేర్లను చెరిపి రాసి తిరిగి మరో రైతు పేరు రాయడం లాంటి పరిస్థితులు మైలవరం మండలంలో చోటు చేసుకున్నాయి. రసూల్‌కు ఇచ్చిన పాస్‌పుస్తకమే మరో రైతుకు ఇచ్చారు. ఫోటో, పేరు మార్పు తప్ప అధికారుల సంతకాలు అవే ఉన్నాయి. దీన్నిబట్టి చూస్తే మైలవరం మండలంలో భారీస్థాయిలో రికార్డుల ట్యాంపరింగ్ జరిగినట్లు స్పష్టమవుతోంది.

నంద్యాలపై జోరు తగ్గిన బెట్టింగ్

కడప, ఆంధ్రజ్యోతి

నంద్యాల ఎన్నికలపై కొద్దిరోజులుగా బెట్టింగ్‌రాయుళ్లు ఆరా తీస్తూ వస్తున్నారు. కొందరైతే చిన్న చిన్న సర్వేలు కూడా చేస్తున్నారు. నంద్యాలకు వెళ్లి అక్కడ తిష్టవేసి పరిస్థితులను గమనించి వచ్చిన వారు కూడా వున్నట్లు సమాచారం. ఈ పరిస్థితుల్లో భారీగా బెట్టింగ్‌లు జరుగుతాయన్న అభిప్రాయాలు వ్యక్తమైనా బెట్టింగ్‌రాయుళ్ల మాత్రం ఈసారి జోరు తగ్గించారు.

కడప, ప్రొద్దుటూరు, కమలాపురం, జమ్మలమడుగు ప్రాంతాల్లో ఎక్కువగా బెట్టింగ్ సాగుతూ వుంటుంది. నంద్యాల ఉప ఎన్నికపై ఈసారి ఇక్కడ పెద్దఎత్తున బెట్టింగ్ జరుగుతుందని భావించినా చివరలో బెట్టింగ్ కాసేందుకు వెనక్కి తగ్గారు. జిల్లాలో నామ మాత్రంగానే బెట్టింగ్ జరిగింది. మహా అంటే ఐదారుకోట్లకు మించి బెట్టింగ్ జరిగినట్లు కనిపించడం లేదు. నంద్యాలలో టీడీపీ విజయంపై నూటికి 120 ప్రకారం బెట్టింగ్ జరిగింది. మరికొందరు నూటికి నూరు ప్రకారం బెట్టింగ్ కాశారు. పోలింగ్ పూర్తయిన తరువాత పరిస్థితిని గమనించి బెట్టింగ్ కోసం వేచి వున్న వారు పోలింగ్ సరళి స్పష్టం కాకపోవడం, పైగా టీడీపీకి సానుకూలంగా వుందన్న వార్తలు రావడంతో వైసీపీ గెలుపుపై బెట్టింగ్ కాసేవారి సంఖ్య తగ్గినట్లు చెప్పుకోవచ్చు. గతంలో ఒకసారి జగన్ మెజార్టీ పైనా, ఇటీవల జరిగిన కడప స్థానిక శాసనమండలి ఎన్నికల్లోనూ వైసీపీపై బెట్టింగ్ పెట్టి భారీగా నష్టపోవడంతో ఈ ఎన్నికల్లో వైసీపీ గెలుపుపై బెట్టింగ్ జోరు తగ్గింది. ఈ పరిస్థితుల్లో జిల్లాలో నంద్యాల ఎన్నికలపై భారీగా బెట్టింగ్ జరుగుతుందని ఊహించినా ఆ స్థాయిలో కాయ్ రాజా కాయ్ కనిపించడంలేదు.

నోట్లు కలర్ జిరాక్స్ తీసి మార్పిడి..

ప్రకాశం జిల్లాకు చెందిన ఇద్దరు వ్యక్తులు అరెస్టు

మైదుకూరు

సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో యువకులు నోట్లను కలర్ జిరాక్స్ చేసి రద్దీ ఉన్న దుకాణాలల్లో చలామణి చేస్తూ పోలీసులకు పట్టుబడిన సంఘటన మైదుకూరులో జరిగింది. ఇందుకు సంబంధించి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బుధవారం సాయంత్రం అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు వివరాలనుతెలియచేశారు. ప్రకాశం జిల్లా లింగసముద్రం మండలం శింగరపాలెంకు చెందిన పున్నపు చంద్రశేఖర్, వెంగలాపురానికి చెందిన జగన్నాధం వెంకటేశ్వర్లు కలర్ జిరాక్స్ కొనుగోలు చేసి కొత్త 500, 2000 నోట్లను కలర్ జిరాక్స్ చేసి రద్దీ ఉన్న దుకాణాల్లో వస్తువులు కొనుగోలు చేస్తూ మార్పిడి చేసేవారు. ఇలా పలు ప్రాంతాల్లో మోసం చేస్తుంటారని, అనుమానాస్పదంగా తిరుగుతున్న వారిని పట్టుకొని విచారించగా విషయాలు తెలిశాయన్నారు. వారి వద్ద నుంచి ఐదు 500 నోట్లు, ఒకటి 2000 నోటుతో పాటు మొబైల్స్, బ్యాంకు ఏటీయం కార్డు, ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకున్నామని అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రామకృష్ణ, కానిస్టేబుళ్లు గుర్రప్ప,సాగర్, హృదయ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.


నిందితులను అరెస్టు చూపుతున్న పోలీసులు

మినీ లోకం


డాక్టర్‌గారు థర్మామీటర్ పెట్టమన్నది నోట్లో..!!

జగన్‌పై ఎన్నికల కమిషన్ చర్యలు

- ఉన్మాదిలా వ్యవహరిస్తున్న జగన్ : మంత్రి సోమిరెడ్డి
- మీడియా పవిత్రమైనది : మంత్రి కాల్వ శ్రీనివాసులు
- జగన్ మాటల వల్ల జిల్లాకు నష్టం : మంత్రి ఆదినారాయణరెడ్డి
- జగన్ మాటలే వల్లే టీడీపీకి మెజార్టీ : మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి

ప్రొద్దుటూరు: నంద్యాల ఎన్నికల్లో ప్రతిపక్ష నేత జగన్ తన ఇష్టానుసారంగా మాట్లాడారని జగన్ భాషపై తాము అభ్యంతరం చెప్పామని, దీనిపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయగా చర్యలకు ఉపక్రమిస్తుందని జిల్లా ఇన్‌ఛార్జి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం ప్రొద్దుటూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్‌లో క్రిమినల్ భావాలున్న వ్యక్తిత్వం ఉందని, దానితోనే ఆయన ఒక ఉన్మాదిలా మారుతున్నారన్నారు. నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో అభివృద్ధిని చూసి ఓటు వేయమని అభ్యర్థించామన్నారు. కానీ జగన్ తన ప్రచారంలో కాల్చండి, చంపండి, బట్టలూడదీయండి అంటూ మాట్లాడటం చోటు చేసుకుందన్నారు. దీనిని బట్టి జైలుకెళ్లి వచ్చినవారు కావాలా, అభివృద్ధి చేసిన వారు కావాలా అనేది నిర్ణయించుకోవాలంటూ ప్రజలకే వదిలేశామని అయన అన్నారు. 12 కేసుల్లో 16 నెలలపాటు జైలుశిక్ష అనుభవించి వచ్చిన వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని మంత్రి సోమిరెడ్డి వివరించారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ఇప్పటి వరకు ఏ రాజకీయ పార్టీ అధ్యక్షుడిపైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవన్నారు. ఒక్క జగన్‌మోహన్‌రెడ్డిపైనే చర్యలకు ఉపక్రమించిందన్నారు. జగన్‌ను అనర్హుడిగా పరిగణించాలని, ఆరు నెలల పాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జగన్‌కు ఏమాత్రం నైతిక విలువలు ఉన్నా తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.. లేదంటే ప్రజలే గుణపాఠం చెబుతారన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రులు, తదితరులు

● **మీడియా పవిత్రమైనది మంత్రి కాలువ :** మీడియా ఎంతో పవిత్రమైనదని, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కాల్వ శ్రీనివాసులు అన్నారు. అటువంటి మీడియాను కూడా జగన్ తన స్వార్థానికి వినియోగించుకుంటూ దుర్వినియోగం చేస్తున్నారన్నారు. జగన్‌కు సంబంధించిన మీడియా విలేకరులను తన పార్టీ ప్రయోజాల కోసం వినియోగించుకుంటున్నారన్నారు. మంత్రులు నంద్యాలలో ఉంటూ ఓటర్లను ప్రభావితం చేస్తున్నారంటూ సాక్షిలో తప్పుడు కథనాలను ప్రచురించడం సరి కాదన్నారు. దీనిపై ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన వివరించారు. ఒక దురదృష్టకరమైన పరిస్థితుల్లో నంద్యాల ఎన్నికలు వచ్చాయని, దానిని కూడా తన రాజకీయ లబ్ధి కోసం జగన్ వాడుకుంటున్నారన్నారు.

● **తిక్కలేసి అడ్డదిడ్డంగా మాట్లాడుతున్నారు : మంత్రి ఆదినారాయణరెడ్డి:** జగన్ రాజకీయంగా చంద్రబాబునాయుడును ఎదుర్కోలేక కాల్చండి, చంపండి అంటూ రెచ్చగొట్టడంతో పాటు చంద్రబాబునాయుడు మరణాన్ని జగన్ కోరుకుంటున్నాడన్నారు. జగన్ ఒక లొట్టమనిషి అని, తిక్కలేసి అడ్డదిడ్డంగా మాట్లాడుతున్నారంటూ ఆదినారాయణరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ రాజీనామా చేయకూడదని, పార్టీలో ఉంటూ తీవ్రంగా నష్టపోవాలని అతని మాటల వల్ల అస్యహించుకుని ఆ పార్టీలోని శాసనసభ్యులందరూ టీడీపీలో చేరాలన్నారు. మయసభలో దుర్యోదనుడి మాదిరి జగన్ వ్యవహరిస్తున్నారన్నారు. ఆయన మాటల వలన కడప జిల్లా పరువుపోతోందని, ఈ జిల్లాకు ఎంతో నష్టం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు.

● **సాక్షి పత్రిక ఎవరివో - మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి :** తనకు టీవీలు, పత్రికలు లేవంటూ జగన్ చెబుతున్నారని రాష్ట్ర మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. సాక్షి దిన పత్రిక, టీవీ ఛానల్ ఎవరిది అనే విషయాన్ని చిన్నపిల్లలను అడిగినా చెబుతాన్నారు. తప్పులు చెప్పే నైజం జగన్‌ది అనేది దీనిని బట్టే స్పష్టమవుతుందన్నారు. నంద్యాల ఎన్నికల ప్రచారంలో జగన్ మాట్లాడిన మాటలే తమకు మెజార్టీ తీసుకొస్తున్నాయన్నారు. ఇటువంటి రాజకీయ నాయకుడిని రెండు దశాబ్దాల కాలంలో తాను ఎవరినీ చూడలేదన్నారు. సమావేశంలో పౌరసరఫరాల సంస్థ చైర్మన్ మల్లెల లింగారెడ్డి, ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

1 నుంచి టీటీడీ అనుబంధ ఆలయాల్లో
పవిత్రోత్సవాలు

కడప, కోటిరెడ్డిసర్కిల్ : టీటీడీ ఆధ్వర్యంలోని జమ్మలమడుగులోని శ్రీనారపుర వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో సెప్టెంబరు 1 నుంచి 3 తేదీ వరకు, దేవుని కడపలోని శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో సెప్టెంబరు 3 నుంచి 6వ తేదీ వరకు పవిత్రోత్సవాలు వైభవంగా జరగనున్నాయి. ఈ మేరకు టీటీడీ ప్రజా సంబంధాల అధికారి ఒక ప్రకటన జారీ చేశారు.

జమ్మలమడుగులో... శ్రీనారపుర వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆగస్టు 31వ తేదీ సాయంత్రం అంకురార్పణంతో పవిత్రోత్సవాలు వైభవంగా ప్రారంభం కానున్నాయి. సెప్టెంబరు 1వ తేదీ పవిత్ర ప్రతిష్ఠ, సెప్టెంబరు 2న పవిత్ర సమర్పణ, సెప్టెంబరు 3న మహాపూర్ణాహుతి జరగనున్నాయి. చివరిరోజు సాయంత్రం 6 గంటలకు స్వామి, అమ్మవార్ల వీధి ఉత్సవం నిర్వహిస్తారు.

దేవునికడపలో... శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో సెప్టెంబరు 3వ తేదీ సాయంత్రం విష్వక్సేనపూజ అంకురార్పణంతో పవిత్రోత్సవాలు ప్రారంభమవుతాయి. సెప్టెంబరు 4వ తేదీ పవిత్ర ప్రతిష్ఠ, సెప్టెంబరు 6వ మహాపూర్ణాహుతి, పవిత్ర వితరణ వీధి ఉత్సవం జరగనున్నాయి. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో భక్తి సంగీతం, హరికథ, దాన సాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో భజన నిర్వహించనున్నారు.

28న వస్త్రాలు వేలం... తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు ఇతర అనుబంధ ఆలయాలకు భక్తులు కానుకగా సమర్పించిన టవళ్ళు, లుంగీలు, శాలువాలు, బెడ్‌షీట్లు, తదితర పలు రకాల వస్త్రాలు 10 లాట్లకు (1,118 నంబర్లు) ఆగస్టు 28న టెండర్, వేలం వేయనున్నారు. తిరుపతిలోని మార్కెటింగ్ విభాగం జనరల్ మేనేజర్ (వేలం) వారి కార్యాలయంలో ఈనెల వేలం జరగనుంది. వేలంలో పాల్గొనదలచిన వారు రూ.500 ఈఎండీగా చెల్లించాల్సి ఉంటుంది. కార్యనిర్వహణాధికారి టీటీడీ పేరిట రూ.100 డీడీ తీసి టెండర్ షెడ్యూల్‌ను పొందవచ్చు. ఇతర వివరాలకు తిరుపతిలోని టీటీడీ మార్కెటింగ్ కార్యాలయాన్ని 0877-2264429, 0877-2264221 నెంబర్లలో కార్యాలయం వేళల్లో, టీటీడీ వెబ్‌సైట్‌లో సంప్రదించాలన్నారు.

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లెయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.
బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.
పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు. - మేనేజర్



అందని ద్రాక్షేనా?

వచ్చే నెల మూడు నెలల పరీక్షలు మొదలవుతున్నాయని, ఇంతవరకు ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు ఒక్క పాఠం కూడా మొదలు పెట్టలేదని, పరీక్షలు ఎలా రాయాలని విద్యార్థులు అంటున్నారు. పేద విద్యార్థులకు ఆంగ్ల విద్య అందని ద్రాక్షలాగా ఉందనేది వాస్తవంగా మారింది. ఒక్క లక్కిరెడ్డిపల్లె మండలంలోని జాండ్రపల్లె పాఠశాలలో 62, జడ్పీ బాలుర పాఠశాలలో 78 మంది, దేవళంపల్లె స్కూల్‌లో 80మంది విద్యార్థులతో కలిపి మొత్తం 220 మంది విద్యార్థులు ఎక్కడికి వెళ్లాలి. బడికా, ఇంటికా అన్నది విద్యాశాఖ అధికారులు తేల్చాలి.

● జిల్లా వ్యాప్తంగా 58 పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం తొలగింపు

లక్కిరెడ్డిపల్లె

ప్రతి తల్లిదండ్రులకు తమ బిడ్డలను మంచి చదువులు చదివించుకోవాలనే ఆశలు ఉంటాయి. రెక్కాడితే గానీ డొక్కాడని పేదవారి పిల్లలు ఇంగ్లీష్ మీడియం చదువుకునే స్థోమత లేక సర్కారు బడులకు పంపిస్తున్నారు. ప్రభుత్వ బడుల్లో 2009 విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతి ఒక్కరూ చదువుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టింది. మారుమూల ప్రాంతాల విద్యార్థులకు ఆంగ్ల విద్య అందని ద్రాక్షలా మారింది. జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టడంతో చాలా మంది పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు. అయితే 2016-17 విద్యా సంవత్సరంలోఉపాధ్యాయులు బదిలీలు కావడంతో ఉపాధ్యాయులు లేక ఇంగ్లీష్ మీడియం జిల్లా వ్యాప్తంగా 58 పాఠశాలల్లో తొలగించారు. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. పేద విద్యార్థులను ప్రైవేటు పాఠశాలలో చదివించుకోలేక ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిస్తే ఉన్నట్టుండి ఒక్కసారిగా ఇంగ్లీష్ మీడియం ఎత్తివేశామని ఉపాధ్యాయులు అనడంతో పేద విద్యార్థులపరిస్థితి దిక్కుతోచని స్థితిలో ఉంది. సాధారణంగా 50 మంది కన్నా తక్కువ విద్యార్థులు న్నట్లయితే ఇంగ్లీష్ మీడియం ఎత్తివేయాలని ఆదేశాలు వచ్చాయని ప్రధానోపాధ్యాయులు అంటున్నారు. ఆయా డివిజన్ పరిధిల్లో ఉప విద్యాశాఖ అధికారులు పరిశీలించి 50 మంది విద్యార్థులతో ఉన్న పాఠశాలను గుర్తించాలని ఆదేశాలు విద్యాశాఖ జారీ చేసింది. ఉప విద్యాశాఖ అధికారులు పరిశీలించి ఇచ్చిన డైస్‌లో తప్పుదోవ వల్ల 75 నుంచి 100మంది ఉన్న పాఠశాలలను కూడా ఎత్తివేశారు. లక్కిరెడ్డిపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో గత ఏడాది 6 నుంచి 10వ తరగతి వరకు 100 మంది ఇంగ్లీష్ మీడియంలో ఉన్నా డైస్‌లో పేర్లు నమోదులో తప్పుదోవ వల్ల లక్కిరెడ్డిపల్లె మండలంలోని దేవళంపల్లె, జాండ్రపల్లె, జడ్పీ బాలుర పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంలో పిల్లలు ఉన్నా ఉపాధ్యాయులు లేరని, ఎక్కడికైనా వెళ్లి చేరమంటున్నారు. చాలా మంది పేద విద్యార్థులు ఎక్కడికి వెళ్లాలి, ప్రైవేటు పాఠశాలలో చేర్పించాలంటే డబ్బులు లేక తల్లిదండ్రుల ఆవేదన చెందుతున్నారు. మధ్యలో చదువు మానేస్తే మా పరిస్థితి ఏమిటని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు.


లక్కిరెడ్డిపల్లె జడ్పీ హైస్కూల్

ప్రైవేటు సంస్థల ఉద్యోగులకు స్మార్ట్ కార్డులతో ఉచిత వైద్యం

కడప, అర్బన్

కర్మాగారాల్లో, ప్రైవేట్ కంపెనీలు, సంస్థల్లో పనిచేసే కార్మికులకు కార్మిక రాజ్య బీమా సదుపాయం ఇప్పటికే ఉంది. అయితే ఇప్పుడు ఆయా సంస్థల్లో, కంపెనీలు, కర్మాగారాల్లో పని చేసే చిన్నస్థాయి ఉద్యోగులు, కార్మికులకు కార్మికశాఖ ఆధీనంలో ఉన్న ఈఎస్ఐ ఆసుపత్రుల ద్వారా ఉచిత వైద్యం పొందే వీలుగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రతి వారం ఈఎస్ఐ ఆస్పత్రులలో అవసరమైన మందులు ఉచితంగా తీసుకునేలా సదుపాయాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ సదుపాయాన్ని గుర్తింపు పొందిన కంపెనీలు, ప్రైవేటు యాజమాన్య నిర్వహణలో ఉన్న సంస్థల్లో పని చేసే ఉద్యోగులకు కూడా వర్తింప జేస్తున్నది.



కుటుంబ సభ్యులకు ఆరోగ్య భరోసా

ఆయా సంస్థల్లో పని చేసే ఉద్యోగులకు స్మార్ట్ కార్డులు జారీ కార్యక్రమాన్ని కార్మికశాఖ చేపడుతుంది. ఉద్యోగులకు, కార్మికులకు ప్రభుత్వ పరంగా పలు సదుపాయాలు కల్పిస్తుంది. ఇప్పటివరకు రోజువారి కూలీ పనులు చేస్తున్న కార్మికులకు మాత్రమే వర్తింపజేస్తున్న వివిధ సదుపాయాలను ప్రావిడెంట్ ఫండ్ కటింగ్ చేస్తున్న చిన్న స్థాయి ఉద్యోగులకు కూడా కల్పిస్తున్నారు. దీని వలన వేలాది చిన్న ఉద్యోగులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. ఈ ప్రయోజనాలు పొందడానికి స్మార్ట్ కార్డులు పేరుతో ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేస్తున్నారు.

దేశంలో ఎక్కడైనా చికిత్సలు పొందవచ్చు

ఈ కార్డులు కలిగినవారు జిల్లాలో, రాష్ట్రంలో, దేశంలో వివిధ ప్రాంతాల్లో ఉన్న ఈఎస్ఐ ఆస్పత్రులలో ఎక్కడైనా వైద్య సదుపాయాలను పొందవచ్చు. సాధారణ కార్మికులకు, ఉద్యోగులకు వైద్య సదుపాయాలు కల్పించారు. కేవలం స్మార్టుకార్డులున్న వారు మాత్రమే ఈ వైద్య సేవలకు అర్హులు. అన్ని స్థాయి ఉద్యోగులకు కార్మికులకు ఈ సదుపాయం అందాలని కార్డులను జారీ చేయడానికి అధికారులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.

స్మార్టు కార్డుల వల్ల ఉపయోగాలు

ఉద్యోగులకు కార్మికులకు జారీ చేసిన స్మార్ట్‌కార్డులు ఉన్న వారందరు ఉద్యోగంలో వున్నంత వరకు పని చేస్తాయి.

- ఉద్యోగి పేరుతో జారీ అయిన స్మార్ట్‌కార్డులను అతనితో పాటు అతని కుటుంబీకులందరు ఉపయోగించుకునే అవకాశం ఉంది.
- ఉద్యోగులు ఏ ప్రాంతంలో పని చేస్తున్నా ఈకార్డుల ఆధారంగా దేశంలో ఎక్కడి ఈఎస్ఐ ఆసుపత్రిలో వైద్య సౌకర్యం పొందవచ్చు.
- ఒకసారి ఈకార్డు తీసుకున్న తర్వాత రెన్యూవల్ చేయించనవసరం లేదు. ఉద్యోగి, కార్మికుడు తాను బతికిఉన్నంతవరకు వినియోగించుకునే అవకాశం ఉంది.
- ఒక కంపెనీ మరో కంపెనీకి మారినప్పుడు మళ్ళీ కొత్త కార్డులను తీసుకోవాల్సిన అవసరం లేదు. ఒకసారి తీసుకున్న కార్డులను ఎన్ని కంపెనీలు మారినా వినియోగించుకోవచ్చు.
- కార్డు తీసుకున్న తర్వాత ఉద్యోగి తమ కుటుంబ సభ్యుల పేర్లు, ఇతర వివరాలకు సులభంగా మార్చుకోవడానికి అవకాశం ఉంది. పెళ్ళికాక ముందు కార్డు తీసుకుంటే పెళ్ళయిన తర్వాత భార్య పేరును కొత్తగా చేర్చుకోవచ్చు.
- ఉద్యోగి ఈ కార్డును తీసుకున్న తర్వాత ఇతర ఇన్సూరెన్స్‌లను తీసుకున్న వాటి ద్వారా వచ్చే అదనపు పరిహారాలను పొందవచ్చు ఎటువంటి అభ్యంతరాలుండవు.
- ఇంతవరకు కంపెనీలలో శాశ్వత ఉద్యోగులుగా ఉన్న వారికి మాత్రమే ఈ కార్డులను వినియోగించుకునే అవకాశం ఉంది. ఇప్పుడు అందరికీ అంటే తాత్కాలిక ఉద్యోగులు కూడా ఈ కార్డు ద్వారా ప్రయోజనం పొందవచ్చు.

స్మార్ట్ కార్డుల జారీ గురించి..

ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఈఎస్ఐ) సంస్థ ద్వారా ఉద్యోగులు, కార్మికులు మాత్రమే స్మార్ట్‌కార్డులు పొందడానికి అర్హులు.

- వివిధ కర్మాగారాలు, చిన్న పరిశ్రమలలో పని చేస్తున్న కార్మికులు, ఉద్యోగులు తమ కంపెనీల ద్వారా ఈఎస్ఐలో సభ్యులుగా పేర్లు నమోదు చేసుకోవాలి. ఆ తర్వాత కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలి.
- వివిధ పరిశ్రమలు, కంపెనీల్లో నెలసరి వేతనం రూ.21 వేలు కంటే తక్కువ పొందుతున్న కార్మికులు, ఉద్యోగులకు మాత్రమే ఈ అవకాశాన్ని కల్పిస్తున్నారు. గతంలో రూ.15 వేలు లిమిట్ వుండగా ఈ ఏడాది జనవరి నుంచి ఈ మొత్తాన్ని రూ. 21 వేలు పెంచడంతో మరింత మంది లబ్ధిపొందే అవకాశం కల్పించారు.
- ఉద్యోగి తన వేతనంపై 1.75 శాతం చందాగా యజమాని 4.75 శాతం కలిపి ప్రభుత్వానికి జమ చేయాలి. ఇలా చెల్లించిన వారికే స్మార్ట్‌కార్డులు పొందే అవకాశం ఉంటుంది.
- ఉద్యోగులు 60 శాతం పైబడిన వికలాంగులైతే యజమాని చెల్లించాల్సిన చందాను కేంద్ర ప్రభుత్వమే చెల్లిస్తూ స్మార్ట్‌కార్డులను జారీ చేస్తుంది.



స్మార్ట్ కార్డులను పొందడం ఎలా..

ప్రభుత్వం నుంచి లైసెన్సు పొంది కంపెనీ యాక్టు ప్రకారం వ్యాపారం చేస్తున్న సంస్థలు, ఇతర చిన్న కర్మాగారాలలో పని చేస్తున్న వారు ఈ కార్డులను పొందేందుకు అవకాశం ఉంది. రోజువారి కార్మికులే కాకుండా గుమస్తాలు, ఎల్‌డీసీలు, వంటి క్రింది స్థాయి ఉద్యోగులు కూడా ఈ కార్డులను పొందవచ్చు అయితే యాజమాన్యం చెల్లించాల్సిన ప్రీమియం సొమ్మును కార్మికశాఖకు ప్రతి ఏడాది తప్పని సరిగా చెల్లించాలి. కార్డు పొందవలసిన వ్యక్తి తాను ఎక్కడ పని చేస్తున్నది వివరాలతో కూడిన ప్లే స్లిప్ జత చేయాలి. తన చిరునామా, ధ్రువీకరణకు ఆధార్‌కార్డు జిరాక్స్ అందించాలి. యాజమాన్యం నుంచి తాను ఈఎస్ఐ పరిధిలో వున్నట్టు ధ్రువీకరణ తీసుకోవాలి. వీటితో పాటు రెండు పాస్‌పోర్టు సైజు ఫోటోలు జత చేయాలి. వీటి ఆధారంగా జిల్లా కేంద్రంలో వున్న ఈఎస్ఐ ప్రధాన కార్యాలయానికి పనిదినములలో వెళ్ళి దరఖాస్తులను అందిస్తే ఉద్యోగుల వేలిముద్రలు, కంటి ఐరీష్‌ను తీసుకుంటారు. వారి సిఫార్సు మేరకు రాష్ట్ర కార్మికశాఖ అధికారుల సంతకంతో కార్డులను జారీ చేస్తారు. ఈ విధంగా జారీచేసే కార్డుకు ఒక నంబరు కూడా కేటాయిస్తారు. ఇలా జారీచేసే కార్డులను ఎటువంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదు. కానీ కార్డు ల్యామినేషన్ రూ.10 చెల్లించాలి. స్మార్ట్‌కార్డుతో పాటు గుర్తింపుకార్డు మాదిరిగాఉండే మరో కార్డులను కూడా కార్మికశాఖ అధికారులు అందిస్తారు. వీటిని కూడా తీసుకోవాల్సి ఉంటుంది.



స్మార్టు కార్డులు ఎంతో ఉపయోగం

ఎన్‌ఎం రామ్మోహన్, సీఐటీయు నాయకులు

ఉద్యోగులకు, కార్మికులకు అందించే స్మార్ట్‌కార్డుల వల్ల చాలా ఉపయోగాలున్నాయి. కార్మికులు దేశంలో ఎక్కడైనా చికిత్సలు అవసరమైతే ఆయా ప్రాంతాల ఈఎస్ఐ ఆసుపత్రులలో ఈ కార్డుల ఆధారంగా చికిత్స పొందవచ్చు. ఇప్పటివరకు కార్మికులకే పరిమితమైన స్మార్ట్‌కార్డులు చిన్నస్థాయి ఉద్యోగులకు వర్తింప చేయడం వలన చాలా మందికి లబ్ధి చేకూరుతుంది.


స్మార్ట్ కార్డులు

యజమాన్యాలకు ఆదేశాలివ్వాలి

సుబ్బారెడ్డి, ఐటీయుసి జిల్లా ప్రధాన కార్యదర్శి

జిల్లాలోని చాలా కర్మాగారాల్లో పని చేస్తున్న చిన్న స్థాయి ఉద్యోగుల ప్రీమియం యాజమాన్యాలు సక్రమంగా చెల్లించేలా ఆదేశాలిచ్చి స్మార్ట్‌కార్డులు సులభంగా తీసుకునేలా అధికారులు చర్యలు చేపట్టాలి.

జ్ఞానభూమి.. విద్యా వికాసానికి హామీ

విజ్ఞానానికి కొదవలేని నవ్యాంధ్రప్రదేశ్‌ను విజ్ఞానగనిగా మలచాలని ప్రభుత్వం భావిస్తోంది. సత్తా ఉంటే చదువుల్లో విద్యార్థులందరికీ సమాన అవకాశాలు కల్పించాలని సూచిస్తోంది. దీనికోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన పథకమే జ్ఞానభూమి. ఇందులో ఇంటర్ నుంచి ఉన్నత విద్యవరకు చదువుకునే ప్రతి విద్యార్థిని సంబంధిత కళాశాలలో పనిచేసే గేటు మ్యాన్ నుంచి అధ్యాపకుల వరకు అందరి వివరాలు ఆధార్‌తో నమోదుచేసి మొత్తం విద్యా వ్యవస్థలో సమూల మార్పులు చేసి సాంకేతికతను ఉపయోగించి తద్వారా విద్యావికాసానికి ప్రభుత్వం చక్కటి మార్గం ఏర్పాటు చేయాలనుకుంటోంది. గత మే నెలలో ముఖ్యమంత్రి ప్రారంభించిన ఈ-స్మార్ట్ పోర్టల్‌ను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తెచ్చారు. దీనిద్వారా విద్యార్థి నుంచి ముఖ్యమంత్రి వరకు రాష్ట్రంలోని కళాశాలల్లో జరుగుతున్న వివిధ విషయాల గురించి ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశం లభించనుంది. ఈ నేపథ్యంలో మన జిల్లా పరిస్థితి ఇతర విషయాలపై జ్ఞానభూమి ప్రభావంపై 'ఆంధ్రజ్యోతి' అందిస్తున్న ప్రత్యేక కథనం. కడప ఐటీఐ సర్కిల్



అమలు ఇలా..

జ్ఞానభూమిలో ప్రతి కళాశాలలో ఏ తరగతిలో ఎంతమంది విద్యార్థులున్నారు, అధ్యాపకులు ఎంతమంది, ఎప్పుడు ఉద్యోగంలో చేరారు, ఎవరి జీతభత్యాలు ఎంత అనే పూర్తి వివరాలు ఆధార్ కార్డుతో సహా నమోదు చేస్తారు. ప్రతి వంద మంది విద్యార్థులకు బయోమెట్రిక్ ట్యాబ్‌లు ఇస్తారు. ఆయా కళాశాలలోని విద్యార్థులు, అధ్యాపకులు ఉదయం కళాశాలకు వచ్చినపుడు, వెళ్లేటప్పుడు బయోమెట్రిక్ హాజరులో వేలిముద్రలు వేయాలి. ప్రభుత్వం రూపొందించిన సమయ పట్టిక ద్వారా ఏ సబ్జెక్టు ఎవరు బోధిస్తున్నారో పొందుపరచి సమయ పట్టికలో ఇచ్చిన వివరాల ఆధారంగానే తరగతులు నిర్వహించాలి. జిల్లాలో ఇప్పటికే బయోమెట్రిక్ మిషన్లను కొన్ని కళాశాలలో ఏర్పాటుచేయగా మరికొన్నిచోట్ల ఏర్పాటు చేయాల్సి ఉంది.

బినామీలకు చెక్

గతంలో కళాశాలలో విద్యార్థులు లేకపోయినా తూతూమంత్రంగా నిర్వహించే కళాశాలలు కొన్ని ఉండేవి. కొత్త విధానంలో ఇటువంటి ఆటలు సాగడానికి ఏమాత్రం అవకాశం లేదు. బయోమెట్రిక్ ద్వారా ప్రతి విద్యార్థి హాజరు నిత్యం కనిపిస్తూ ఉండాలి. జిల్లాలో మొత్తం 590 కళాశాలలున్నాయి. ఇందులో యూనివర్శిటీ నుంచి గుర్తింపు పొందిన కళాశాలలు 522. అంటే జ్ఞానభూమి రావడంతో బినామీల కళాశాలలకు అడ్డుకట్ట పడింది. అప్రూవల్ పెండింగ్‌లో ఉన్న కళాశాలలు 40. వివిధ కారణాల చేత రిజెక్టు అయిన కళాశాలలు 28 ఉన్నాయి. కొందరు సహకార కళాశాలలను నిర్వహిస్తూ అక్కడ విద్యార్థులను తమ సంస్థల్లో చదివించి కార్పొరేట్ రుసుములు వసూలు చేస్తుండేవారు. ఇక నుంచి అలా చేయడానికి అవకాశం లేకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టిం ది. మరికొందరు కళాశాలలో తగిన మంది అధ్యాపకులు లేనప్పటికీ కాగితాలలో వారికి జీతాలు చేస్తున్నట్లు చూపించి పన్నులు ఎగరేసేవారు. నేటికీ బయోమెట్రిక్‌లో అటువంటి మార్గాలు లేక ప్రైవేటు విద్యాసంస్థలు తలపట్టుకుంటున్నాయి. జిల్లాలో ఇప్పటికే కళాశాలల రిజిస్ట్రేషన్ గడువు ముగిసింది.



బినామీ కళాశాలలకు చెక్.. విద్యార్థులకు లాభాలెన్నో..

లాభాలెన్నో..

జ్ఞానభూమిలో నిజాయితీగల విద్యార్థులకు లాభాలున్నాయి. ఎవరికైనా ఫీజు రాయితీ రాకపోయినా లేక ఉపకారవేతనం మంజూరు కాకున్నా ప్రభుత్వం అందించిన 1100 నెంబరుకు డయల్ చేయడం ద్వారా సమస్య పరిష్కరించుకోవచ్చు. ఎవరైనా విద్యాసంస్థలో అవినీతికి పాల్పడినా దీనిలో ఫిర్యాదు చేయవచ్చు. ఉపకార వేతనాలు, ఫీజు రాయితీలు పొందేందుకు గతంలో మీసేవ లో ఇతర నెట్ సెంటర్లకు పరుగులు తీసేవారు. జ్ఞానభూమి వచ్చిన తరుణంలో ప్రతి కళాశాల కార్యాలయంలోని సంబంధిత దరఖాస్తులను అందుబాటులో ఉంచారు. పూర్తి ఉచితంగా అందించే దరఖాస్తులు తెలుగులోనే ముద్రించారు. గతంలో తగినంత హాజరు శాతం లేకపోయినా కళాశాలల విద్యార్థులకు విధించిన జరిమానాలు కళాశాల యాజమాన్యం జేబుల్లోకి లేక సిబ్బంది జేబుల్లోకి వెళ్లిపోయేది. ఇక నుంచి బయోమెట్రిక్ విధానం ద్వారా జరిమానాలన్నీ ప్రభుత్వానికే చేరనున్నాయి. ఒకే హాజరు శాతం సంబంధిత సంక్షేమ శాఖలకు వెళ్లడం ద్వారా ఉపకార వేతనం, ఇతర సంక్షేమ ఫలాలను అందించడానికి సదవకాశం లభించనుంది. తద్వారా సంక్షేమ గృహాల్లో అవినీతికి అడ్డుకట్ట వేయవచ్చు.



ఒకే గొడుగు నీడన...

గతంలో ప్రతి కళాశాలలోని విద్యార్థుల సంక్షేమాన్ని వారు ఫీజు రాయితీలను ఆయా కళాశాలలు ధ్రువీకరించేవి. దీనివల్ల పనుల్లో జాప్యం జరుగుతుండేది. సమస్య ఎక్కడుందో తెలుసుకోవడానికి చాలా సమయం పట్టేది. ఇప్పుడు ధ్రువీకరణ, నవీకరణ రెండింటికీ ఆయా కళాశాలలు పరిధిలోనే సంబంధిత బోర్డుకు అప్పగించడం వలన పని సులభతరం కానుంది. ఉదాహరణకు ఇం టర్ కళాశాల ఏదైనా ఉంటే ఆ విషయాన్ని ఇంటర్ బోర్డు చూసుకుంటుంది. దీనివల్ల జవాబుదారీతనం పెరుగుతుంది.

కళాశాలలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

- సరస్వతి, సాంఘీక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు



కళాశాలల్లో ఆయా కోర్సుల్లో చేరిన ప్రతి విద్యార్థికి ప్రభుత్వం అందిస్తున్న ఉపకార వేతనాలు సక్రమంగా అందించడానికి ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. ఆయా కళాశాలల్లో పలు కోర్సుల్లో అడ్మిషన్ పొందిన ప్రతి విద్యార్థి వివరాలను తప్పనిసరిగా జ్ఞానభూమి పోర్టల్‌లో పొందుపరచాలి. జ్ఞానభూమి ద్వారా ప్రతి విద్యార్థికి ఉపకారవేతనం ఆయా కళాశాలలకు ఫీజురాయితీ పక్కాగా అందుతుంది. బినామీ ఉపకార వేతనాలు, ఫీజు రాయితీలు పొందేందుకు ఈ విధానంలో అవకాశమే లేదు. జ్ఞానభూమి పోర్టల్‌లో కళాశాల వివరాలు, విద్యార్థుల కోర్సులు, రోల్‌నెంబరు, బ్యాంకు అకౌంట్, సెల్‌నెంబరు, ఈ-మెయిల్ ఐడీలను తప్పనిసరిగా పొందుపరిస్తే ప్రతి విద్యార్థికి ఉపకారవేతనం నెలనెలా సక్రమంగా అందుతుంది.


పవిత్ర మాలలతో ప్రదక్షిణలు చేస్తున్న అర్చకులు, ఆలయ అధికారులు

పావనమూర్తికి పవిత్రోత్సవ కైంకర్యం

ఒంటిమిట్ట

ఏకశిలానగరి ఒంటిమిట్ట జగదభిరాముడికి పాంచరాత్ర ఆగమశాస్త్రంగా, చతుర్వేద మంత్రోచ్చారణల మధ్య పవిత్రమాలల సమర్పణ కార్యక్రమం బుధవారం కన్నుల పండువగా జరిగింది. తిరుమల తిరుపతి దేవస్థానం అధ్వర్యంలో జరుగుతున్న పవిత్రోత్సవాలలో భాగంగా మూడవ రోజు బుధవారం సంపంగి ప్రాకారంలో శ్రీసీతా రామలక్ష్మణ సమేత ఉత్సవవరులకు వేదోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పర్యవేక్షకుడు నాగరాజు, ఇన్‌స్పెక్టర్ కృష్ణప్రసాద్, ప్రధాన అర్చకులు వీణారాఘవాచార్యులు, అర్చకులు మంగళ వాయిద్యాల మధ్య పవిత్ర మాలలను ప్రదక్షిణగా సన్నిధికి తీసుకెళ్ళారు. అక్కడ శ్రీసీతారామలక్ష్మణ సమేత మూలవరులకు, ఉత్సవమూర్తులకు, గరుడాళ్వార్, ధ్వజ స్తంభం, బలిపీఠం, గర్భ గుడి, ఇతర పరి వార దేవుళ్ళకు నూతన పవిత్ర మాలల సమర్పణ చేశారు. అనంతరం కోదండ పాణికి మహానైవేద్యం సమర్పించి మహా మంగళ హారతి ఇచ్చి భక్తులకు తీర్ధప్రసాదాలు అందజేశారు.


ధ్వజస్తంభానికి పవిత్ర మాలలను సమర్పిస్తున్న అర్చకులు


ఒంటిమిట్ట కోదండరామయ్య పవిత్రోత్సవాలలో భాగంగా సీతారామలక్ష్మణ ఉత్సవమూర్తులకు పవిత్ర మాలలను అలంకరిస్తున్న అర్చకులు

'బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ-2017'విజేత?



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. 2017కి గాను 'మాలతి చందూర్' సాహిత్య పురస్కారానికి ఎంపికైనది?
ఎ) రంగనాయకమ్మ బి) కనపర్తి వరలక్ష్మి
సి) శివరాజు సుబ్బలక్ష్మి
డి) యద్దనపూడి సులోచనరాణి

2. కమ్యూనికేషన్ రంగంలో విశిష్ట సేవలందించినందుకు 'మార్కోని సొసైటీ జీవన సాఫల్య పురస్కారం-2017'కి ఎంపికైన ఇండో అమెరికన్?
ఎ) థామస్ కైలత్ బి) శంకర్ సుబ్రమణ్యం
సి) వెంకట్రామన్ రామకృష్ణన్
డి) పురుషోత్తందాస్ మహర్

3. ఎకనమిక్స్ ఇంటెలిజెన్స్ యూనిట్ 140 దేశాలపై నిర్వహించిన సర్వేలో 2017కిగాను అత్యంత నివాసయోగ్య నగరంగా తొలిస్థానంలో నిలిచింది?
ఎ) వాంకోవర్(కెనడా) బి) గ్జిమాసున్(చైనా)
సి) వియన్నా(ఆస్ట్రియా) డి) మెల్‌బోర్న్(ఆస్ట్రేలియా)

4. షాంఘై ర్యాంకింగ్ కన్సల్టెన్సీ 2017కిగాను ప్రకటించిన 'అకడమిక్ ర్యాంకింగ్స్ ఆఫ్ వరల్డ్ యూనివర్సిటీ' నివేదికలో తొలిస్థానం పొందింది?
ఎ) హార్వర్డ్ యూనివర్సిటీ(అమెరికా)
బి) సింగువా యూనివర్సిటీ(చైనా)
సి) మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (అమెరికా)
డి) టోక్యో యూనివర్సిటీ(జపాన్)

5. 2017 ఆగస్టు 17న రక్షణ శాఖ రూ.4168 కోట్లతో ఆరు అపాచీ హెలికాప్టర్ల కొనుగోలుకు ఆమోదం తెలిపింది. వీటి తయారీ సంస్థ బోయింగ్ ఏ దేశానికి చెందింది?
ఎ) ఇటలీ బి) జర్మనీ సి) అమెరికా డి) ఫ్రాన్స్

6. 'బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ-2017' పురుషుల సింగల్స్ విజేత?
ఎ) పీటర్ గ్రేడ్(డెన్మార్క్) బి) లక్ష్యసేన్(ఇండియా)
సి) లిన్‌డాన్(చైనా)
డి) జ్వొనిమిర్ డుర్కిన్‌జాక్(క్రొయేషియా)

7. ఫోర్బ్స్ పత్రిక-2017కిగాను ప్రకటించిన అత్యధిక రెమ్యూనరేషన్ పొందుతున్న హీరోయిన్ల జాబితాలో తొలిస్థానం పొందింది?
ఎ) జెన్నిఫర్ లోపెజ్ బి) జెన్నిఫర్ అనిస్టోన్
సి) అలిసియ వికెందర్ డి) ఎమ్మాస్టోన్

8. ఇండియాటుడే ఇటీవల భారత ప్రధానుల సమర్థతపై 'మూడ్ ఆఫ్ ద నేషన్' పేరిట నిర్వహించిన సర్వేలో 33 శాతం ఓట్లతో అత్యంత సమర్థుడైన ప్రధానిగా నిలిచింది?
ఎ) అటల్ బిహారి వాజ్‌పేయి
బి) జవహర్‌లాల్ నెహ్రూ
సి) ఇందిరాగాంధీ డి) నరేంద్రమోదీ

9. మదర్సాల ఆన్‌లైన్ నమోదుకు ఇటీవల ప్రత్యేక పోర్టల్‌ను ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) గుజరాత్ బి) ఉత్తరప్రదేశ్
సి) బిహార్ డి) కేరళ

10. ఇన్ఫోసిస్ ఎం.డి. విశాల్‌సిక్కా రాజీనామాతో తాత్కాలిక ఎం.డి.గా ఎవరు నియమితులయ్యారు?
ఎ) ప్రవీణ్‌రావు బి) సంజయ్ బంగా
సి) సబీర్ భాటియా
డి) విజయ్ శేఖర్ శర్మ

11. తెలంగాణలో తొలి స్మార్ట్ పోలీస్‌స్టేషన్‌ను 2017 ఆగస్టు 18న ఎక్కడ ప్రారంభించారు?
ఎ) జమ్మికుంట(కరీంనగర్) బి) బెజ్జంకి(సిద్ధిపేట)
సి) నవిపేట(నిజామాబాద్)
డి) దోమకొండ(నిజామాబాద్)

12. 2017 ఆగస్టు 19న మహిళ భద్రత కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన టోల్‌ఫ్రీ నంబరు?
ఎ) 181 బి) 1551 సి) 112 డి) 999

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

13. ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ అందించే 'వ్యవసాయ నాయకత్వ అవార్డు-2017'కి ఎంపికైనది?
ఎ) శివరాజ్‌సింగ్ చౌహాన్(మధ్యప్రదేశ్)
బి) నితిష్ కుమార్(బీహార్)
సి) కె.చంద్రశేఖర్‌రావు(తెలంగాణ)
డి) విజయన్(కేరళ)

14. 2017కి గాను ఫోర్బ్స్ పత్రిక ప్రకటించిన అత్యధిక ఆదాయం గల మహిళ క్రీడాకారుల జాబితాలో తొలిస్థానం పొందింది?
ఎ) సెరెనా విలియమ్స్(టెన్నిస్)
బి) మరియ మజుచిక్(చెస్)
సి) పి.వి.సింధు(బ్యాడ్మింటన్)
డి) స్మృతి మందన(క్రికెట్)

15. 'ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్- 2017'కి ఆతిథ్యమిస్తున్న నగరం?
ఎ) కౌలాలంపూర్(మలేషియా)
బి) గ్లాస్గో(బ్రిటన్) సి) బ్యాంకాక్(థాయ్‌లాండ్)
డి) హంగ్జే(చైనా)

16. ఎవరి జయంతిని పురస్కరించుకొని ఆగస్టు 20ని 'సద్భావన దివస్'గా నిర్వహిస్తారు?
ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ బి) రాజీవ్‌గాంధీ
సి) ఇందిరాగాంధీ డి) పండిట్ రవిశంకర్

17. భారత నౌకా దళానికి చెందిన ఆరుగురు మహిళ అధికారులు ప్రపంచ యాత్ర లక్ష్యంగా చేపట్టిన 'నావికా సాగర్ పరిక్రమ' ప్రాజెక్టులో ఉపయోగిస్తున్న నౌక?
ఎ) ఐఎన్ఎస్‌వి తరిణి
బి) ఐఎన్ఎస్‌వి మహదేవి
సి) ఐఎన్ఎస్‌వి సింధురక్షక్
డి) ఐఎన్ఎస్‌వి తలాష్

18. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతనంగా విడుదల చేయనున్న రూ.50 నోటుపై ఉన్న చిహ్నం 'సాంస్కృతిక రథాన్ని' ఎక్కడి నుంచి గ్రహించారు?
ఎ) జైపూర్(రాజస్థాన్) బి) హంపి(కర్ణాటక)
సి) శ్రావణబెళగొళ(కర్ణాటక) డి) పింప్రి(మహారాష్ట్ర)

19. 'నికోలాయ్ కుద్‌షెవ్' ఇటీవల ఏ దేశం తరపున భారత్‌లో రాయబారిగా నియమితులయ్యారు?
ఎ) రష్యా బి) మంగోలియా
సి) కజకిస్థాన్ డి) ఇజ్రాయెల్

20. భారత్‌లో పాకిస్థాన్ నూతన హైకమిషనర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
ఎ) అబ్దుల్ బాసిత్ బి) మలీహాలోధి
సి) సొహైల్ మహమ్మద్ డి) రియాల్ షరీఫ్

21. పి.ఆర్.శేషాద్రి ఇటీవల ఏ బ్యాంక్‌కు మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు?
ఎ) కెనరా బ్యాంక్ బి) లక్ష్మివిలాస్ బ్యాంక్
సి) బ్యాంక్ ఆఫ్ బరోడా డి) కరూర్ వైశ్యా బ్యాంక్

22. 2017కిగాను 'స్పానిష్ సూపర్ కప్' ఫుట్‌బాల్ టోర్నీ విజేత?
ఎ) రియల్ మాడ్రిడ్ క్లబ్ బి) బార్సిలోనా క్లబ్
సి) ఇంగ్లీష్ ప్రీమియర్ క్లబ్ డి) రివర్స్ ప్లెటో క్లబ్

23. 2017 ఆగస్టులో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏ దేశాన్ని 'పోలియో రహిత దేశం'గా ప్రకటించింది?
ఎ) సెనెగల్ బి) కాంగో
సి) సోమాలియా డి) పాకిస్థాన్

24. 'అండర్-19 ప్రపంచ కప్ క్రికెట్ టోర్నీ-2018'కి ఆతిథ్యం ఇస్తున్న దేశం?
ఎ) ఆస్ట్రేలియా బి) న్యూజిలాండ్
సి) ఇండియా డి) శ్రీలంక

25. భారత వ్యవసాయ శాఖ 2016-17కి గాను విడుదల చేసిన గణాంకాల ప్రకారం దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి(మిలియన్ టన్నుల్లో)
ఎ) 110.15 బి) 384.76 సి) 314.16 డి) 275.68

26. భారత్ ఏ దేశంతో కుదుర్చుకొన్న మేథోహక్కుల పరస్పర అవగాహన ఒప్పందాన్ని కేంద్ర కేబినెట్ ఇటీవల ఆమోదించింది?
ఎ) ఆస్ట్రియా బి) స్వీడన్ సి) ఫ్రాన్స్ డి) అమెరికా

27. హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్ నూతన చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్?
ఎ) సంతోష్‌శర్మ బి) మన్నెల్లి లక్ష్మీకాంతం
సి) సంజయ్‌గుప్తా డి) హర్షకుమార్ భన్వాల్

28. ఇటీవల విడుదలైన 'ఇండియా ఎట్ 70; స్నాప్ షాట్ సిన్స్ ఇండిపెండెన్స్' పుస్తక రచయిత?
ఎ) ఎన్.సి.ఉల్లేఖ్ బి) రోషెన్ దలాల్
సి) అమృతా వర్గీస్ డి) అరుంధతిరాయ్

29. మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన 'నమో యువ రోజ్‌గార్ కేంద్ర' ప్రధాన ఉద్దేశం?
ఎ) యువ పారిశ్రామికవేత్తలకు రుణసౌకర్యం
బి) ఆర్గానిక్ కూరగాయలను తక్కువ ధరకు ప్రజలకు చేరువ చేయడం
సి) యువజన సంఘాల ఏర్పాటు ద్వారా ఐక్యత పెంపొందించడం
డి) రాష్ట్ర నిర్మాణంలో యువత నైపుణ్యాల వినియోగం

30. 2017 ఆగస్టు 18న దోమలను నిరోధించే ప్రత్యేక రైలును ప్రవేశపెట్టిన నగరం?
ఎ) ఢిల్లీ బి) బెంగళూరు
సి) చెన్నై డి) కోయంబత్తూర్

31. కేంద్రమంత్రి స్మృతి ఇరాని ప్రారంభించిన చేనేత ఉత్పత్తి, ఎగుమతి సంస్థ 'ఒరియంట్ క్రాఫ్ట్ లిమిటెడ్' ఏ రాష్ట్రానికి చెందింది?
ఎ) చత్తీస్‌గఢ్ బి) జార్ఖండ్ సి) మధ్యప్రదేశ్ డి) కేరళ

32. 'ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సెల్' 2017 ఆగస్టులో ప్రకటించిన వన్డే ర్యాంకింగ్స్‌లో తొలిస్థానం పొందిన బ్యాట్స్‌మన్?
ఎ) కేన్ విలియమ్సన్ బి) షకిబుల్ హసన్
సి) విరాట్ కోహ్లి డి) ఎవరూ కాదు

33. శ్రీలంక నేవీ చీఫ్‌గా నియమితులైన తమిళ సంతతి వ్యక్తి?
ఎ) కదిరగమర్. ఆర్ బి) డబ్ల్యూ.హెచ్.పెరెర
సి) పెరియార్ మురుగన్ డి) ట్రావిస్ సిన్నిహ

34. ఎదగకుండా జన్మించిన శిశువుల పరిరక్షణ కోసం కృత్రిమ గర్భసంచిని రూపొందించింది?
ఎ) యూనివర్సిటీ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా
బి) మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అమెరికా
సి) టోక్యో యూనివర్సిటీ, జపాన్ డి) ఎ, సి

35. స్కూల్ టీచర్ల కోసం 'మేఘశాల' అనే మొబైల్ యాప్‌ను ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) రాజస్థాన్ బి) తమిళనాడు
సి) కర్ణాటక డి) హర్యాన

క్రీడా పురస్కారాలు

36. 2017కిగాను 'రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న, అర్జున' అవార్డుల ఎంపిక కమిటీ చైర్మన్?
ఎ) ఎస్.కె.శర్మ బి) సి.కె.ధక్కర్
సి) మేరికోం డి) కరణం మల్లీశ్వరి

37. 2017కిగాను 'ధ్యాన్‌చంద్, ద్రోణాచార్య' అవార్డుల ఎంపిక కమిటీ చైర్మన్?
ఎ) మేరికోం బి) కరణం మల్లీశ్వరి
సి) అభినవ్ బింద్రా డి) పుల్లెల గోపిచంద్

38. 2017కిగాను 'రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న'కి ఎంపికైన పారా అథ్లెట్ దేవేంద్ర ఝఝూరియ ఏ క్రీడకు చెందిన వ్యక్తి?
ఎ) హైజంప్ బి) టెన్నిస్
సి) జావెలిన్ త్రో డి) షాట్‌పుట్

39. దేవేంద్రతోపాటు 2017కిగాను 'ఖేల్‌రత్న' పొందిన మరో క్రీడాకారుడు?
ఎ) ఎస్.ఎస్.పి.చౌరాసియా - గోల్ఫ్
బి) సర్దార్‌సింగ్ - హాకీ
సి) జ్యోతిసురేఖ - షూటింగ్
డి) విరాట్ కోహ్లి - క్రికెట్

40. 2017కిగాను 'ధ్యాన్‌చంద్' అవార్డుకి ఎంపికైన ముగ్గురిలో లేనిది?
ఎ) సత్తిగీత - అథ్లెటిక్స్
బి) భూపేందర్‌సింగ్ - అథ్లెటిక్స్
సి) సయ్యద్ షాహిద్ హకీం - ఫుట్‌బాల్
డి) సుమరయి టెటె - హాకీ

41. 2017కిగాను 'ద్రోణాచార్య' అవార్డుకి ఎంపికైన ఏడుగురిలో మరణానంతరం పొందిన వ్యక్తి?
ఎ) హీరానంద్ కటారియా - కబడ్డీ
బి) బ్రిజ్‌భూషణ్ మహంతి - బాక్సింగ్
సి) పి.ఎ.రాఫెల్ - హాకీ
డి) డాక్టర్ ఆర్.గాంధీ - అథ్లెటిక్స్

42. 2017కిగాను 'అర్జున' అవార్డు పొందిన 17 మందిలో సరైన వారిని గుర్తించండి?
1. ప్రశాంతసింగ్ - బాస్కెట్ బాల్
2. చటేశ్వర్ పుజరా - క్రికెట్
3. ఎస్.వి. సునీల్ - హాకీ
4. మరియప్పన్ తంగవేలు - పారా అథ్లెట్
5. వరుణ్ సింగ్ బాటి - పారా అథ్లెట్
6. సాక్షి మాలిక్ - రెజ్లింగ్
ఎ) అన్నీ సరైనవే
బి) 6 మినహా అన్నీ సరైనవే
సి) 1, 2, 4 సరైనవి డి) 2 మాత్రమే సరైనది

సమాధానాలు

1) సి	7) డి	13) సి	19) ఎ	27) ఎ	35) సి
2) ఎ	8) డి	14) ఎ	20) సి	28) బి	36) బి
3) డి	9) బి	15) బి	21) డి	29) బి	37) డి
4) ఎ	10) ఎ	16) బి	22) ఎ	30) ఎ	38) సి
5) సి	11) ఎ	17) ఎ	23) సి	31) బి	39) బి
6) బి	12) ఎ	18) బి	24) బి	32) సి	40) ఎ
			25) డి	33) డి	41) డి
			26) బి	34) డి	42) బి

JOBS ఉద్యోగాలు

బిసిపిఎల్

గెయిల్ ఇండియా లిమిటెడ్, ఆయిల్ ఇండియా లిమిటెడ్, న్యూమలీఘర్ రిఫైనరీ లిమిటెడ్, అసోం ప్రభుత్వం ఉమ్మడిగా నిర్వహిస్తున్న బ్రహ్మపుత్ర క్రాకర్ & పాలిమర్ లిమిటెడ్ (బిసిపిఎల్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 14

పోస్టులు - ఖాళీలు: సీనియర్ మేనేజర్(హెచ్ఆర్)2, మేనేజర్(కెమికల్ 2, ఎఫ్& ఎ 1), డిప్యూటీ మేనేజర్(కెమికల్ 2, హెచ్ఆర్ 1), సీనియర్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్ 1, ఇన్‌స్ట్రుమెంటేషన్ 1, మెకానికల్ 1), సీనియర్ ఆఫీసర్(లా 1, మార్కెటింగ్ 2)

అర్హత: పోస్టును అనుసరించి 50 శాతం మార్కులతో డిగ్రీ/ ఎంబిఏ/(పీజీ/ పీజీ డిప్లొమా)(పర్సనల్ మేనేజ్‌మెంట్/ పర్సనల్ మేనేజ్‌మెంట్& ఇండస్ట్రియల్ రిలేషన్స్)/ ఎల్ఎల్‌బి/ ఎల్ఎల్ఎం / బిటెక్(కెమికల్/ పెట్రో కెమికల్/ కెమికల్ టెక్నాలజీ/ పెట్రో కెమికల్ టెక్నాలజీ/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్/ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ మెకానికల్/ ప్రొడక్షన్/ ప్రొడక్షన్ & ఇండస్ట్రియల్/మాన్యుఫ్యాక్చరింగ్/ మెకానికల్ & ఆటోమొబైల్)/ సీఏ/ ఐసిడబ్ల్యుఏఐ ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: పోస్టును అనుసరించి 30 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి.

దరఖాస్తు ఫీజు: రూ.200

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 21

వెబ్‌సైట్: www.bcplonline.co.in

ఎన్‌బిసిసి

ఎన్‌బిసిసి ఇండియా లిమిటెడ్ - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

మొత్తం ఖాళీలు: 94

పోస్టులు - ఖాళీలు: జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 1, అడిషనల్ జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 2, డిప్యూటీ జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 6, ప్రాజెక్ట్ మేనేజర్ (సివిల్) 5, డిప్యూటీ ప్రాజెక్ట్ మేనేజర్ (సివిల్ 10, ఎలక్ట్రికల్ 5), డిప్యూటీ మేనేజర్(లా) 2, అసిస్టెంట్ మేనేజర్(లా 2), సీనియర్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్(సివిల్ 10, ఎలక్ట్రికల్ 3), అసిస్టెంట్ మేనేజర్(హెచ్ఆర్ఎం 2, రాజ భాష 2), జూనియర్ ఇంజనీర్(సివిల్ 40, ఎలక్ట్రికల్ 4)

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 26

వెబ్‌సైట్: www.nbccindia.com

సుభాష్ చంద్రబోస్‌ను 'నేతాజీ' అని తొలిసారి పిలిచింది?

ఆధునిక భారతదేశ చరిత్ర

1. 'నాకు రక్తమివ్వండి. మీకు స్వాతంత్ర్యం ఇస్తాను' అని ప్రకటించిన జాతీయోద్యమ నేత?
ఎ) భగత్‌సింగ్ బి) చంద్రశేఖర్ అజాద్
సి) సుభాష్ చంద్రబోస్ డి) ఖుదీరాంబోస్

2. 1897 జనవరి 23న సుభాష్ చంద్రబోస్ జన్మించిన ప్రాంతం?
ఎ) కలకత్తా బి) కాన్పూర్ సి) ఢాకా డి) కటక్

3. సుభాష్ చంద్రబోస్ జన్మించిన భవనం నేడు చారిత్రక ప్రాధాన్యత పొందింది. దాని పేరు?
ఎ) ప్రగతి భవన్ బి) జానకీనాథ్ భవన్
సి) జననీ భవన్ డి) జాగృతి భవన్

4. ఐసిఎస్ ఉద్యోగాన్ని వదులుకొని సుభాష్ చంద్రబోస్ జాతీయోద్యమంలోకి ప్రవేశించిన సంవత్సరం?
ఎ) 1919 బి) 1920 సి) 1921 డి) 1922

5. సుభాష్ చంద్రబోస్ వ్యక్తిత్వంపై ప్రభావం చూసిన జాతీయోద్యమ నేత?
ఎ) మోతీలాల్ నెహ్రూ బి) చిత్తరంజన్ దాస్
సి) బిపిన్ చంద్రపాల్ డి) గాంధీజీ

6. గాంధీజీని జాతిపితగా అభివర్ణించిన జాతీయ నాయకుడు?
ఎ) గోపాలకృష్ణ గోఖలే బి) రవీంద్రనాథ్ ఠాగూర్
సి) సిఆర్.దాస్ డి) సుభాష్ చంద్రబోస్

7. సుభాష్ చంద్రబోస్ ఏ ఉద్యమం ద్వారా జాతీయోద్యమంలో ప్రవేశించారు?
ఎ) చంపారన్ సత్యాగ్రహం
బి) ఖిలాఫత్ ఉద్యమం
సి) సహాయనిరాకరణ ఉద్యమం
డి) ఉప్పు సత్యాగ్రహం

8. గాంధీజీ ఏ ఉద్యమంలో చేపట్టిన సుదీర్ఘ పాదయాత్రను సుభాష్ చంద్రబోస్ నెపోలియన్స్ ఎల్బాదీవి నుంచి చేపట్టిన యాత్రతో పోల్చారు?
ఎ) సహాయనిరాకరణ ఉద్యమం
బి) ఉప్పు సత్యాగ్రహం సి) వ్యక్తి సత్యాగ్రహం
డి) క్విట్ ఇండియా ఉద్యమం

9. సుభాష్ చంద్రబోస్‌ను 'నేతాజీ' అని తొలిసారి పిలిచింది?
ఎ) గాంధీజీ బి) నెహ్రూ
సి) సి.ఆర్.దాస్ డి) బిపిన్ చంద్రపాల్

10. ఏ జాతీయ కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షుడిగా బోస్ 1938లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు?
ఎ) కలకత్తా బి) లక్నో
సి) బొంబాయి డి) హరిపురి

11. ప్రణాళిక సంఘాన్ని స్థాపించి, భారతదేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని సూచించింది?
ఎ) గాంధీజీ
బి) మోక్షగుండం విశ్వేశ్వరయ్య
సి) సుభాష్ చంద్రబోస్
డి) నెహ్రూ



ఎస్. రాజా చక్రధర్
సీనియర్ ఫ్యాకల్టీ

12. గాంధీజీ బలపర్చిన భోగరాజు పట్టాభి సీతారామయ్యను బోస్ ఏ కాంగ్రెస్ సమావేశంలో ఓడించారు?
ఎ) త్రిపురి బి) హరిపురి
సి) కలకత్తా డి) లక్నో

13. సుభాష్ చంద్రబోస్ 'ఫార్వర్డ్ బ్లాక్' రాజకీయ పార్టీని ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1937 బి) 1938 సి) 1939 డి) 1940



14. ఆంగ్లేయులను దేశం నుంచి తరిమికొట్టేందుకు బోస్ గృహనిర్బంధం నుంచి తప్పించుకొని భారత్‌ను వదిలిన సంవత్సరం?
ఎ) 1939 బి) 1940 సి) 1941 డి) 1942

15. కాబూల్, మాస్కో మీదుగా బోస్ ఏ నగరానికి చేరుకొన్నాడు?
ఎ) బెర్లిన్ బి) పారిస్ సి) లిస్బన్ డి) జెనీవా

16. సుభాష్ చంద్రబోస్ ఏ దేశంలోని రేడియో కేంద్రం ద్వారా భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు?
ఎ) రష్యా బి) ఫ్రాన్స్ సి) జర్మనీ డి) జపాన్

17. భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి సాయం చేస్తామని బోస్‌కు హామీ ఇచ్చిన దేశం?
ఎ) జర్మనీ బి) జపాన్ సి) రష్యా డి) ఏదీకాదు

18. టోక్యోలో సుభాష్ చంద్రబోస్‌తో చర్చలు జరిపిన 'టోజో' ఏ పదవిలో ఉన్నారు?
ఎ) జపాన్ అధ్యక్షుడు బి) ప్రధాన మంత్రి
సి) సైన్యాధికారి డి) విదేశాంగ మంత్రి

19. 1943 నుంచి సుభాష్ చంద్రబోస్ ఏ దేశంలో తన సైనిక కార్యక్రమాలు ప్రారంభించారు?
ఎ) జర్మనీ బి) జపాన్
సి) సింగపూర్ డి) ఇండోనేషియా

20. 'భారత జాతీయ సైన్యం' ఏర్పాటుకు పునాది వేసింది?
ఎ) కెప్టెన్ మోహన్‌సింగ్
బి) రాజ్‌బిహారీ బోస్
సి) ఖుదీరాంబోస్ డి) ఎవరూ కాదు

21. 1942లో టోక్యోలో ప్రవాస భారతీయ సమావేశాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) కెప్టెన్ మోహన్‌సింగ్ బి) లాల్ హరిదయాళ్
సి) సుభాష్ చంద్రబోస్ డి) రాజ్‌బిహారీ బోస్

22. సుభాష్ చంద్రబోస్ 'అజాద్ హింద్ ఫౌజ్'ను ఎక్కడ వ్యవస్థీకరించారు?
ఎ) టోక్యో బి) బెర్లిన్ సి) సింగపూర్ డి) మాస్కో

జనరల్ స్టడీస్ - ఇండియన్ హిస్టరీ

23. అజాద్ హింద్ ఫౌజ్‌లోని మహిళ రెజిమెంట్‌కి గల పేరు?
ఎ) ఝూన్సీరాణి రెజిమెంట్
బి) దుర్గావతి రెజిమెంట్
సి) రాణి అబ్బక్క రెజిమెంట్
డి) మహిళశక్తి రెజిమెంట్

24. భారత జాతికి సుభాష్ చంద్రబోస్ అందించిన నినాదాలు?
ఎ) జైహింద్ బి) చల్లో ఢిల్లీ సి) డూ ఆర్ డై డి) ఎ, బి

25. మొట్టమొదటి భారత ప్రభుత్వాన్ని నేతాజీ ఎక్కడ ఏర్పాటు చేశారు?
ఎ) టోక్యో బి) రంగూన్
సి) సింగపూర్ డి) మలేషియా

26. నేతాజీ ఏర్పాటు చేసిన భారత ప్రభుత్వాన్ని గుర్తించిన తొలి దేశం?
ఎ) రష్యా బి) జర్మనీ సి) జపాన్ డి) ఏదీకాదు

27. 1943లో టోక్యోలో జరిగిన తూర్పు ఆసియా దేశాల సమావేశానికి సుభాష్ చంద్రబోస్ ఏ హోదాలో హాజరయ్యారు?
ఎ) భారత సైన్యాధినేత బి) విదేశాంగ ప్రతినిధి
సి) భారత ప్రభుత్వాధినేత డి) ఏదీకాదు

28. అజాద్ హింద్ ఫౌజ్ పాలన కిందకి వచ్చిన తొలి భారత భూభాగం?
ఎ) అండమాన్ నికోబార్ దీవులు బి) నాగాలాండ్
సి) మణిపూర్ డి) సిక్కిం

29. అండమాన్ నికోబార్ దీవులకు సుభాష్ చంద్రబోస్ పెట్టిన పేరు?
ఎ) స్వరాజ్ దీవులు బి) షాహీద్ దీవులు
సి) అజాదీ దీవులు డి) ఎ, బి

30. సుభాష్ చంద్రబోస్ నేతృత్వంలో జాతీయ సేనకు, బ్రిటీష్‌వారికి మధ్య ప్రత్యక్ష యుద్ధం జరిగిన సంవత్సరం?
ఎ) 1943 బి) 1944 సి) 1945 డి) 1946

31. బ్రిటీష్‌వారిని ఓడించి ఆజాంద్ హింద్‌ఫౌజ్ జాతీయ పతాకాన్ని ఎక్కడ ఎగురవేసింది?
ఎ) మౌఢక్ బి) మయన్మార్
సి) అండమాన్ దీవులు డి) ఏదీకాదు

32. ఆంగ్లేయుల నుంచి జాతీయ సైనం స్వాధీనం చేసుకొన్న ప్రాంతాలు?
ఎ) మౌఢక్ బి) కోహిమా సి) ఇంఫాల్ డి) పైవన్నీ

33. భారత జాతీయ సైన్యం సాగించిన సమరం ఆగిపోవడానికి కారణం?
ఎ) జపాన్‌పై అమెరికా అణుదాడి
బి) బ్రిటీషర్లు రంగూన్‌ను ఆక్రమించడం
సి) జపాన్ సైనికుల తిరోగమనం
డి) పైవన్నీ

34. తైవాన్ దీవుల్లో సుభాష్ చంద్రబోస్ ప్రయాణించే విమానం ప్రమాదానికి గురైన సంవత్సరం?
ఎ) 1945 ఆగస్టు 15 బి) 1946 ఆగస్టు 16
సి) 1946 ఆగస్టు 17 డి) 1946 ఆగస్టు 18

35. బ్రిటీషర్లకు బంధీలుగా చిక్కి ఎర్రకోటలో న్యాయ విచారణ ఎదుర్కొన్న జాతీయ సైన్యం ప్రతినిధులు?
ఎ) షానవాజ్‌ఖాన్ బి) కల్నల్ టి.కె.షెనగల్
సి) బి.ఎస్.ధిల్లాన్ డి) పైవారందరూ

36. భారత సైనికాధికారుల తరపున వాదించి, వారి విడుదలకు తోడ్పడినవారు?
ఎ) బల్లూభాయ్ దేశాయ్ బి) అసఫ్ అలీ
సి) తేజ్ బహదూర్ సప్రూ డి) పైవారందరూ

సమాధానాలు

1) సి	6) డి	11) సి
2) డి	7) సి	12) ఎ
3) బి	8) బి	13) సి
4) ఎ	9) ఎ	14) సి
5) బి	10) డి	15) ఎ

16) సి	23) ఎ	30) బి
17) బి	24) డి	31) ఎ
18) బి	25) సి	32) డి
19) సి	26) సి	33) డి
20) ఎ	27) సి	34) డి
21) డి	28) ఎ	35) సి
22) సి	29) డి	36) డి

JOBS ఉద్యోగాలు

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్ - **గ్రౌండ్ డ్యూటీ** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

ఖాళీలు: 28 **కాంట్రాక్ట్ వ్యవధి:** అయిదేళ్లు

పోస్టులు - ఖాళీలు: మేనేజర్(ఫ్లయిట్ డిస్పాచ్) 14, మేనేజర్(ఆపరేషన్ ఎక్స్‌ప్యాట్ సెల్) 1, సీనియర్ ఆఫీసర్(ఫ్లయిట్ డిస్పాచ్) 6, ఆఫీసర్ - కాక్ పిట్ 1, అసిస్టెంట్ టెక్నికల్ (లైబ్రరి) 1, డిప్యూటీ మేనేజర్(ఫ్లయిట్ సేఫ్టీ) 1, సీనియర్ ఆఫీసర్(ఫ్లయిట్ సేఫ్టీ) 1, సింథటిక్ ఫ్లయిట్ (ఇన్‌స్ట్రక్టర్) 2, అసిస్టెంట్ ట్రైనింగ్ 1

వయసు: 21 ఏళ్లు

అర్హత: పోస్టును అనుసరించి ఇంటర్(ఎంపిసి) / డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. అదనపు అర్హతల వివరాలకోసం వెబ్‌సైట్‌లోని ప్రకటన చూడవచ్చు.

ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా

దరఖాస్తు ఫీజు: రూ.500

ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపాలి

దరఖాస్తు చేరేందుకు చివరి తేదీ: ఆగస్టు 31

చిరునామా: The Chief of HR, Air India Express Limited, Airlines House, Durbar Hall Road, Near Gandhi Square, Kochi 682016

వెబ్‌సైట్: www.airindiaexpress.in

సిఇఐఎల్

సర్టిఫికేషన్ ఇంజనీర్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్(సిఇఐఎల్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

మొత్తం ఖాళీలు: 23

పోస్టులు - ఖాళీలు: ఇంజనీర్స్(క్యూసీ/ క్యూఏ) 4, సీనియర్ ఇంజనీర్స్ (క్యూసీ/ క్యూఏ) 5, డిప్యూటీ మేనేజర్ (క్యూసీ/ క్యూఏ) 5, ఇంజనీర్ స్పెషలిస్ట్ 6, సీనియర్ ఇంజనీర్ స్పెషలిస్ట్ 2, ఆఫీసర్ 1

అర్హత: పోస్టును అనుసరించి కనీసం 50 శాతం మార్కులతో బిఇ/ బిటెక్(మెకానికల్/ ప్రొడక్షన్/ మెటలర్జికల్)/ఎంబిఏ(హెచ్‌ఆర్)/ పీజీ(పర్సనల్ మేనేజ్‌మెంట్ & లేబర్ వెల్ఫేర్) ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: 30 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి

వెబ్‌సైట్: www.ceil.co.in

ఎన్ఐసిఇడి

కోల్‌కతాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కలరా & ఎంటరిక్ డిసీజెస్(ఎన్ఐసిఇడి)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.

మొత్తం ఖాళీలు: 19

మెడికల్ ఎపిడెమియోలజిస్ట్(సైంటిస్ట్ సి)
ఖాళీలు: 1
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు పబ్లిక్ హెల్త్ రీసెర్చ్ విభాగంలో ఆరేళ్ల అనుభవం ఉండాలి.

సీనియర్ రీసెర్చ్ ఫెలో(మెడికల్) **ఖాళీలు:** 12
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణులై ఉండాలి

సీనియర్ రీసెర్చ్ ఫెలో(నాన్ మెడికల్) **ఖాళీలు:** 1
అర్హత: 60 శాతం మార్కులతో ఎమ్మెస్సీ(లైఫ్ సైన్సెస్) ఉత్తీర్ణులై ఉండాలి.

ఫీల్డ్ కన్సల్టెంట్ / మేనేజర్ **ఖాళీలు:** 1
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి

డేటా మేనేజర్ **ఖాళీలు:** 1
అర్హత: (డిగ్రీ/ పీజీ)(కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్) ఉత్తీర్ణులై ఉండాలి. కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో అయిదేళ్ల అనుభవం ఉండాలి.

అసిస్టెంట్ డేటా మేనేజర్/ డేటా సెక్రటరీ
ఖాళీలు: 1
అర్హత: డిగ్రీ(కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్) ఉత్తీర్ణత + కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో రెండేళ్ల అనుభవం ఉండాలి.

అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ / అకౌంటెంట్ **ఖాళీలు:** 2
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. సంబంధిత విభాగంలో అయిదేళ్ల అనుభవం ఉండాలి.

ఇంటర్వ్యూ తేదీ: సెప్టెంబరు 5

వేదిక: National Institute of Cholera & Enteric Diseases, (NICED II Building within ID & BG Hospital Campus), 57, Beliaghata Main Road, Kolkata - 700010

వెబ్‌సైట్: www.niced.org.in/

ఎన్‌సిఇఆర్‌టి - డిఇఇ

న్యూఢిల్లీలోని నేషనల్ కౌన్సెల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ & ట్రైనింగ్ (ఎన్‌సిఇఆర్‌టి) ఆధ్వర్యంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డిఇఇ)- తాత్కాలిక ప్రాతిపదికన **జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో**ల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. **ఖాళీలు:** 6

అర్హత: కనీసం 55 శాతం మార్కులతో పీజీ(ఎడ్యుకేషన్/ ఇంగ్లీష్/ మేథమెటిక్స్/ మేథమెటిక్స్ ఎడ్యుకేషన్/ ఇంగ్లీష్) పూర్తిచేసి ఉండాలి.

వయసు: 40 ఏళ్లలోపు ఉండాలి.

వేతనం: నెట్ అర్హత పొందిన అభ్యర్థులకు నెలకు రూ.16,000 కాగా నెట్ స్కోరు లేని అభ్యర్థులకు రూ.14000

ఇంటర్వ్యూ తేదీ: ఆగస్టు 29

వేదిక: Department of Elementary Education(DEE), 4th Floor, Room No. 415, G.B Pant Block, NCERT, Sri Aurobindo Marg, New Delhi- 110016

వెబ్‌సైట్: www.ncert.nic.in

భూముల ఆన్‌లైన్ తప్పనిసరి


రైతులతో మాట్లాడుతున్న ఏఓ

పుల్లంపేట : రైతులకు ప్రభుత్వం అందించే రాయితీలు అందుకోవాలంటే భూము లను తప్పనిసరిగా ఆన్‌లైన్ చేయించుకోవాలని వ్యవసాయాధికారి కృష్ణచైతన్య తెలిపా రు. బుధవారం గారాలమడుగులో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఏఓ మాట్లాడు తూ సబ్సిడీతో వచ్చే విత్తనాలు , ఎరువులు తీసుకోవాలంటే రైతుల భూములు తప్ప నిసరిగా ఆన్‌లైన్ చేయించుకుని ఆధార్ అనుసంధానం చేసుకోవాలన్నారు. ఉద్యానవన శాఖ సహాయకుడు విష్ణు, మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి రైతులు పాల్గొన్నారు.

వైభవంగా వేంకటేశ్వరుని కల్యాణం



శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులు, కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

పెనగలూరు : మండల కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రి పక్కన నాలుగేళ్ళ కిందట నిర్మించిన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామివారి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. గ్రామ పురోహితుడు చెంచు సుబ్బనరసయ్య, ఆలయ పూజారి చంద్రశేఖర్‌శర్మల మంత్రోచ్ఛారణలతో మధ్య ఆలయ నిర్మాణ దాతలు పెనగలూరు లక్షుమ్మ, సురేంద్రారెడ్డి, కీర్తిని, ననుర్వెన్, హన్సిణి, రంగమ్మ, రమణారెడ్డి కుటుంబ సభ్యుల అధ్యక్షతన శ్రీవారి కల్యాణోత్సవం నిర్వహించారు. కళ్యాణోత్సవ అనంతరం భక్తులకు అన్నప్రసాదాల వితరణ చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రతాప్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, గంగిరెడ్డి, జయరామయ్య, మురళీ, బాలకృష్ణ, చెంగ య్యనాయుడు, నరసింహులు, సీతారామిరెడ్డి, మల్లారెడ్డి పాల్గొన్నారు.

జీవీపురం పాఠశాలకు నూతన భవనం ఏర్పాటు

ఓబులవారిపల్లె : మండలంలోని జి.వి.పురంలో 6.5లక్షల రూపాయల ప్రభుత్వ నిధులతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనాన్ని బుధవారం మండలాధ్యక్షుడు వెంకటేశ్వర్‌రాజు ప్రారంభించారు. జి.వి.పురం గ్రామంలో గతంలో నిర్మించిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల గదులు శిథిలావస్థకు చేరుకోవడంతో పాతబడిన పాఠశాల గదులు విద్యార్థులకు క్షేమకరం కాదని, ఆ గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ప్రభుత్వం పాఠశాల భవన నిర్మాణానికి 6.50లక్షల రూపాయల నిధులు మంజూరు చేసింది. ఈ నిధులతో పాఠశాల భవనాలు పూర్తయ్యాయి. ఈ భవన సముదాయాన్ని మండలాధ్యక్షుడిచేత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారితో పాటు మండల ఉపాధ్యక్షులు గునిపాటి చెన్నరాయుడు, సర్పంచ్ లక్ష్మమ్మ, ఎంపీటీసీ ఎన్.ఆర్.వెంకటలక్షుమ్మ, దేశం పార్టీ నాయకులు ఎన్.ఆర్.ఫణీంద్ర, జెడ్పీటీసీ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

నకిలీ పాసుపుస్తకాలతో భూ కబ్జా

రాజంపేట రూరల్ : మండలంలోని పొత్తపి గ్రామ రెవెన్యూ పొలంలో కొందరు నకిలీ పుస్తకాలతో భూకబ్జాకు పాల్పడుతున్నారని ఆ ప్రాంత వాసులు ఆర్డీఓ వీరబ్రహ్మంకు ఫిర్యాదు చేశారు. 2014లో పేదలకు భూములు కేటాయించా లన్న ఉద్దేశంతో అప్పటి సబ్‌కలెక్టర్ ప్రీతి మీనా సర్వేనెంబర్ 1200లలో భూములు ఇవ్వాల్సిందిగా అధికారులను ఆదేశించినప్పటికీ ఆ భూములను కొంతమంది కబ్జాకు పాల్పడుతున్నారని ఆ ప్రాంత వాసులు ఆరోపించారు. సర్వేనెంబర్ 1217లో పొత్తపి గ్రామానికి చెందిన మోదుగుల చంద్రశేఖర్, మోదుగుల కాలవయ్య, సుబ్బమ్మలు 1277/2లో 1.95ఎకరాలు, 1277/4 నందు 1.95, అలాగే 1277/5లో 1.95ఎకరాలకు మొత్తం కలిపి 5.80ఎకరాలు అసైన్‌మెంట్ కమిటీలో లేకుండా ఆక్రమించినట్లు ఫిర్యాదు చేశారు.

ఘనంగా ప్రకాశం పంతులు జయంతి

పెనగలూరు : ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు జయంతిని నల్లపురెడ్డిపల్లె ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ బృందం బుధవారం ఘనంగా జరుపుకున్నారు. హెడ్‌మాష్టర్ సి.వి.రమణయ్య అధ్యక్షతన ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలుల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చిట్వేలిలో టంగుటూరికి నివాళి

చిట్వేలి : టంగుటూరు ప్రకాశం పంతులు 145వ జయంతిని చిట్వేలి సాయి వికాస్ హైస్కూల్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సాయివికాస్ విద్యాసంస్థల చైర్మన్ రెడ్డయ్య నాయుడు ప్రకాశం పంతులు దేశానికి చేసిన సేవలను కొనియాడుతూ విద్యార్థులు ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పుల్లంపేటలో తిథి భోజనం


జాగువారిపల్లెలో విద్యార్థులకు తిథిభోజనం వడ్డిస్తున్న దాత చిన్నపురెడ్డి

పుల్లంపేట : టంగుటూరు ప్రకాశం పంతులు జయంతిని పురస్కరించుకొని బుధవారం జాగువారిల్లె ప్రాథమిక పాఠశాలలో మాజీ ఎస్ఎంసీ చైర్మన్ చిన్నపురెడ్డి విద్యార్థులకు తిథి భోజనం అందించారు. ముందుగా టంగుటూరు ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు సాంబశివరావు మా ట్లాడుతూ టంగుటూరు ప్రకాశం పంతులు వలె విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకొని తల్లిదండ్రులకు, స్వగ్రామానికి పేరు తేవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

గృహనిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి


చింతలచెలికలో గృహ లబ్ధిదారులతో మాట్లాడుతున్న డీఈ కుప్పుస్వామి తదితరులు

చిట్వేలి : ప్రభుత్వం మంజూరు చేసిన పక్కాగృహాలను త్వరగా నిర్మించుకోవాలని గృహని ర్మాణ శాఖ డీఈ కుప్పు స్వామి లబ్ధిదారులను కోరారు. మండ లంలోని కె.ఎస్.అగ్రహారం, రాజు కుంట, చెర్లోపల్లె, చింతలచెలిక గ్రామా ల్లో బుధవారం వివిద నిర్మాణ దశల్లో ఉన్న పక్కా గృహాల ను ఆయన పరిశీలించారు. ఆయా గ్రామాల్లోని లబ్ధిదారులతో మాట్లాడి గృహనిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గతంలో మంజూరై వివిద దశల్లో పూర్తి కాని గృహాలకు అదనంగా ప్రభుత్వం రూ.25వేలు అందిస్తున్నట్లు డీఈ ు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ సుధాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

వినాయక ప్రతిమల ఏర్పాటుకు విస్తృత ఏర్పాట్లు


విక్రయానికి యలక్కాయలు, సొద్ద, మొక్కజొన్న కంకులు

చిన్న గణనాధులు

రాజంపేట టౌన్ :పట్టణంలో వినాయక చవితి పండుగ వాతావరణం కనిపిస్తోంది. వినాయక చవితి శుక్రవారం కావడంతో రాజంపేట డివిజన్‌లోని అన్ని మండలాల నుంచి ప్రజలు పండుగకు కావాల్సిన సరుకులు, వినాయక ప్రతిమలు కొనడానికి బుధవారం నుంచే ఎగబడుతున్నారు. ఊరూ.. వాడా.. వినాయక చవితికి సర్వం సిద్ధమైంది. ఇప్పటికే గ్రామాల్లోని యువకులు, పట్టణంలోని కొలిమివీధి, బీఎస్ హాల్ వీధి, మున్సిపాలిటీ కార్యాలయం, ఎర్రబల్లి, శివాలయం ఎదురువీధి, అమ్మవారి శాల, తదితర వీధులలో వినాయకప్రతిమల ఏర్పాట్లకు ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇప్పటికే పోలీసుల అనుమతి తీసుకొని వినాయక ప్రతిమను కొని పండుగ సందర్భంగా ఏర్పాటు చేసేందుకు యువకులు సిద్ధమయ్యారు. ముఖ్యంగా వినాయక చవితికి చిన్న విగ్రహాలు, మొక్క జొన్న కంకులు, యలక్కాయలు, సొద్దకంకులు తదితర పండ్లు పండుగ కావడంతో అధిక రేట్లను పలుకుతున్నాయి. రాజంపేట పాతబస్టాండు, ఆర్.ఎస్.రోడ్డు, మెయిన్‌రోడ్డులలో ఇప్పటికే పలు దుకాణాల్లో వినాయక ప్రతిమలు సిద్ధంగా ఉంచారు.

మట్టి వినాయకుడే మనకు మేలు..


విద్యార్థులు తయారు చేసిన గణపయ్యలు

చిట్వేలి : మట్టి విగ్రహాలే పర్యావరణహితం అంటూ పోళ్ళోపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మట్టితో వినాయక స్వామి విగ్రహాలను తయారు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. తాత్కాలిక ప్రధానోపాధ్యాయుడు కందల హరినాద్ ఆధ్వర్యంలో విద్యార్థుల మట్టితో గణేషుని విగ్రహాలు తయారు చేసి సాధారణ రంగులతో ముచ్చటగా తీర్చిదిద్దుతున్నారు. ఈ సందర్భంగా హరినాద్ మాట్లాడుతూ విద్యార్థులందరూ ఎవరికి వారు స్వయంగా మట్టితో ప్రతిమలను తయారు చేసుకునేలా చేసామన్నారు. దీంతో పిల్లలకు పర్యావరణ హాని ఏది, హితం ఏది అనే విషయం అవగతమవుతుందన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరికీ ఈ విషయాలన్నీ తెలిపేలా విద్యార్థులను ఏర్పాటు చేశామన్నారు.

చవితి ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు

పెనగలూరు: వినాయకచవితి ఉత్సవాలకు అన్ని గ్రామాల్లో ప్రజలు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు. మూడు రోజులు, 5రోజుల ఉత్సవాలు నిర్వహించేందుకు కార్యక్రమాల్లో కమిటీ సభ్యులు సంసిద్ధమయ్యారు. ఇదిఇలా ఉండగా మండల కేంద్రంలోని కొత్తపల్లె గ్రామంలో గురువారం సాయంత్రం విగ్రహం గ్రామానికి తీసుకొచ్చే క్రమంలో నెల్లూరుకు చెందిన 20మంది సభ్యులచే పాటకచేరీ ఏర్పాటుకు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఏడు పతకమూరి రవికుమార్‌నాయుడు లక్ష రూపాయల ఖర్చుతో తొలిరోజు ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే కొత్తపల్లెకు చెందిన మీగడ జయరాంరెడ్డి 100కిలోల లడ్డు ప్రసాదాన్ని స్వామి వారికి సమర్పించుకుంటున్నట్లు తెలిపారు. 26న పూజా కార్యక్రమాల తరువాత అన్నదానం, రాత్రికి తెనాలీకి చెందిన టీటీడీ బాలికల బృందంచే కోలాటం, 27న రాత్రికి చెక్క భజన, లడ్డువేలం, 28న ఉట్టికొట్టే కార్యక్రమం, నిమజ్జనం ఉంటుందని కమిటీ నిర్వాహకులు తెలిపారు.

ఉప్పరపల్లెలో వైద్యశిబిరం

పుల్లంపేట : మండల పరిధిలోని టి.కమ్మపల్లె పంచాయతీ ఉప్పరపల్లెలో జ్వరాలు ఉండటంతో బుధవారం డాక్టర్ దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించి 50 మందికి వైద్యపరీక్షలు చేశారు. అలాగే రక్త నమూనాలు సేకరించారు. వైద్యసిబ్బంది ఇంటింటికి వెళ్ళి లార్వాపై సర్వే చేశారు. నీరు కాచి చల్లార్చి వడగట్టి వాడాలని సూచించారు. ఈ సందర్భంగా రోగులకు మందులు పంపిణీ చేశారు.

అన్నమయ్య ప్రాజెక్టు వద్ద మొక్కల పెంపకం

రాజంపేట రూరల్ : అన్నమయ్య ప్రాజెక్టు సమీపంలో ప్రాజెక్టు అధికారులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. మొక్కల పెంపకంలో కార్యక్రమంలో భాగంగా అన్నమయ్య ప్రాజెక్టు ఆవరణలో గల ఖాళీ స్థలంలో మొక్కలు నాటామని ఏఈఈ నాగేంద్రనాయక్ తెలిపారు.

సినిమా గైడ్

రైల్వేకోడూరు

లక్ష్మీప్యారడైజ్:నిన్నుకోరి
సిద్ధేశ్వర : జయజానకీనాయకా

ఏఎస్ఆర్ :లై
శ్రీక్రిష్ణ : ఫిదా
లవ: నేనేరాజు నేనే మంత్రి

ఘనంగా వెంకయ్య స్వామి ఆరాధనోత్సవాలు



రైల్వేకోడూరు రూరల్ : పట్టణంలోని గుంజన నదీతీరాన వెలసి యున్న వెంకయ్యఆలయంలో నిర్వహిస్తున్న ఆరాధనోత్సవాలు రెండో రోజు ఘనంగా జరిగాయి. వెంకయ్య స్వామివారికి ఉదయం ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ప్రత్యేక పూల అలంకరణచేశారు. ఆలయ నిర్వాహకులు, చంద్రయ్య, ప్రభాకర్‌ల ఆధ్వర్యంలో మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు.

దాడికి పాల్పడిన వారిని శిక్షించాలి



గేట్‌మేన్ పైదాడికి నిరసనగా ధర్నా నిర్వహిస్తున్న రైల్వే ఉద్యోగులు

రైల్వేకోడూరు రూరల్ : నెల్లూరు జిల్లా కొండగుంట గూడూరు మధ్యలో 4నెంబరు రైల్వేగేటు వేసినందుకు గాను ఆగ్రామస్తులు గేట్ మెన్ చంద్రమౌళి, గోవింద్‌లపై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలంటూ సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి, యన్. విజయకుమార్ డిమాండ్ చేశారు. ఆమేరకు బుధవారం స్థానిక రైల్వేస్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ నిబంధనలకు అనుగుణంగా విధులను నిర్వర్తించే గేట్ మేన్‌లపై దాడి చేయడం అమానుషం అన్నారు. గేట్ వేయమని ఆదేశాలు వస్తే గేట్ వేయకుంటే అతని ఉద్యోగం పోయి కుటుంబం వీధిన పడుతుందన్నారు. సక్రమంగా విధులు నిర్వర్తించే గేట్ మేన్‌లపైదాడి చేసిని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కోడూరు రైల్వే ఉద్యోగులు శివకుమార్ , జాన్సి సరస్వతి, మురళీధర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

నందలూరు : మండలంలోని నాగిరెడ్డిపల్లె గ్రామ పంచాయతీ గొల్లపల్లె ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులు సంజీవప్రసాద్, వరలక్ష్మీలను బుధవారం వైసీపీ నాయకుడు గొబ్బిళ్ళ త్రీనాద్ ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ సందర్భంగా త్రీనాద్ మాట్లాడుతూ బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులు విద్యార్థుల ఉన్నతికి ఎంతో పాటు పడ్డారని అన్నారు. సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ ఇక్కడ పనిచేసిన వాళ్ళు విద్యార్థులతో అనుబంధాన్ని పెంచుకొని వారికి విద్యాబోదన చేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పగడాల భరత్‌కుమార్, మహేష్, గ్రామస్తులు మురళీకృష్ణ, వెంకటరమణ, గొబ్బిళ్ళ రవి, వేణుగోపాల్, రవి, విద్యార్థులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న త్రీనాద్ తదితరులు

ఉత్సవాలు ప్రశాంతంగా చేసుకోవాలి



విగ్రహ దాతలతో మాట్లాడుతున్న ఎస్ఐ డాక్టర్ నాయక్

చిట్వేలి : వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ డాక్టర్ నాయక్ సూచించారు. వేమన విజ్ఞాన శాల ఆధ్వర్యంలో 100మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు వేమన విజ్ఞాన శాల అధ్యక్షుడు నువ్వుల అశోక్ కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ డాక్టర్ నాయక్ ఆధ్వర్యంలో విగ్రహాలను వితరణ చేసే దాతలతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పర్యావరణ హితం కోరి మట్టి విగ్రహాలను అందించేందుకు ముందుకువచ్చిన దాతలను అభినందించారు. ఉత్సవాలను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఎస్ఐ వారికి సూచించారు. విగ్రహదాతలైన చిట్వేలి సర్పంచ్ మహేశ్వర్‌రెడ్డి, చిట్వేలి హెల్ప్‌లైన్ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, శ్రీ సాయి వికాస్ విద్యాసంస్థల ఛైర్మెన్ రెడ్డయ్యానా యుడు, వీరాంజనేయరాజు పాల్గొన్నారు.

మట్కా మహమ్మారిని తరిమికొడదాం..



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

చిట్వేలి : మట్కా మహమ్మారిని తరిమికొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందని చిట్వేలి ఎస్ఐ డాక్టర్ నాయక్ అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు చిట్వేలి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులతో బుధవారం హైస్కూలు నుంచి పాత బస్టాండు కూడలి వరకు మట్కా మహమ్మారిని అరికట్టాలంటూ పరివర్తన ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాతబస్టాండులో మానవహారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్ఐ డాక్టర్ నాయక్ మాట్లాడుతూ దురాశతో ఒక్క రోజులో ధనికులైపోవాలని మట్కాకు అల వాటు పడి ఎందరో వ్యక్తులు తమ జీవితాల ను బుగ్గిపాలు చేసుకుంటున్నారన్నారు. అలాంటి మట్కాను అరికట్టాల్సిన బాధ్యత అందరూ తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్‌లు రాజేష్, మనోజ్, ఉపేంద్ర, శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, నరసరామయ్య, విశ్వనాథ్, మల్లికార్జున, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లెలో ప్రభుత్వ భూమి ఆక్రమణ

ఒంటిమిట్ట : మండలంలోని పెద్దకొత్తపల్లెలో సర్వేనెంబర్ 240/2, 152/1లలో ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఓ ప్రభుత్వ ఉద్యోగి ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని తన పేరిట రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయించుకుంటున్నారని ఈ విషయాన్ని తాము గత నెల 3వ తేదీన జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా విచారించి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినా రెవెన్యూ యంత్రాంగం నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తోందని వారు ఆరోపించారు. ఒంటిమిట్ట వీఆర్‌వో ఆక్రమణదారునితో చేయి కలిపి ప్రభుత్వ భూములను కాపాడటంలో తాత్సారం చేస్తున్నారని ఆరోపించారు.

మట్టిగణపతే.. మహాగణపతి



విక్టరీ హైస్కూల్‌లో మట్టి విగ్రహాలను తయారు చేస్తున్న విద్యార్థులు

రైల్వేకోడూరు రూరల్ : మట్టి గణపతులను పెట్టి పూజలు నిర్వహించడంతోనే మహాగణపతి ఆశీస్సులు చేకూరుతాయని స్థానిక విక్టరీ హైస్కూల్ ప్రిన్సిపాల్ రామక్రిష్ణా రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక విక్టరీ హైస్కూల్‌లో మట్టి గణపతుల ఉపయోగంపై పిల్లలకు అవగాహన కల్పించారు. పర్యావరణానిని ఎటువంటి హాని చేకూరని మట్టిగణపతులనే అందరూ పూజించాలని పిల్లలకు తెలిపారు. విద్యార్థులచేత వినాయకుని మట్టి ప్రతిమలను చేయించారు. కార్యక్రమంలో విక్టరీ స్కూల్ కరస్పాండెంట్ నరసింహారెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

వెంకయ్యస్వామి మందిరంలో భజన



పెనగలూరు : నాగిరెడ్డిపల్లె సమీపాన గల గొలగమూడి వెంకయ్యస్వామి వృద్ధాశ్రమంలో ఆశ్రమ ధర్మకర్త దుగ్గిరెడ్డిస్వామి అధ్యక్షతన రెండవ రోజు బుధవారం కూడా వెంకయ్య స్వామి ఆరాధనోత్సవాలు ఘనంగా జరిగాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పలువురు భక్తులు భక్తిగీతాలను ఆలపించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

దివ్యదర్శనానికి దరఖాస్తులు చేసుకోవాలి

పెనగలూరు : తిరుమల తిరుపతి దేవస్థానం పేద ప్రజల సౌకర్యార్థం పుణ్యక్షేత్రాలను చూపించే దివ్యదర్శన కార్యక్రమానికి పెనగలూరు ప్రజలు ఈ నెల 28లోగా ఆన్‌లైన్‌లో గానీ, తహశీల్దార్ కార్యాలయంలో గానీ దరఖాస్తులు చేసుకోవాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ పెనగలూరు మండల ఇన్‌చార్జి ఎ.శ్రీనివాసులు తెలిపారు. 70శాతం మంది ఎస్సీ, ఎస్టీలు, 30శాతం మంది బీసీ, ఓసీలకు అవకాశం కల్పిస్తుందన్నారు. ఈ నెల 29న పెనగలూరు నుంచి దివ్యదర్శన పుణ్యక్షేత్రాలకు బస్సు ప్రారంభం అవుతుందని ఆయన తెలిపారు. ఈ సదావకాశాన్ని పెనగలూరు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు భాగస్వామి సహకారం లభిస్తుంది. కృషి రంగంలో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. సంకల్పం నెరవేరుతుంది. ప్రియతములతో విందు వినోదాల్లో పాల్గొంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. క్యాటరింగ్, వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం.

మిథునరాశి: (మే21-జూన్21): ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల రాకతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. విద్యాసంస్థల్లో ప్రవేశం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): కుటుంబ సభ్యులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ప్రోత్సాహకరం. సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు.

సింహరాశి: (జూలై24-ఆగస్టు23): రవాణా, ఏజెన్సీలు, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి.

కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): పొదుపు పథకాలు లాభిస్తాయి. వ్యక్తిగత సౌకర్యాల కోసం ఖర్చు చేస్తారు. ఆర్థిక వ్యవహారాల్లో కొత్త ప్రయోగాలకు తగిన సమయం. సంకల్పం నెరవేరుతుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. రాజకీయ, సినీరంగాల వారికి ఉల్లాసంగా ఉంటుంది. ఒక సమాచారం ఆహ్లాదం కలిగిస్తుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం. సినీ, రాజకీయ, ఫొటోగ్రఫీ, ఎగుమతుల రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఒక సమాచారం ఉత్సాహం కలిగిస్తుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు సంబంధించిన పనులు పూర్తవుతాయి. ఆర్థిక వ్యవహారాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరం. సమావేశాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వేడుకలు, సమావేశాల్లో ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్ల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాల్లో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బంధుమిత్రులతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పూర్వమిత్రులను కలుసుకుంటారు. లక్ష్య సాధనలో గత అనుభవం తోడ్పడుతుంది. ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక విషయాల్లో భాగస్వామి సహకారం లభిస్తుంది. భాగస్వామి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆరోగ్యంపై దృష్టి సారించాలి. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో పాల్గొంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

27 నుంచి ఆర్టీసీ పార్శిల్ సర్వీస్ ద్వారా సేవలు



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్ఎం చెంగల్‌రెడ్డి

కడప, మారుతీనగర్ : ఈనెల 27 నుంచి ఆర్టీసీ సంస్థ ద్వారా అన్ని రకాల బస్సులలో పార్శిల్ సర్వీసు సేవలు కొనసాగుతాయని ఆర్టీసీ కడప రీజియన్ మేనేజర్ టి.చెంగల్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆర్టీసీ రీజనల్ మేనేజర్ కార్యాలయ సముదాయంలోని ఆయన చాంబర్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. 1985 నుంచి ఆర్టీసీలో పార్శిల్ సర్వీసు చేసుకునేందుకు వీలుగా తమ సంస్థ ఏఎన్ఎల్ వారితో ఒప్పందం కుదుర్చుకున్న సంగతి తెలిసిందే అన్నారు.ఆ మేరకు సంవత్సరానికి రూ.9 కోట్లలను ఏఎన్ఎల్ సంస్థ నుంచి ఆర్టీసీకి అందేవన్నారు. కాగా ఇప్పట్లో కుదుర్చుకున్న ఒప్పందం ఈ నెల 26వ తేదీతో గడువు ముగియనున్నదన్నారు. ఇక నుంచి ఆర్టీసీలో పార్శిల్ సేవలు ఆర్టీసీ సంస్థ ద్వారానే అందుతాయన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలోని బస్టాండులలో గల పార్శిల్ సర్వీసు కేంద్రాలలో కంప్యూటరైజ్‌తో కూడిన సేవలు అందుబాటులోకి రానున్నాయన్నారు. పార్శిల్ ద్వారా పంపే వస్తువుల బరువు ఎంత ఉండేది. దీనికి ఎంతచార్జి తీసుకునేది అక్కడిక్కడే తెలుసుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. అలాగే పార్శిల్ పంపే వ్యక్తికి రెండు పర్యాయాలు సెల్‌కి మెసేజ్ ద్వారా పార్శిల్ పంపించే ముందు చేరిన తర్వాత తెలియపరచడం జరుగుతుందన్నారు. బస్సు డిక్కీ, రూఫ్‌పై బాగాన టాప్‌పై కూడా పార్శిల్స్ పంపించుకునే వెసలుబాటు కల్పిస్తున్నామన్నారు. రెగ్యూలర్‌గా కూడా పార్శిల్స్ ఎక్కడికైనా పంపుకునే అవకాశం ఉందన్నారు. జిల్లాలోని కడప, బద్వేల్, జమ్మలమడుగు, రైల్వేకోడూరు, మైదుకూరు, ప్రొద్దుటూరు, పోరుమామిళ్ల, పులివెందుల, రాయచోటి, రాజంపేట, వేంపల్లి, ఎర్రగుంట్ల తదితర బస్టాండు వద్ద పార్శిల్ సేవలు అందుబాటులో వున్నాయన్నారు. ఈ కేంద్రాల నుంచి నేరుగా ఏ ప్రాంతానికైనా బస్సుల ద్వారా వివిధ రకాల వస్తువులతో పాటుగా పూలు, పండ్లు,కూరగాయలు తదితర వాటిని పార్శిల్ సేవల ద్వారా పంపుకోవచ్చన్నారు. సమావేశంలో ఆర్టీసీ మార్కెటింగ్ అండ్ కమర్షియల్ డిప్యూటి సీటీఎం జి.వెంకటేశ్వర్‌రెడ్డి, కడప డిపో ఏటీఎం కమర్షియల్ కె.కృష్ణమూర్తి పాల్గొన్నారు.

వినాయక చవితికి 73 ప్రత్యేక బస్సులు

త్వరలో రాజంపేట.. కడప మధ్య రెండు బస్సులు : ఆర్టీసీ డిప్యూటీ సీటీఎం కిశోర్



కడప, మారుతీనగర్ : వినాయకచవితి పర్వదినం సందర్భాన్ని పురస్కరించుకుని బెంగుళూరు, హైదరాబాద్ చెన్నై తదితర ప్రాంతాలనుంచి జిల్లా కేంద్రాలకు వచ్చే ప్రజల సౌకర్యార్థం 73 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామని ఆర్టీసీ డిప్యూటీ సీటీఎం కిశోర్ పేర్కొన్నారు. బుధవారం ఆర్ఎం కార్యాలయం సముదాయంలోని ఆయన చాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వివిధ ఉద్యోగుల, వ్యాపారులు పనుల నిమిత్తంపై తెలిసిన మహానగరాలలో వున్న జిల్లా వాసులు పండుగకు వచ్చేందుకు వీలుగా ఈ నెల 24వ తేది గురువారం నుంచి బస్సులను ఏర్పాటు చేశామన్నారు. ఆ మేరకు బెంగుళూరు నుంచి కడపకు 40 బస్సులు, హైదరాబాద్ నుంచి కడపకు 14 బస్సులు, చెన్నై నుంచి బస్సులను సిద్ధంగా ఉంచామన్నారు. ఇదిలావుండగా వినాయకచవితి పండుగ అనంతరం ఈ నెల 27వ తేది నుంచి కడప డిపో నుంచి పై తెలిపిన నగరాలకు వెళ్ళేందుకు వీలుగా 51 బస్సుల నుంచి 70 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామన్నారు. అంతేగాకుండా తిరుపతి, కర్నూల్, అనంతపురం, మదనపల్లె, నెల్లూరు, తదితర ప్రాంతాలకు వెళ్ళే ప్రయాణికుల సౌకర్యార్థం కూడా ఈనెల 24వ తేది సాయంత్రం నుంచి వెళ్ళేందుకు వీలుగా 27 నుంచి వచ్చేందుకు వీలుగా ప్రత్యేక బస్సులు సిద్ధం చేశామన్నారు

ఈ నెల అదనపు ఆదాయంగా రూ. 26 లక్షలు

ఆగస్టు నెలలో వచ్చిన వరుస సెలవులు, పండుగ దినాల వల్ల సుమారు రూ. 26 లక్షలు కడప డిపోకు అదనపు ఆదాయంగా సమకూరిందన్నారు. త్వరలో కడప-రాజంపేట డిపో మధ్యన రెండు బస్సులు తిప్పుతామన్నారు.

నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీదే ఘన విజయం

టీడీపీ ధమ్ముప్... వైసీపీ క్లోజప్, వైండప్

మంత్రి ఆదినారాయణరెడ్డి

కడప, ఆంధ్రజ్యోతి : నంద్యాల ఉప ఎన్నికలో అక్కడి ఓటర్లు టీడీపీకి పట్టం కట్టనున్నారని భారీ ఆధిక్యతతో విజయం సాధించనున్నామని మార్కెటింగ్ శాఖా మంత్రి సి.ఆదినారాయణరెడ్డి స్పష్టం చేశారు. ఈ ఎన్నికలో టీడీపీ ధమ్ముప్ అని వైసీపీ క్లోజప్ అని చమత్కరించారు. ఆయన బుధవారం ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. ఈ ఎన్నికతో వైసీపీ వైండప్ కానున్నదని జోస్యం చెప్పారు. అభివృద్ధికి ప్రజలు బ్రహ్మరథం పడతారని ఈ ఎన్నిక ఫలితం రుజువుచేయనున్నదని స్పష్టం చేశారు. వైసీపీ ఎన్ని కుయుక్తులుపడ్డా అభివృద్ధి చేసే ముఖ్యమంత్రి చంద్రబాబు వైపు నంద్యాల ఓటర్లు మొగ్గు చూపారని భారీ గా పోలింగ్ జరగడంతో తమ ఆధిక్యత భారీగా ఉండనున్నట్లు పేర్కొన్నారు.

జడ్పీ సీఈవోగా ఆనంద్

కడప,రూరల్ : రాష్ట్రంలోని ఆరుగురు సీనియర్ డీపీవోలకు జిల్లా ప్రజాపరిషత్‌శాఖ సీఈవోలుగా హోదా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులను జారీ చేసింది. ఈ మేరకు కర్నూలు జిల్లా డీపీవోగా పనిచేస్తున్న కె.ఆనంద్‌ను జిల్లా జడ్పీ సీఈవోగా నియమించింది. అలాగే కడప డీపీవోగా పనిచేస్తున్న సీహెచ్ సుబ్రహ్మణ్యంను నెల్లూరు జిల్లా జడ్పీ సీఈవోగా బదిలీ చేసింది. ఆనంద్ శనివారం లేక సోమవారం బాధ్యతలు తీసుకోనున్నట్లు సమాచారం.

ఇమామ్, మౌజన్ల జీతభత్యాలు రూ.86లక్షలు విడుదల

కడప, అర్బన్ : జిల్లాలో వున్న 215 మసీదు ఇమామ్‌లకు రూ.5వేలు, మౌజన్‌లకు రూ.3వేలు చొప్పున ఆర్థికంగా వెనుకబడిన నోటిఫైడ్ మసీదులకు అనగా ప్రతి మసీదుకు రూ.8వేలు చొప్పున రూ.86లక్షలు ప్రభుత్వం విడుదల చేసిందని జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి సయ్యద్ ఖాదర్ బాష ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర వివరాలకు వక్ఫ్‌బోర్డు ఆఫీస్ సిబ్లాక్, న్యూ కలెక్టరేట్‌లో సంప్రదించాలని కోరారు.

ప్రతి విద్యార్థితో మొక్కలు నాటించాలి

కలెక్టర్ బాబూరావునాయుడు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బాబూరావునాయుడు

కడప, స్పోర్ట్స్ : పాఠశాలలో ప్రతి విద్యార్థితో మొక్కలు నాటించి పాఠశాలను పచ్చని వాతావరణంగా ఏర్పాటు చేసేందుకు వ్యాయామ ఉపాధ్యాయులు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కలెక్టర్ బాబూరావు నాయుడు వ్యాయామ ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సభాభవనంలో ఏర్పాటుచేసిన సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. ప్రతి వ్యాయామ ఉపాధ్యాయుడు ప్లేఫీల్డును అభివృద్ధి పరచాలని, గ్రౌండ్‌లేని చోట వ్యాయామ ఉపాధ్యాయుడు ఎందుకని ప్రశ్నించారు. కొన్ని పాఠశాలలో స్పోర్ట్స్ పీరియడ్ లేకపోవడం, ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేదని ప్రతి ఉపాధ్యాయుడు ఏదో ఒక క్రీడాంశంలో పది మంది జాతీయస్థాయిలో రాణించేలా చేయాలని తన ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రస్తుత విద్యావిధానంలో తల్లిదండ్రులు, యాజమాన్యాలు విద్యార్థుల మీద ర్యాంకులు అనే పదం రుద్ది వారిని మానసికంగా వేదనకుగురిచేసి చెడుమార్గాలకు బానిసలయ్యే విధంగా వున్నారని అలాంటి వాటికి స్వస్తి పలికి వారికి నచ్చిన వాటిలో రాణించే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. ప్రతి వ్యాయామ ఉపాధ్యాయుడు చరిత్ర కలిగిన క్రీడాకారులు డీవీడీ, సీడీలను చూపించి ప్రతి వ్యాయామ ఉపాధ్యాయుడు క్రీడాకారులను తయారు చేసి వారిని క్రీడా పాఠశాలలకు పంపేలా శిక్షణ ఇవ్వాలన్నారు. ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ కలెక్టర్ విద్యలో ఉన్నతస్థానాలను తీసుకెళ్లేందుకు అన్ని విధాలా సహకరిస్తారన్నారు. అనంతరం జిల్లాలోని 8 జోన్లకు సంబంధించి క్రీడాప్రతిభ అవార్డు అందించారు. అనంతరం ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ భానుమూర్తిరాజునుసన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఈవో శైలజ, ఉపవిద్యాధికారులు జిలానీబాషా, నాగమునిరెడ్డి, స్టేట్‌స్పోర్ట్స్ కోఆర్డినేటర్ రవీంద్ర, రీజనల్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ మురళీకృష్ణయాదవ్, రాష్ట్రవ్యాయామ ఉపాధ్యాయ కార్యదర్శి సునీల్, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ ప్రసాద్‌రెడ్డి, జిల్లావ్యాయామ ఉపాధ్యాయ అధ్యక్ష కార్యదర్శులు శివశంకర్‌రెడ్డి, ప్రవీణ్ కిరణ్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్‌పీఈతీ అధ్యక్షులు రమేష్‌యాదవ్, శ్రీకాంత్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

2016-17క్రీడా ప్రతిభ అవార్డులు...

బాలుర విభాగంలో బాలికల విభాగంలో కడప మండలంలోని నగరపాలక ఉన్నతపాఠశాల మెయిన్ వ్యాయామ ఉపాధ్యాయురాలు వెంకటలక్ష్మీని కలెక్టర్, ఎమ్మెల్సీ, డీఈవోలు ప్రత్యేకంగా అభినందించారు.

సూక్తి

సేవను మించిన ఆనందం లేదు సంతోషాన్ని మించిన సంపద లేదు

టంగ్ ట్విస్టర్స్

1. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
2. Chester Cheetah chews a chunk of cheep cheddar cheese.
3. Real rock wall, real rock wall, real rock wall
4. A gazillion gigantic grapes gushed gradually giving gophers gooey guts.

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : ఏ రోజు పని ఆ రోజే చేయడం ఉత్తముల లక్షణం. అర్థమైందా?

బంటు : అర్థమైంది టీచర్. రేపటి హోంవర్క్ రేపే చేయాలి. ఈ రోజు కాదు!

టీచర్ : !!!!!!!!

ఓటమే లేకుండా..



ఏ ఆటలోనైనా గెలుపు-ఓటములు తప్పవు. కానీ కెరీర్ మొదలుపెట్టిన నాటి నుంచి ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా విజయాలు సాధించడం మామూలు విషయం కాదు. పుణేకు చెందిన జూనియర్ గోల్ఫర్ ఆర్యమన్ సింగ్ అదే చేసి చూపించాడు . నాలుగేళ్లుగా విజయాలే సాధిస్తూ దూసుకుపోతున్నాడు. 'ఇండియన్ గోల్ఫ్ యూనియన్- వెస్ట్ జోన్' అందించే 'ఆర్డర్ ఆఫ్ మెరిట్'ను వరుసగా మూడు సార్లు సాధించాడు. జోనల్ లెవల్‌లోనూ, జాతీయ స్థాయిలోనూ ఈ జూనియర్ గోల్ఫర్‌కు తిరుగులేదు. జూనియర్ గోల్ఫ్ చరిత్రలో 1,266 రోజులుగా ఓటమి ఎరుగని అజేయుడిగా నిలిచి సరికొత్త రికార్డు సాధించాడు.

ఆర్యమన్ సింగ్ వయసు పదేళ్లు. ప్రొఫెషనల్ ప్లేయర్‌గా గోల్ఫ్ ఆడటం మొదలెట్టి నాలుగేళ్లు అవుతోంది. జోనల్ లెవల్‌లో ఇంతవరకు ఆర్యమన్‌కు తిరుగులేదు. ఈ ఛోటా గోల్ఫర్ తన కెరీర్‌లో ఒక్క మ్యాచ్‌ను కూడాచేజార్చుకోలేదు. 1,266 రోజులుగా తన విజయ యాత్ర కొనసాగిస్తూ జూనియర్ లెవల్ గోల్ఫ్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు.

'నా నాలుగో ఏట నుంచి గోల్ఫ్ ఆడటం మొదలుపెట్టాను. రెండు సంవత్సరాల పాటు గోల్ఫ్ సాధన చేశాను. ఆట గురించే ఎప్పుడూ ఆలోచించేవాడిని. జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయుల్లో జరిగే ప్రతి గోల్ఫ్ టోర్నమెంట్‌లో పాల్గొనేవాడిని. అహ్మదాబాద్‌లోని 'కెన్స్‌విల్లే గోల్ఫ్ కోర్సు'లో జరిగిన మ్యాచ్‌లో తొలిసారిగా విజయం సాధించాను. ఆనాటి నుంచి ప్రతి మ్యాచ్‌లోనూ విజయం సాధిస్తూ వస్తున్నాను. మూడేళ్లుగా 'జస్టిన్ పార్కన్స్' నాకు కోచింగ్ ఇస్తున్నాడు. గోల్ఫ్ క్రీడలో పేరుగాంచిన మార్క్ రోయ్, డేవిడ్ స్టాక్టన్, విజయ్ దివెచ వంటి దిగ్గజాల దగ్గర ఎన్నో మెలకువలు నేర్చుకున్నాను. నేనింకా గోల్ఫ్ నేర్చుకునే దశలోనే ఉన్నాను. భవిష్యత్తులో ఈ క్రీడలో మరింత రాణించాలని అనుకుంటున్నాను. నాకు గోల్ఫ్‌తో పాటు క్రికెట్, బ్యాడ్మింటన్, ఫుట్‌బాల్, టెన్నిస్ క్రీడలంటే కూడా ఎంతో ఇష్టం. సమయం చిక్కితే అవి కూడా ఆడుతుంటాను. టీవీ చూస్తాను. స్కూల్‌వర్క్ కంప్లీట్ చేసుకున్న తర్వాతే ఆటలు ఆడతాను'

- ఆర్యమన్



ఔనా!

ఉడుము ఊపిరి తీసుకోకుండా నీటిలో అరగంట పాటు ఉండగలదు.



చుక్కలు కలపండి



మీకు తెలుసా?




58 శాతం మంది మహిళలు ప్రతిరోజూ నెయిల్ పాలిష్ వేసుకుంటారని ఓ అధ్యయనంలో తేలింది.

రంగులు వేయండి



బొమ్మ గీయండి



జంబ్లింగ్ వర్డ్స్


ఈ కింది పదాలను సరిచేయండి

1. KJOE ▸ ....
2. HAET ▸ ....
3. THBA ▸ ....
4. RSHU ▸ ....

చెప్పగలరా?

నాడిలో ఉన్నా కానీ కోడిలో లేను
జూలులో ఉన్నా కానీ జూన్‌లో లేను
గుడిలో ఉన్నా కానీ బడిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

దారి కనుక్కోండి



జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ :
1. JOKE 2. HATE/HEAT 3. BATH 4. RUSH

చెప్పగలరా? : నాలుగు

తిరుమల సమాచారం

తిరుమలకు వెళ్లి శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు ముందస్తుగా కడప టీటీడీ దేవస్థాన ఈ-దర్శన్ ద్వారా దర్శనం టిక్కెట్లు, వసతి (రూములు) పొందవచ్చు. బుధవారం సాయంత్రం 5.30 గంటలకు అందిన సమాచారం మేరకు తిరుమలలో వసతి, దర్శనం టిక్కెట్ల ఖాళీలు ఇలా వున్నాయి.

● రూ.300 దర్శనం టిక్కెట్లు

ఆగస్టు 29న 270, 30న 390, 31న 160, సెప్టెంబరు 1న 340, 4న 230 టిక్కెట్లు ఖాళీగా వున్నాయి.

● రూ.100 రూములు

సెప్టెంబరు 19న 33, అక్టోబరు 10న 19, 11న 19, 12న 9, 16న 112 రూములు ఖాళీగా వున్నాయి.

● రూ.500 రూములు

సెప్టెంబరు 19న 24, అక్టోబరు 11న 30, 12న 33, 16న 40, 18న 8 రూములు ఖాళీగా వున్నాయి.

● రూ.200 రూములు

(శ్రీనివాసం) తిరుపతిలో

సెప్టెంబరు 6న 4, 13న 16, 18న 36, 19న 9, 20న 42 గదులు ఖాళీగా ఉన్నాయి.

● టీటీడీ కల్యాణమండపాలు బుకింగ్ చేసుకునేందుకు సంప్రదించాల్సిన నెంబరు 9059948220.

టీటీడీ కార్యాలయం పనిచేయు వేళలు

- ప్రతి మంగళవారం సెలవు
- సోమ, బుధ, గురు, శుక్ర, శనివారాల్లో ఉదయం 9 గంటల నుంచి 1 గంట వర కు మధ్యాహ్నం 3 నుంచి 6 గంటల వరకు, ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు తిరిగి మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 7 గంటల వరకు తెరిచి ఉంటాయి. ఆ సమయంలో దర్శనం టిక్కెట్లతో పాటు వసతి కోసం రూములను బుక్ చేసుకోవచ్చు.

గమనిక : ఈదర్శన టిక్కెట్లకు వచ్చే వారు గుర్తింపు కార్డులు తెచ్చుకోవాలి ఆధార్, రేషన్‌కార్డు, ఓటర్‌కార్డు, పాన్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ తదితర ఏదో ఒక గుర్తింపు కార్డు తెచ్చుకోవాలి.

ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేసుకోవాలి : డైరెక్టర్లు

● సూపర్ న్యూమరీ సీట్లకు కౌన్సెలింగ్ ● 257 మంది విద్యార్థులకు అడ్మిషన్లు ● 71 మంది విద్యార్థులు గైర్హాజరు





ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీలో అడ్మిషన్‌ను, ఐడీ కార్డును అందిస్తున్న డైరెక్టర్ భగవన్నారాయణ, ఒంగోలు ట్రిపుల్‌ఐటీలో అడ్మిషన్ ఫైల్‌ను అందిస్తున్న డైరెక్టర్ బసవరావు

వేంపల్లె: విద్యార్థులు ఉజ్వల భవిష్యతుకు పునాదులు వేసుకోవాలని ఇడుపులపాయ, ఒంగోలు ట్రిపుల్‌ఐటీల డైరెక్టర్లు భగవన్నారాయణ, బసరావు సూచించారు. సూపర్‌న్యూమరీ సీట్లకు ఎంపికైన విద్యార్థులు వారి తల్లిదండ్రులతో బుధవారం ఉదయం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఆర్జీయూకేటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ట్రిపుల్‌ఐటీల్లో అన్ని వసతులతో విద్యాబోధన సాగుతోందని కష్టపడి చదివి తల్లిదండ్రులకు, ట్రిపుల్‌ఐటీలకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. అదనపు సీట్లను కేటాయించడం తోనే తమకు ఈ అవకాశం దక్కిందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రొఫెసర్లు లక్ష్మీనరసప్ప, హనుమంతరావు, ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు బ్రహ్మానందయ్య, రోజర్ బిన్ని, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

257 మందికి అడ్మిషన్లు : ఆర్జీయూకేటీ పరిధిలోని ఇడుపులపాయ, ఒంగోలు ట్రిపుల్‌ఐటీల్లో సూపర్‌న్యూమరీ కింద ఎంపికైన విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ కేటగిరీల్లో మండలాల్లో సీట్లు దక్కని విద్యార్థులను ఈ సీట్లకు ఎంపిక చేయగా రాయలసీమలోని నాలుగు జిల్లాలతో పాటు నెల్లూరు జిల్లా విద్యార్థులు కౌన్సెలింగ్‌కు హాజరై అడ్మిషన్ పొందారు. ఒక్కో ట్రిపుల్‌ఐటీలో 164 సీట్లు చొప్పున 368 మంది విద్యార్థులకు సమాచారం పంపారు. బుధవారం ఉదయం నుంచే ఆయా విద్యార్థులు ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీకి చేరుకున్నారు. సెంట్రల్ లైబ్రరీలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్ల ద్వారా సర్టిఫికెట్ల పరిశీలన, ఐడికార్డుల పంపిణీ, బయోమెట్రిక్ నమోదు, తరగతి, హాస్టల్ గదుల కేటాయింపు తదితర ప్రక్రియను పూర్తి చేశారు. డైరెక్టర్లు భగవన్నారాయణ, బసవరావు పర్యవేక్షణలో ప్రొఫెసర్లు కేఎల్‌ఎన్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, పరిపాలనా అధికారులు అమరేంద్రకుమార్, మెహబూబ్ జిలానీ ఆధ్వర్యంలో ఫ్యాకల్టీ ఈ ప్రక్రియను కొనసాగించారు. ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీలో 128 మంది అడ్మిషన్ పొందారు. 36 మంది గైర్హాజరయ్యారు. ఒంగోలు ట్రిపుల్‌ఐటీలో 129 మంది విద్యార్థులు అడ్మిషన్ పొందగా 35 మంది గైర్హాజరయ్యారు. జూలైలో సాధారణ కౌన్సెలింగ్ నిర్వహించి ఒక్కో ట్రిపుల్‌ఐటీలో 1000 మంది విద్యార్థులకు అడ్మిషన్ కల్పించారు. అప్పటికి కొన్ని మండలాల్లో కొన్ని కేటగిరీల విద్యార్థులకు సీట్లు దక్కలేదన్న ఉద్దేశంతో ప్రభుత్వం అదనంగా సీట్లు మంజూరు చేయడంతో 23న కౌన్సెలింగ్ ప్రక్రియ పూర్తి చేశారు. ప్రత్యేక కోటాకు సంబంధించి ఇడుపులపాయలో ఐదు సీట్లు, ఒంగోలు ట్రిపుల్‌ఐటీలో ఐదుసీట్లను ఎంపికైన అభ్యర్థులతో భర్తీ చేశారు.

మిగిలిన సీట్లకు 29న కౌన్సెలింగ్ : ఇడుపులపాయ, ఒంగోలు ట్రిపుల్‌ఐటీల్లో సూపర్‌న్యూమరీ కింద ఎంపికై మిగిలిన సీట్లకు 29న కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు డైరెక్టర్ భగవన్నారాయణ, ఏఓ అమరేంద్రకుమార్ తెలిపారు. బుధవారం ఇడుపులపాయలో 164 సీట్లు, ఒంగోలులో 164 సీట్లను భర్తీ చేసేందుకు విద్యార్థులకు సమాచారం పంపగా ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీలో 34 సీట్లు, ఒంగోలు ట్రిపుల్‌ఐటీలో 36 సీట్లు మిగిలిపోయాయి. ఈ సీట్లకు ఆయా మండలాల్లో ఎంపికైన కేటగిరీలకు సంబంధించి తదుపరి మెరిట్ ఉన్న విద్యార్థులకు అవకాశం కల్పించనున్నట్లు డైరెక్టర్ తెలిపారు. ఆయా విద్యార్థులకు 29న ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీలో కౌన్సెలింగ్ హాజరు కావాలని సమాచారం పంపేందుకు చర్యలు తీసుకుంటున్నామని డైరెక్టర్ తెలిపారు. సీట్లు మిగిలిపోవడంతో విషయాన్ని వీసీ రామచంద్రరాజు దృష్టికి తీసుకెళ్లగా, మలి విడత కౌన్సెలింగ్‌ను భర్తీ చేయాలని చేసిన సూచన మేరకు ఈ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

గండిలో హుండీ లెక్కింపు... రూ. 31 లక్షల ఆదాయం

చక్రాయపేట: గండి వీరాంజనేయస్వామి దేవస్థానంలో జరిగిన శ్రావణ మాసోత్సవాల్లో సాధారణ హుండీలు, స్పెషల్ హుండీల వలన రూ.31,37,793 ఆదాయం వచ్చిందని ఛైర్మన్ వడ్లకుంట రాజారావు, సహాయ కమిషనర్ పట్టెం గురుప్రసాద్ వెల్లడించారు. బుధవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ జిల్లా సూపరింటెండెంట్ వెంకటసుబ్బయ్య, ఛైర్మన్ వడ్లకుంట రాజారావు, సహాయ కమిషనర్ పట్టెం గురుప్రసాద్, పాలకమండలి ఆధ్వర్యంలో హుండీల లెక్కింపు జరిగింది. సాధారణ హుండీల వలన రూ.29,98,628 రాగా, స్పెషల్ హుండీల వలన మూడు, నాలుగు వారాలకు చెందిన రూ.1,39,145 ఆదాయం వచ్చిందన్నారు. అంతేకాకుండా 18.200 గ్రాముల బంగారు, 1.73 కిలోల వెండి, లడ్డు ప్రసాదాల వలన రూ.32 లక్షలు, టికెట్ల వలన రూ.32,53,119 ఆదాయం వచ్చిందన్నారు. మొత్తం కలిపి శ్రావణమాసం సందర్భంగా రూ.95,90,963 ఆదాయం చేకూరింది. గతేడాది శ్రావణ మాసంలో హుండీల లెక్కింపులో రూ.26 లక్షలు రాగా ఈ ఏడాది 31 లక్షలు దాటడం విశేషం. కార్యక్రమంలో సభ్యులు సుబ్బరాయుడు, అంజనారెడ్డి, వెంకటస్వామి, పసుపులేటి బాబు, దేవిరెడ్డి శంకర్‌రెడ్డి, బ్యాంకు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న అధికారులు

వ్యసనాల జోలికి వెళ్లవద్దు

పెద్దముడియం: వ్యసనాల జోలికి వెళితే జీవితాలు నాశనం అవుతాయని పెద్దముడియం ఏఎస్ఐ వెంకటయ్య, ఇన్‌ఛార్జి తహసీల్దారు షఫి అన్నారు. పెద్దముడియంలో పోలీసు అధికారులు, రెవెన్యూ అధికారులు, విద్యార్థులు, గ్రామ సర్పంచ్ శివరామిరెడ్డి ఆధ్వర్యంలో ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు.

హలో.. ఆంధ్రజ్యోతి (Hello Andhra Jyothi)

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి.

మైదుకూరు	9985402559
మైదుకూరు రూరల్	9966229965
ఖాజీపేట	9440925739
దువ్వూరు	9908951022
చాపాడు	8143585271
బ్రహ్మంగారిమఠం	8008965652

నీళ్ళు రాకున్నా... వరి పంటకు రైతన్న సన్నద్ధం

మైదుకూరు : నైరుతి రుతుపవనాలు రాకతో మైదుకూరు నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో వర్షాలు పడ్డాయి. ఆశించిన మేరకు పడక పోయినా రైతన్నలు మాత్రం ఖరీఫ్ సాగుకు సన్నద్ధమవుతున్నారు. కేసీ కాలువకు నీళ్ళు వస్తాయిలే అనే భావంతో చాలా మంది రైతులు తమ భూముల్లో హుషారుగా దుక్కులు దున్నుతున్నారు. అధికారులు కూడా పొలం సత్తువ కోసం విత్తనాలు పంపిణీ చేయడంతో మూడు రోజులుగా పడుతున్న వర్షాలకు కొంతమంది, తమకు దగ్గర్లో ఉన్న బోరుబావుల నుంచి మరి కొంతమంది నీటితో తమ పొలాలను తడుపుకున్నారు. ఎద్దులు, ట్రాక్టర్ల సహాయంతో దుక్కులు దున్నారు. కేసీ కాలువకు నీళ్ళు వాస్తాయో రావో.. లేదో ఆ దేవుడే దిక్కు అంటూ వరి పంటకు సమాయత్తమై రైతులు బిజీ బిజీగా గడుపుతున్నారు.




వరి పంటకు సిద్ధం చేసిన పొల....వరి నారుమడులు వేస్తున్న కూలీలు

ఆర్ఎంపీ వైద్యుల గుర్తింపు పట్ల హర్షం

మైదుకూరు : ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యుల గుర్తింపు పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం పట్ల పలువురు వైద్యులు హర్షం వ్యక్తం చేశారు. గత 40 ఏళ్ళుగా ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులకు చట్టబద్ధత కల్పించాలని పోరాడుతున్నామని, ఇందుకు ఇప్పుడు మంత్రి కామినేని సానుకూలంగా స్పందించారని వైద్యులు షబ్బీర్, రాఘవరెడ్డి, జి.వెంకటేశ్వర్లు, ఫజుల్ హుస్సేన్, కమాలుద్దీన్, భాష తదితరులు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

ఇంటర్వ్యూ (Interview)

మాతా శిశుమరణాలను అరికట్టడమే లక్ష్యం

బి.మఠం క్లస్టర్ ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరళ



బ్రహ్మంగారిమఠం : మాతా, శిశు మరణాలను పూర్తిస్థాయిలో నివారించడమే అంగన్వాడీ కేంద్రాల లక్ష్యమని బి.మఠం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరళ పేర్కొన్నారు. మాతా శిశుమరణాలను అరికట్టేందుకే ఆంధ్రప్రదేశ్ శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలను ప్రవేశపెట్టడం జరిగిందని ఆమె తెలిపారు.

ప్రశ్న : బి.మఠంలో ఎన్ని అంగన్వాడీ సెంటర్లు ఉన్నాయి ?

జ : బి.మఠాన్ని రెండుక్లస్టర్లుగా విభజించారు. నాకు కేటాయించిన వాటిలో 22 అంగన్వాడీ కేంద్రాలు, 4మినీ అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి.

ప్రశ్న : అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నపిల్లలు ఎంత మంది వస్తున్నారు ?

జ : అంగన్వాడీ కేంద్రాలకు 6నెలల నుంచి 3సంవత్సరాల వయసుగల పిల్లలు 839 మంది, 3 ఏళ్ల నుంచి 6 ఏళ్ల వయసుగల పిల్లలు 544 మంది కేంద్రాలకు వస్తున్నారు.

ప్రశ్న : అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు ఎంత మంది ఉన్నారు ?

జ : 26అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణులు 179మంది, బాలింతలు 115మంది ఉన్నారు. వీరందరికీ గుడ్లు, పాలు వంటి పౌష్టికాహారాన్ని అందజేస్తున్నాం.

ప్రశ్న : వ్యాధి నిరోదక టీకాలు సకాలంలో వేస్తున్నారా ?

జ : ప్రతి నెలా క్రమం తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలను వేస్తున్నాం.

ప్రశ్న : పౌష్టిక ఆహారం అంగన్వాడీకేంద్రాల్లో ప్రతి రోజూ అందజేస్తున్నారా ?

జ : కేంద్రాలలో రిజిస్టర్‌లో నమోదు అయిన చిన్నపిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు ప్రతిరోజూ అందిస్తున్నాం.

ప్రశ్న : కేంద్రాలకు సొంత భవనాలు ఉన్నాయా ?

జ : ప్రభుత్వ పాఠశాలల్లో 8 కేంద్రాలను నిర్వహిస్తున్నాం, ఐదింటికి అద్దెలేకుండా నిర్వహిస్తున్నాం. 13కేంద్రాలకు అద్దె చెల్లించి కేంద్రాలను నిర్వహిస్తున్నాం.

ప్రశ్న : అంగన్వాడీ వర్కర్లకు సకాలంలో జీతాలు అందుతున్నాయా ?

జ : ప్రస్తుతం రెండు నెలల గౌరవవేతనం రావాల్సి ఉంది.

వినాయక పండుగపై కళాబృందం ప్రదర్శన



ప్రదర్శన నిర్వహిస్తున్న కళాబృందం సభ్యులు

చాపాడు: మండల కేంద్రమైన చాపాడులో బుధవారం వినాయక పండుగపై రూరల్ అవేర్‌నెస్ ఫోక్ ఆర్గనైజేషన్ కళాబృందం సభ్యులు ఉదయ్‌కుమార్, మహేష్, ఉపేంద్రలు పాటల ద్వారా అవగాహన కలిగించారు. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నివారణ మండలి వారు ఈ కార్యక్రమం నిర్వహించారు. మట్టితో తయారు చేసిన విగ్రహాలను మాత్రమే వాడాలని ప్రదర్శించారు. ఇంద్రజాల ప్రదర్శన కూడా నిర్వహించారు.

మినీ లారీని గుర్తు పట్టండి - సీఐ



లారీని చూపుతున్న సీఐ వెంకటేశ్వర్లు

మైదుకూరు : రెండేళ్లక్రితం పట్టణంలో దొరికిన ఈ మినీ లారీని యజమాని గుర్తు పట్టాలని అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు కోరారు. ఏపీ 28 ఏ క్యూ 4921 నెంబరుతో ఉన్న ఈ లారీ యజమానిని ఇంతవరకు గుర్తు పట్టలేక పోయామని, దీనిని కోర్టు ఆదేశాలతో వేలం వేస్తామని ఆయన తెలిపారు. లారీ యజమాని ఆచూకీ తెలిస్తే తమకు 9440077990 తెలియచేయాలని ఆయన కోరారు.

పాఠశాల విద్యార్థులతో ప్రయాణంలో భక్తులకు ఇక్కట్లు

బ్రహ్మంగారిమఠం : బ్రహ్మంగారిమఠానికి ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ వారు ప్రతి రోజూ మూడు బస్సులను బ్రహ్మంగారిమఠం - మైదుకూరుకు వేసింది. అయితే మైదుకూరులో బ్రహ్మంగారిమఠానికి వచ్చేటప్పుడు పాఠశాల విద్యార్థులు పూర్తిస్థాయిలో సీట్లకు అంకితం కావడంతో వికలాంగులకు, వృద్ధులు, మహిళలు ఇబ్బందులకు గురవుతున్నారు. మినీ బస్సులు కావడంతో సీట్లు తక్కువస్థాయిలో ఉండటంతో విద్యార్థులు సీట్లకు పరిమితం కావడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. అయితే పిల్లలు మొత్తం వనిపెంట, కేశలింగాయపల్లె కావడంతో వృద్దులకు, వికలాంగులకు, బి.మఠంకు నిలబడి రావాలంటే ఇబ్బందులకు గురవుతున్నారు. డిపో మేనేజర్ చర్యలు చేపట్టి, పోరుమామిళ్లకు వెళ్లే బస్సుల్లో విద్యార్థులను పంపిస్తే, భక్తులకు, వికలాంగులకు సులభతరంగా ఉంటుందంటున్నారు.

రెవెన్యూ కార్యాలయం వద్ద రైతుల ఘర్షణ

చాపాడు: మండలంలోని రామదాసుపురం, ప్రొద్దుటూరు మండలంలోని సీతంపల్లె గ్రామాలకు చెందిన పేట వెంటకసుబ్బయ్య, అనెదొంది వెంకటసుబ్బయ్య అనే వ్యక్తులపై అదే గ్రామాలకు చెందిన వ్యక్తులు బుధవారం తహసీల్దారు కార్యాలయం వద్ద దాడి చేసిన గాయపరిచినట్లు ఎస్ఐ శివశంకర్ తెలిపారు. వీరు స్వయానా దాయాదులు. వీరి మధ్య వివాదంగా ఉన్న చుక్క ల భూమికి సంబంధించిన 2.20 ఎకరాల విషయమై విచారణ కోసం తహసీల్దారు పుల్లారెడ్డి నోటీసులు పంపారు. దీంతో వారు తహసీల్దారు కార్యాలయానికి వచ్చారన్నారు. వీరికి సంబంధించిన డాక్యుమెంట్లను చూపించాలని తహసీల్దారు కోరారు. విచారణ తర్వాత వారు కార్యాలయం నుంచి బయటకు రాగానే ఘర్షణకు దిగారన్నారు. వీరిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

పగిలిన మంచినీటి పైపు ....కలుషితం అవుతున్న నీళ్లు

ఖాజీపేట : ఖాజీపేట మేజర్ పంచాయితీలోని బీచువారిపల్లె రోడ్డు ప్రక్కనే మంచినీటి పైపులు పగిలి నీరంతా వృధాగా పోతోంది. మోటార్ ఆగిన తర్వాత మరికి నీరంతా మళ్ళీ లోపలికి వెళ్ళి కలుషితమవుతున్నాయని స్థానికులు చెపుతున్నారు. ఈ విషయం సంబంధిత అధికారులకు చెప్పినా రేపు మాపు అంటూ నెలల తరబడి ఇలాగే వ్యవహిరిస్తున్నారని వాపోతున్నారు. నీరంతా రోడ్డు మీదకు చేరడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

అధికారులు స్పందించి పగిలిన మంచినీటి పైపుకు మరమ్మతులు చేయాల్సిన అవసరం ఎంతైనా వుంది.



అధికారులకు చెప్పినా పట్టించుకోలేదు

మంచినీటి పైపు పగిలిందని.. మరమ్మతులు చేయాలని సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదు. నీరంతా కలుషిత మవుతున్నాయని ఈ నీరు తాగితే రోగాలు ప్రబలుతాయనే భయమేస్తోంది. నీరంతా రోడ్డు మీదకి చేరి నిల్వ వుండడంతో దుర్వాసనతో పాటు దోమల బెడద ఎక్కువయింది. అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలి.

-పగిడాల రవీంద్రారెడ్డి , బీచువారిపల్లె రోడ్డు, ఖాజీపేట



పైపులు పగిలి వృధా గా పోతున్న నీరు

ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

ప్రొద్దుటూరు టౌన్: పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు నల్లబోతుల చిట్స్ ఎండీ నల్లబోతుల నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. 24వ తేదీ సాయంత్రం 4.30 గంటలకు గాంధీరోడ్డులోని తమ చిట్స్ కార్యాలయం ఎదురుగా మూడు వేల మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయనున్నామని, పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకొని పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని కోరారు.

సుప్రీం తీర్పు... మహిళల విజయం

● చైతన్య మహిళా సంఘం కన్వీనర్ పద్మ

ప్రొద్దుటూరు అర్బన్: తలాక్‌పై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ముస్లిం మహిళల విజయమని చైతన్య మహిళా సంఘం జిల్లా కన్వీనర్ పద్మ పేర్కొన్నారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ట్రిపుల్ తలాక్‌కు వ్యతిరేకంగా స్వాతంత్ర్యం వచ్చిన 70 ఏళ్లకు భారతదేశంలో ముస్లిం మహిళల హక్కులకు న్యాయం జరిగిందన్నారు. ఏ సంప్రదాయంలోనైనా మనుషుల బంధాలను అమానుషంగా తెంచేసే విధానం సరికాదన్నారు. ట్రిపుల్ తలాక్ పేరుతో ఫోన్లో, ఎస్ఎంఎస్‌లో, కాగితంలో తలాక్ ఇవ్వడంతో ముస్లిం మహిళల జీవితం ఆగమ్యగోచరంగా తయారైందన్నారు. ముస్లిం మహిళలు సమాన హక్కుల కోసం స్త్రీల పోరాటాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

అంగన్వాడీ సెంటర్లలో కిచెన్, న్యూట్రిగార్డెన్స్ : పీడీ



సాధారణ దుస్తుల్లో ఉన్న అంగన్వాడీ వర్కర్లపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పీడీ మమత, పౌష్టికాహారాన్ని రుచి చూస్తున్న పీడీ

ప్రొద్దుటూరు టౌన్: అంగన్వాడీ సెంటర్లలో పౌష్టికాహారంలో భాగంగా కిచెన్‌షెడ్స్, న్యూట్రి గార్డెన్స్ ఏర్పాటు చేస్తామని ఐసీడీఎస్ పీడీ మమత పేర్కొన్నారు. పట్టణంలోని రూరల్ అర్బన్ ప్రాజెక్టు కార్యాలయాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్లలో కూరగాయలు, ఆకుకూరలు పెంచి గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆహారంలో ఉపయోగిస్తామన్నారు. జిల్లాలో ఇప్పటికే 300 కిచెన్ గార్డెన్స్ ఉన్నట్లు తెలిపారు. వీఆర్వోలు స్థలం చూపితే న్యూట్రిషన్ ఫుడ్ అందించడానికి న్యూట్రిగార్డెన్స్ ఏర్పాటు చేస్తామన్నారు. పీడీఎస్ సిస్టం ద్వారా అంగన్వాడీ సెంటర్లకు బియ్యం సరఫరా అవుతాయని, సెంటర్లలో ఒక పూట సంతృప్తికర భోజనం అందించాలన్నారు. 8, 9 నెలల గర్భవతులకు ఆహారం ఇంటికి ఇవ్వాలని, కాన్పు అయిన నెల వరకు ఇంటికి ఆహారం ఇచ్చి పంపాలన్నారు. అంగన్వాడీ సెంటర్లలో గ్యాస్ కనెక్షన్ కోసం ఉన్న కొంత మొత్తం, నిధులను ఖర్చు చేస్తామని, దీనిపై ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అంగన్వాడీలో ఇంగ్లీషు మీడియంను ఏర్పాటు చేశారని, పిల్లలను సెంటర్లలో చేర్పించాలన్నారు. అర్బన్ ప్రాజెక్టులో సాధారణ దుస్తుల్లో ఉన్న వర్కర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం దొరసాని పల్లెలోని అంగన్వాడీ సెంటర్‌లో కిచెన్ గార్డెన్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సీడీపీవో రాజేశ్వరి, రూరల్ సీడీపీవో నిర్మలా దేవి, వర్కర్లు, ఆయాలు పాల్గొన్నారు.

జిల్లా ఆస్పత్రికి రేడియాలజిస్టు రాక

● నేటి నుంచి అల్ట్రాసౌండ్ స్కానింగ్ సేవలు

ప్రొద్దుటూరు క్రైం: ప్రొద్దుటూరు జిల్లా ఆస్పత్రికి ఎట్టకేలకు రేడియాలజిస్టును నియమిస్తూ ఏపీవీవీపీ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు రేడియాలజిస్టుగా డాక్టర్ అలీ బుధవారం బాధ్యతలు చేపట్టారు. కాగా ప్రత్యేకంగా అల్ట్రాసౌండ్ స్కానింగ్ పరికరం ఏర్పాటు కోసం జిల్లా ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ప్రస్తుతం ఉన్న టెలీ రేడియాలజీ విభాగాన్ని రెండు పోర్షన్లుగా చేసి, ఒక పోర్షన్‌లో అల్ట్రాసౌండ్ స్కానింగ్ విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నారు. రేడియాలజిస్టు రాకతో గురువారం నుంచి రోగులకు అల్ట్రాసౌండ్ స్కానింగ్ సేవలు అందుబాటులోకి వచ్చినట్లయ్యాయి. అన్ని రకాల స్కానింగ్‌లు ఇక్కడే ఉచితంగా రోగులు పొందవచ్చని, వైద్యులు కూడా స్కానింగ్‌కు రోగులకు ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లకు పంపాల్సిన పని లేదని డాక్టర్ లక్ష్మిప్రసాద్ తెలిపారు. ముఖ్యంగా అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్ ఏర్పాటులో పేద గర్భిణిలకు ఎంతో మేలు జరుగుతుందని, అంతేగాకుండా ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకునే వీలు ఉండటం వల్ల కాన్పు కూడా సజావుగా జరిగేందుకు వీలు ఉంటుందని డాక్టర్ లక్ష్మిప్రసాద్ తెలిపారు.

స్టీల్‌ప్లాంట్ దీక్షకు మద్దతుగా రాస్తారోకోలు



సీఐటీయూ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహిస్తున్న దృశ్యం

ప్రొద్దుటూరు క్రైం: యువతకు ఉపాధి, స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు డిమాండుతో సీఐటీయూ ఆధ్వర్యంలో జరగనున్న నిరాహార దీక్షలకు మద్దతుగా బుధవారం స్థానిక పుట్టపర్తిసర్కిల్, రాజీవ్ సర్కిల్‌లో రాస్తారోకో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, మానవ హక్కుల వేదిక జిల్లా కన్వీనర్ జయశ్రీలు మాట్లాడుతూ జిల్లాలో వేలమంది నిరుద్యోగులు ఉద్యోగాలు లేక, ఉపాధి అవకాశాలు కానరాక దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో ఇంటింటికి ఉద్యోగం, జిల్లాకు ఉక్కుపరిశ్రమ అంటూ హామీలు ఇచ్చి, తీరా అధికారంలోకి వచ్చాక చంద్రబాబు హామీలు నెరవేర్చక, జిల్లా పట్ల చిన్నచూపు చూస్తున్నారని విమర్శలు చేశారు. ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తూనే ఉంటామన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు డెవిడ్‌రాజు మాట్లాడుతూ యువత ఉద్యోగ అవకాశాలు లేక చెడు మార్గంలోకి వెళ్లే ప్రమాదం ఉందన్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాజు, ఆర్‌డీఎఫ్ నాయకులు సుబ్బన్నలు దీక్షాపరులకు నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింపజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మహబూబ్‌వలి, రమేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు రమేష్, కల్యాణి, ఎమ్మార్పీఎస్ నాయకులు లక్షుమయ్య, సీఐటీయూ, ఎస్ఎఫ్ఐ నాయకులు శివనారాయణ, లక్ష్మినారాయణ, తదితరులు ఉన్నారు.

గ్రూప్-2 అభ్యర్థులను అరెస్టు చేయడం దారుణం

ప్రొద్దుటూరు టౌన్: ఏపీపీఎస్సీ కార్యాలయం వద్ద శాంతియుతంగా ధర్నా చేపట్టిన గ్రూప్-2 అభ్యర్థులను అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించడం దారుణమని ఏఐఎస్‌బీ పట్టణ కార్యదర్శి లూకా విమర్శించారు. ఏపీపీఎస్సీ చైర్మన్‌గా ఐఏఎస్ అధికారులను నియమించాల్సి ఉండగా ప్రస్తుత చైర్మన్‌ను ఏ అంశం ఆధారంగా నియమించారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అలాగే కార్యదర్శిగా ఐఆర్ఎస్‌ను నియమించడం వలన వారికి పరీక్ష నిర్వహణలపై అవగాహణ లేదని, దీని వలన నిరుద్యోగులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఏపీపీఎస్సీ స్క్రీనింగ్ పరీక్షలో దివ్యాంగులకు రిజర్వేషన్లు ఇవ్వకపోవడం విచారకరమన్నారు. చైర్మన్ వైఖరికి నిరసనగా ధర్నా చేస్తే నిరుద్యోగులను అరెస్టు చేయడం దారుణమని విమర్శించారు.

ప్రకాశం జీవితం ఆదర్శవంతమైంది : తహసీల్దారు



ప్రకాశం చిత్రపటానికి పూలమాల వేస్తున్న తహసీల్దారు వెంకటరెడ్డి

ప్రొద్దుటూరు కల్చరల్: స్వర్గీయ టంగుటూరు ప్రకాశం పంతులు ధైర్యశాలివంతుడని, ఆదర్శవంతమైన జీవితం గడిపారని తహసీల్దారు వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం ప్రకాశం పంతులు జన్మదినాన్ని రాష్ట్ర ప్రభుత్వం పండుగగా నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా తహసీల్దారు కార్యాలయంలో ప్రకాశం చిత్రపటానికి తహసీల్దారు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రి ప్రకాశం పంతులన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో భాగమైన ఉప్పు సత్యాగ్రహం ఉద్యమంలో ప్రకాశంపంతులు బ్రిటీష్ తుపాకులకు ఎదురొడ్డి తనను కాల్చుమని అన్నారన్నారు. అప్పటి నుంచి కేసరి అనే బిరుదు వచ్చిందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు ఉమామహేశ్వర్, ఆర్ఐ రామమోహన్‌రెడ్డిలు, వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

ఘనంగా సీమంతాలు



గర్భిణులకు సీమంతం నిర్వహిస్తున్న దృశ్యం

ప్రొద్దుటూరు టౌన్: పవర్ హౌస్ రోడ్డులోని అంగన్వాడీ సెంటర్‌లో గర్భిణులకు 32వ వార్డు కౌన్సిలర్ కోనేటి సునంద ఆధ్వర్యంలో బుధవారం సీమంతాలు నిర్వహించి గర్భిణులను ఆశీర్వదించారు. అనంతరం ప్రీస్కూల్ చిన్నారులు ఆడుకోవడానికి ఆటల కిట్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, అంగన్వాడీ సెంటర్లలో అన్న అమృత హస్తం ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంగన్వాడీ వర్కర్లు ప్రీస్కూల్ పిల్లలకు ఇంగ్లీషు మీడియంలో బోధించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు రాణి, పద్మ, లక్ష్మి, జబీనా తదితరులు పాల్గొన్నారు.

సాఫ్ట్‌వేర్ రంగంపై విద్యార్థులకు అవగాహన

ప్రొద్దుటూరు టౌన్: సాఫ్ట్‌వేర్ రంగంలో నూతన టెక్నాలజీ మారుతున్న అన్వేషణ మార్గాల గురించి విద్యార్థులకు బెంగుళూరు క్యాంప్ జెమిని కంపెనీ టీం లీడర్ హరీష్ అవగాహన కల్పించారు. వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టాలెంట్ సర్చ్ విషయంలో కంపెనీలు విభిన్నంగా వ్యవహరిస్తున్నాయన్నారు. క్యాంపస్ సెలక్షన్స్, చాక్ ఇంటర్వ్యూ పద్ధతులతో పాటు సోషల్ మీడియాను మెరుగైన మార్గంగా భావిస్తున్నాయన్నారు. సోషల్ మీడియాలోని వ్యక్తుల ప్రొఫైల్ ఆధారంగా నేరుగా ఇంటర్వ్యూ లెటర్స్ పంపుతున్నాయని, దీన్ని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు ప్రొఫెషనల్స్ ప్రొఫైల్‌ను అప్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జగదీశ్వర్‌రెడ్డి, హెచ్‌వోడీ రామమోహన్, అధ్యాపకులు నరసింహస్వామి, మహమ్మద్‌గౌస్, విద్యార్థులు పాల్గొన్నారు.

అనుమతులు లేని ఫ్లెక్సీలు తొలగించాలి

ప్రొద్దుటూరు అర్బన్: మున్సిపాలిటీ అనుమతులు లేకుండా, చలానాలు కట్టకుండా రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారని, వాటిని తొలగించాలని కౌన్సిలర్లు తలారి పుల్లయ్య, మార్కాపురం బాబులు కమిషనర్ శేషన్నకు ఫిర్యాదు చేశారు. పట్టణంలో ఎక్కడ పడితే అక్కడ ఇష్టానుసారంగా ఫ్లెక్సీలు కట్టడం వలన ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందన్నారు. అనుమతులు లేకుండా ఫ్లెక్సీలు పెట్టినా టౌన్‌ప్లానింగ్ అధికారులు చోద్యం చూస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫ్లెక్సీలు తొలగించకుంటే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

హలో.. ఆంధ్రజ్యోతి (Hello Andhra Jyothi)

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి

కడప సిటీ	: 9985411176	వినాయకనగర్	: 9849744014	మారుతీనగర్	: 9849117632
సెవెన్‌రోడ్స్	: 9985921355	కడప అర్బన్	: 9052239140	స్పోర్ట్స్	: 9059064398
కోటిరెడ్డిసర్కిల్	: 9347422385	ఐటిఐసర్కిల్	: 8886959903	వైవీయూ	: 9492563188
కడప క్రైం	: 9885477301	రూరల్	: 8520888323	ప్రకాష్‌నగర్	: 9866445574
రిమ్స్	: 9160619141	ఎర్రముక్కపల్లె	: 7702707108	రవీంద్రనగర్	: 9949232217

మురుగు కాలువలు ఏర్పాటు చేస్తాం

కడప, అర్బన్ : బుడగ జంగం కాలనీలో బుధవారం కమిషనర్ ఆదేశాల మేరకు ఏఈ చెన్నకేశవరెడ్డి, డీఈ కరీముల్లా, ఏఈ ప్రభాకర్‌రెడ్డి పరిశీలించారు. అక్కడ మురుగు కాలువ లేని విషయాన్ని గ్రహించి వెంటనే అంచనాలు తయారు చేసి మురుగు కాలువలను ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు.

పోస్టల్ ఉద్యోగులు సమ్మె

కడప, వినాయకనగర్ : అపరిష్కృతంగా పోస్టల్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధశారం హెడ్ పోస్టుఆఫీసు ఎదుట ఉద్యోగులు సమ్మెబాట చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎఫ్‌పీఈ కడప డివిజన్ శాఖ నాయకుడు మునాఫ్, రెడ్డయ్య, సుబ్బారెడ్డి, భానుక్రిష్ణ, పుష్పలత రెడ్డి, సుమతి, క్రిష్ణవేణి, రాధ పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ రుణాలకు 70 శాతం హాజరు

కడప, ఎర్రముక్కపల్లె : కడప నగర పాలక సంస్థ పరిధిలో ఎస్సీ, ఎస్టీ రుణాలకు సంబంధించి 70 శాతం మంది సర్టిఫికెట్లు వెరిఫికేషన్‌కు హాజరయ్యారు. కడప కార్పొరేషన్‌లో ఎస్సీ, ఎస్టీ రుణాలకు సంబంధించి బుధవారం సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జి.నాగరాజు, కె.సురేష్ బాబు, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

మట్టి గణపతులు ఉచిత పంపిణీ

కడప, రవీంద్రనగర్ : కడప శంకరాపురం మిస్టర్ వీ విద్యాలయంలో గురువారం ఉదయం 10 గంటలకు 1000 మట్టి గణపతులను పంపిణీ చేస్తున్నట్లు మిస్టర్ వి విద్యా సంస్థల అధినేత భాస్కర్ వర్మ తెలిపారు.

'చంద్రమౌళీ'నగర్‌కు నిధులు లేవా ?



● మూడేళ్లుగా మురికికూపంలో...

● అధికారులకు పట్టని ప్రజల సమస్యలు

కడప, ప్రకాష్‌నగర్ : ఏమయ్యా మా సమస్యలు ఎవరికీ పట్టవా ఇంకెన్నాళ్లు తాము మురికి కూపంలో నివాసముండాలి, ఎటుచూసినా దుర్గంధం వెదజల్లుతోంది. మట్టిరోడ్లు పాచిపట్టి పీడిస్తోంది. నడిచివెళ్లేవారు కిందపడి కాళ్లు విరిగినా మీరు పట్టించుకోరా, ఈ మురికి కూపం నుంచి విముక్తి కలిగించాలని ఆరు సార్లు కలెక్టర్‌కు, 12సార్లు కమిషనర్‌కు ఫిర్యాదు చేసినా ఎవరూపట్టించుకోవడం లేదు. మేము పన్నులు కట్టలేదా అన్ని ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలు వేస్తున్నారు. మేమేం పాపం చేశామని నగరంలోని ప్రకాష్‌నగర్ పక్కనే వున్న చంద్రమౌళీనగర్ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్ కార్యాలయ సమీపంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వెనుక వైపు వున్న చంద్రమౌళీ నగర్‌లో రోడ్లు లేక ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. రోడ్లు, డ్రైనేజీలు లేకపోవడంతో వర్షపునీరు, డ్రైనేజీల నీరు రోడ్డుపైనే చేరి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆ ప్రాంతం లోతట్టుకావడంతో నీళ్లు అక్కడ నిల్వ చేరుతుంది. దీంతో దోమలు వృద్ధి చెంది ప్రజలు విషజ్వరాల బారినపడి ప్రైవేటు వైద్యశాలలకు వేలకు వేలు ఖర్చుచేస్తున్నారు. మూడేళ్లుగా డ్రైనేజీలు వేయాలని ఆ కాలనీ వాసులు అనేక సార్లు జిల్లా,నగరపాలక అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం మాత్రం శూన్యం. ఇంతవరకు ఏ అధికారి కూడా మా కాలనీ సమస్య ఎవరూ పట్టించుకోవడం లేదని ఆ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ కట్టడంతో వర్షపునీరు డ్రైనేజీ నీరు కుంటను తలపించేలా నిల్వ వుంది. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలు నిర్మించినా ఏమాత్రం పనిచేయడం లేదని ప్రజలు వాపోతున్నారు. గ్రామాల సమస్యలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తే సంబంధిత శాఖాధికారులు ఫిర్యాదుపై సమస్యలను పరిశీలించారు. చంద్రమౌళీ నగర్‌లో ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు గాను పరిశీలించేందుకు ఏ అధికారీ రావడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పాలనాధికారి చంద్రమౌళీనగర్ సమస్యలు పరిష్కరించాలని ఆ కాలనీవాసులు కోరుతున్నారు.

తిరిగి తిరిగి అలసిపోయాం...



మా కాలనీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయానికి ఆరుసార్లు, నగరపాలక కార్యాలయానికి 12సార్లు వెళ్లి ఫిర్యాదు చేశాం. ఎలాంటి లాభం లేదు.తాము ఇచ్చిన ఫిర్యాదులు అధికం కావడంతో నగరపాలక కమిషర్ జూన్ నెలలో మా కాలనీకి మరమ్మతులు చేసేందుకు నగరపాలక నిధులు లేవని నాకు ఒక లెటర్ ఇచ్చారు. నిధులు వచ్చినప్పుడు మీ సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. ఇక తాము ఎవరికి చెప్పుకోవాలి.

● పాండురంగాచారి, చంద్రమౌళీనగర్

వర్షం వస్తే ఇళ్లలోకి వర్షపునీరు...



కొద్దిపాటి వర్షం వచ్చినా ఇళ్లలోకి వర్షపునీరు చేరుతుంది. లోతట్టు ప్రాంతం కావడంతో వర్షపునీరు మా ఇళ్ల మధ్యలోకి చేరుతుంది. నీరు నిల్వ వుండడంతో దోమలు అధికంగా వున్నాయి. జ్వరాలు అధికంగా వస్తున్నాయి. మా వీధిలో రోడ్లు వేయించి డ్రైనేజీలు నిర్మించాలి.

● రాములమ్మ, చంద్రమౌళీనగర్

స్టైఫండ్ సమస్యల పరిష్కారానికి
జూడాలు ఆందోళన బాట

కడప, ఐటీఐసర్కిల్ : తమకు అందాల్సిన స్టైఫండ్, విధుల్లో ఎదురవుతున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ రిమ్స్‌లో పనిచేస్తున్న జూడాలు బుధవారం ఆందోళనబాట పట్టారు. విధులను బహిష్కరించి ఐపీ ఎదుట నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ మూడునెలలుగా తమకు స్టైఫండ్ అందకపోవడంతో పాటు విధుల నిర్వహణలో పలు సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ఈ విషయాలను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం లభించకపోవడంతో విధులను బహిష్కరించి ఆందోళన పట్టాల్సిన అవసరం వచ్చిందన్నారు. అనంతరం రిమ్స్ డైరెక్టర్ శశిధర్‌రెడ్డికి వినతిపత్రం అందించారు.

త్వరలో స్టైఫండ్...

జూడాలకు రావాల్సిన మూడునెలల స్టైఫండ్ విషయానికి సంబంధించి ట్రెజరీకి పంపడం జరిగిందని త్వరలోఅందజేస్తామని సూపరింటెండెంట్ గిరిధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 1వ తేదీన ట్రెజరీకి పంపడం జరిగిందని ఈ విషయంపై ట్రెజరీ అధికారులు స్పందించి బ్యాంకు అధికారులకు పంపడం జరిగిందన్నారు.



రిమ్స్ డైరెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న జూడాలు

మట్కాపై
వ్యాసరచన పోటీలు



పరీక్షలను పర్యవేక్షిస్తున్న కడప డీఎస్పీ

కడప, క్రైం : మట్కా నిర్మూలనకు ఎస్పీ అట్టాబాబూజీ చేపట్టిన పరివర్తన కార్యక్రమంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. కడప డీఎస్పీ షేక్ మాసూమ్‌బాష పర్యవేక్షణలో ఒన్‌టౌన్ సీఐ సత్యనారాయణ, ఎస్‌ఐలు హుస్సేన్, రాజరాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం కడప కోటిరెడ్డి మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు మట్కా నిర్మూలనపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ మట్కా వల్ల బాగుండే సంసారాలు నాశనం అవుతున్నాయన్నారు. వ్యాసరచన పోటీల్లో విజేతలైన వారికి ఎస్పీ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేస్తామన్నారు.

పుస్తక పఠనం ద్వారా మేధోశక్తి అధికం

కడప, ఎర్రముక్కపల్లె : విద్యార్థులు పుస్తక పఠనం ద్వారా వారి మేధోశక్తి పెరిగే అవకాశముందని సెయింట్‌జోసెఫ్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ బాలస్వామిరెడ్డి, ప్రిన్సిపాల్ రజనీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. కడప మరియాపురం సెయింట్ జూనియర్ కళాశాలలో బుధవారం వ్యక్తిత్వ వికాసంపై అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. అనంతరం ఎడ్యుకేషనల్ సైకాలజిస్టు రంగిశెట్టి కీర్తికుమార్ విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఉక్కు పరిశ్రమ స్థాపన జిల్లా ప్రజల హక్కు

కడప, రవీంద్రనగర్ : ఉక్కు పరిశ్రమ స్థాపన జిల్లా ప్రజల హక్కు అని బాలాజీ ఐటీ మేనేజ్‌మెంట్ విద్యాసంస్థల అధినేత లేవాకు సతీష్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. ఆర్‌సీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉక్కు పరిశ్రమ కోసం నిరసన దీక్ష బుధవారం 48వ రోజున బాలాజీ ఐటీ కళాశాలకు సంబంధించిన విద్యార్థులు ర్యాలీగా వచ్చి దీక్షలో పాల్గొన్నవారికి పూలమాలలు వేసి మాట్లాడుతూ తమ పరిధిలో మూడు గ్రామాలు, మండలాలు బాధ్యత తీసుకొని అక్కడ ప్రజలను చైతన్యం చేస్తాం. ఈ ఉక్కు ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొనేట్లు ఆ మండలాలు బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ దీక్షలో ఆర్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు ఆధ్వర్యంలో 40 మంది విద్యార్థులు కూర్చున్నారు.



దీక్షలు చేస్తున్న దృశ్యం

సమయపాలన పాటించాలి

చిన్నమండెం: ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఎంఈఓ శివనాయక్ పేర్కొన్నారు. మండలంలోని కలిబండ కోలవాండ్ల పల్లె ప్రాథమిక పాఠశాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను, హాజరు పట్టికలను పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. మధ్యాహ్నభోజనం పెనూ ప్రకారం పెడుతున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతి ముద్దుబిడ్డ టంగుటూరి ప్రకాశం


టంగుటూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధికారులు

లక్కిరెడ్డిపల్లె: ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జాతి ముద్దు బిడ్డ అని ఎంపీడీవో చక్రేనాయక్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎంఆర్‌సీ కార్యాలయంలో టంగుటూరి జయంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్రాసు నుంచి కర్నూలుకు రాజధానిని తెప్పించి ఆంధ్రరాష్ట్ర ప్రజలకు ఎన్నో సేవలందించారని కొనియాడారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ ప్రతాప్‌రెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులు, సూపరింటెండెంట్ హైదర్‌వలి, మాజీ ఎంఆర్‌పీ తిరుపతి, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

రామాపురంలో...

రామాపురం: స్థానిక తహసీల్దార్ కార్యాలయంతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో బుధవారం ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ దేవలానాయక్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో టంగుటూరి ప్రకాశం ఎంతో ధైర్య సాహసాలు ప్రదర్శించారన్నారు. ప్రతి విద్యార్థి ఆంధ్రకేసరిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో అబ్దుల్‌రహీం, రెవెన్యూ, ఎంపీడీవో సిబ్బంది పాల్గొన్నారు.


రామాపురంలో ప్రకాశం పంతులు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

గణేష్ విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి

రామాపురం: వినాయక చవితి సందర్భంగా గ్రామాల్లో గణేష్ విగ్రహాల ఏర్పాటుకు సంబంధించిన నిర్వాహకులు పోలీసుల నుంచి తప్పకుండా అనుమతి తీసుకోవాలని ఏఎస్‌ఐ వెంకటయ్య అన్నారు. బుధవారం పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వీలైనంతవరకు వాతావరణ కాలుష్యాన్ని దృష్టిలో పెట్టుకుని మట్టి గణపతి ప్రతిమలను కొనుగోలు చేయాలన్నారు. గణేష్ నిమజ్జనాల తేదీలకు పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. గణేష్ ఊరేగింపు సందర్భంగా బ్యాండు మేళాలు పెట్టేవారు పోలీసులు అనుమతి తీసుకోవాలని ఆయన తెలిపారు.

కేజీబీవీ పాఠశాలకు రోడ్డు సౌకర్యం కల్పిస్తాం...

లక్కిరెడ్డిపల్లె: లక్కిరెడ్డిపల్లెలోని కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలకు మధ్యలో ఆగిపోయిన రోడ్డును మళ్లీ ఉపాధి పనులతో పూర్తి చేస్తామని ఎంపీడీవో రవికుమార్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన కస్తూరిబా పాఠశాల రోడ్డును పరిశీలించారు. లక్కిరెడ్డిపల్లెకు రెండు కిలోమీటర్ల దూరంలో ఐదు సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన ఈ పాఠశాలకు సరైన దారి లేక కంపచెట్ల మధ్య పాఠశాలకు వెళ్లాల్సి వస్తోందని, పాఠశాలకు రావాలంటే బిక్కుబిక్కుమంటూ భయంతో వస్తున్నామని ఎస్‌వో విమల ఆయన దృష్టికి తీసుకొచ్చారు. గతంలో ఉపాధి ద్వారా కొంత వరకు రోడ్డును తయారు చేసి వదిలేశారని, ఈ రోడ్డును పూర్తి చేస్తే ఆర్‌వో రోడ్డు నుంచి పాఠశాలకు సరాసరి రావచ్చునని ఆమె తెలిపారు. స్పందించిన ఎంపీడీవో పాఠశాలకు తొందరలో రోడ్డును ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంఈవో చక్రేనాయక్, సూపరింటెండెంట్ హైదర్‌వలి పాల్గొన్నారు.

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధిద్దాం - ఎంపీడీవో

లక్కిరెడ్డిపల్లె: సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధిద్దామని ఎంపీడీవో రవికుమార్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో సభాభవనంలో వీయంసీ ఆధ్వర్యంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై శ్రమశక్తి సంఘాలు, దళిత సంఘాలు, పౌరసంఘాలకు మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రాబోయే కాలంలో 2030 నాటికి కనీస లక్ష్యాన్నైనా చేరుకోవాలన్నారు. పేదరిక నిర్మూలన, ఆహార భద్రత, పౌష్టికాహారం, సుస్థిర వ్యవసాయం, సమాన విద్య, స్త్రీ, పురుషుల సమానత్వం, పారిశుధ్యం, పరిశుభ్రమైన నీరు, ఆర్థిక వనరులు, ఉపాధి కల్పన, మౌలిక వసతుల నిర్మాణం, వినియోగం గురించి ఆయన వివరించారు. కార్యక్రమంలో ఎంఈవో చక్రేనాయక్, ఏపీయం శ్రీనివాసులరెడ్డి, రీడ్స్ ఎన్జీవో కోఆర్డినేటర్ మధుకర్, సభ్యులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీడీవో రవి కుమార్‌రెడ్డి

పరిహారం అందిస్తేనే పనులు చేపట్టండి

గాలివీడు: తూముకుంట పంచాయతీలో ఏర్పాటు చేయనున్న సోలార్ విద్యుత్ పవర్ ప్లాంట్ వల్ల భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించిన తరువాతనే పనులు చేపట్టాలని ఆ గ్రామ రైతులు ఆర్డీవో చిన్నరాముడును కోరారు. గత కొంత కాలంగా సోలార్‌ప్లాంట్ నిర్వాహణ కోసం చదును చేస్తున్న యంత్రాలను ఆ గ్రామ రైతులు అడ్డుకుంటున్నారు. ఈ విషయంపై కడప ఆర్డీవో చిన్నరాముడు బుధవారం తూముకుంట గ్రామానికి చేరుకుని రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా భూ పరిహారం అందించడంలో అధికారులు జాప్యం చేస్తున్నారని, ఇంకా ఎన్ని రోజులు నిరీక్షించాలని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ త్వరలోనే రైతులందరికీ నష్టపరిహారం అందిస్తామని, సోలార్ పవర్ ప్లాంటు పనులకు అడ్డు పడరాదని కోరారు. యంత్రాలకు హాని కలిగిస్తే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని లక్కిరెడ్డిపల్లె సీఐ పుల్లయ్య తెలిపారు. సరైన ఆధారాలు లేనివి మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని, అన్ని ఆధారాలు ఉన్న వారికి వెంటనే నష్టపరిహారం అందిస్తామని ఆర్డీవో చిన్నరాముడు రైతులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ భవానీ, ఆర్‌ఐ వినీత్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ అనిత, మాజీ సర్పంచ్ భద్రప్పనాయుడు, రైతులు పాల్గొన్నారు.


తూముకుంట రైతులతో మాట్లాడుతున్న ఆర్డీవో చిన్నరాముడు

జాగ్రత్తగా నడపి ప్రమాదాలను నివారించాలి



బజాజ్ షోరూంలో సెల్ఫ్ సిస్టమ్ సీటీ-100 బైకును ప్రారంభిస్తున్న జగన్ మోహన్ రాజు

రాయచోటిటౌన్: వాహన చోదకులు వాహనాలను జాగ్రత్తగా నడిపి ప్రమాదాలను నివారించాలని టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చమర్తి జగన్‌మోహన్‌రాజు పేర్కొన్నారు. బుధవారం చిత్తూరు మార్గంలోని నీలఫర్ బజాజ్ షోరూంలో సీటీ-100 అల్లాయ్ ఎలక్ట్రిక్ స్టార్ట్ ఫీచర్‌తో సరికొత్తగా మార్కెట్‌లోకి వచ్చిన ద్విచక్రవాహనాన్ని ఆయన ప్రారంభించి కొనుగోలుదారుడికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీటీ-100 ద్విచక్రవాహనం అత్యంత ప్రజాదరణ పొందడమేకాకుండా అత్యధిక మైలేజీతో పాటు నాణ్యతగా తక్కువ ధరకు లభిస్తుందన్నారు. వాహనాలు కొనుగోలు చేసే వారు రికార్డులను సక్రమంగా ఉంచుకోవడంతో పాటు లైసెన్సు, హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలన్నారు. వాహనాన్ని వేగంగా కాకుండా రోడ్డు నిబంధనల ప్రకారం నడపాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి ముస్తాక్‌హుస్సేన్, నియోజకవర్గ కార్యదర్శి అంజద్‌అలీఖాన్, టీడీపీ నాయకుడు పాలకొండ్రాయుడు, షోరూం యజమాని అబ్దుల్‌కలాం పాల్గొన్నారు.

స్వచ్ఛ హస్తన్‌తోనే పారిశుధ్యం, పరిశుభ్రత సాధ్యం

● ఎంపీడీవో అబ్దుల్ రహీం

రామాపురం: స్వచ్ఛ హస్తన్‌తోనే పారిశుధ్యం, పరిశుభ్రత సాధ్యమవుతుందని ఎంపీడీవో అబ్దుల్ రహీం అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛధాన అమలు చేయడంలో భాగంగా పలు అంశాలపై రక్షిత మంచి నీటి సరఫరా, పారిశుధ్య మంత్రిత్వ శాఖ ఈ కార్యక్రమాలను అమలు చేయనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, స్వచ్ఛంద సేవా సంస్థలు ఇతరత్రా మేధావి వర్గాల నుంచి కొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. మరుగుదొడ్ల వినియోగంపై పరిశీలన, నడవడికలో మార్పునకు అవగాహన మరుగుదొడ్డు టెక్నాలజీతో సాధక బాధకాలు, పాఠశాలల్లో మరుగు రోడ్ల నిర్వహణపై పరిష్కారం, కంపోస్టు భూమిలో కలవడానికి సాంకేతిక మార్గాలు ఇటువంటి వాటిపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఇందుకు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు చొరవ చూపాలన్నారు.

ఆర్‌యంపీ, పీయంపీలకు ప్రభుత్వ గుర్తింపుపై హర్షం


మాట్లాడుతున్న రెడ్డయ్య

లక్కిరెడ్డిపల్లె: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సేవలందిస్తున్న ఆర్‌యంపీ, పీయంపీ డాక్టర్లను ప్రభుత్వం గుర్తించడం చాలా హర్షించదగ్గ విషయమని తెలుగునాడు పారామెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు రెడ్డయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన లక్కిరెడ్డిపల్లెలో మాట్లాడుతూ 45 సంవత్సరాలు ఆర్‌యంపీ డాక్టర్ల పోరాటానికి ప్రభుత్వం గుర్తించి ప్రభుత్వ గుర్తింపు నివ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాసులు, ఎమ్మెల్సీ జనార్దన్, స్వచ్ఛాంధ్ర ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ వెంకట్రావ్, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మధుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌యంపీ డాక్టర్లు షఫీనాయక్, క్రిష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆంధ్రకేసరి జయంతి వేడుకలు

రాయచోటిరూరల్: మాసాపేటలోని సుగవాసి రాజారాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను ప్రధానోపాధ్యాయుడు మడితాటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అలాగే స్థానిక విజ్‌డమ్ స్కూల్‌లో రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రకాశం పంతులు జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంచలంచల దేశభక్తి, నిస్వార్థ దేశసేవ ఆంధ్రకేశరి సొంతమన్నారు. విద్యార్థులు ప్రకాశం పంతులు ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మురళీకృష్ణ, ఆంజినేయులు, లక్ష్మీనారాయణ, నాగయ్య, నాగయ్య, వసుంధరాదేవి, ఊతన్న, వేణుగోపాల్‌రాజు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సుబ్రమణ్యం, రోటరీక్లబ్ అధ్యక్షుడు అస్రఫ్అలీ, విజ్‌డమ్ స్కూల్ కరస్పాండెంట్ ఆరీవుల్లా, రోటరీక్లబ్ జిల్లా అధికారులు డాక్టర్ రెడ్డెన్న, నాయుడు, షఫీ, షబ్బీర్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.


ప్రకాశం పంతులు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

'రాజు'లో ముందస్తు చవితి సంబరాలు

రాయచోటిటౌన్: పట్టణంలోని రాజు విద్యాసంస్థల్లో ఆ సంస్థల డైరెక్టర్ జగన్‌మోహన్‌రాజు ఆదేశానుసారం ముందస్తు వినాయక చవితి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుద్దలవాండ్లపల్లె మార్గంలో ఉన్న రాజు ఐబిటీ (శ్రీచక్రహైస్కూల్) పాఠశాలలో సీఈవో రమణయ్య ఆధ్వర్యంలో వినాయక ప్రతిమను ఏర్పాటు చేసి పూలు, పండ్లు, గరిక, కాయ కర్పూరాలతో ఘనంగా పూజలు నిర్వహించారు. విద్యార్థులకు వినాయక చవితి విశిష్టత గురించి వివరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జులు ఆరీవుల్లా, ఉమామహేశ్వరి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


రాజు ఐబిటీ స్కూల్‌లో ముందస్తు వినాయక చవితి వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

అర్హులైన పేదలకు ఇండ్లస్థలాలు ఇవ్వాలి

పోరుమామిళ్ల : అర్హులైన పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని రాయలసీమ కమ్యూనిస్టుపార్టీ మండల కార్యదర్శి మొగల్ చిన్న రంతుల్లా విజ్ఞప్తి చేశారు. బుధవారం తహసీల్దార్ తహసీల్దార్ శేషారాంసింగ్‌ను కలసి ఆయన వినతిపత్రంను అందించారు. కొంతమంది ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామని వేలకు వేలు డబ్బులు వసూలు చేస్తున్నారనే విషయం తహసీల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు మహమ్మద్ ఖాసీం, అధ్యక్షులు రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.


పడకేసిన పారిశుధ్యం.... పందుల స్వైరవిహారం

పోరుమామిళ్ల : స్థానిక పంచాయతీలో కొన్ని వీధుల్లో పారిశుధ్యం అధ్వానంగా ఉంది. మరోవైపు పందుల స్వైరవిహారంతో పరిసరాలన్నీ అపరిశుభ్రమవుతున్నాయి. గత నెలలో పందులను ఊరికి దూరంగా తరలించేలా చర్యలు చేపట్టినా, మళ్లీ అవి వీధుల్లో తిరుగుతుండటంతో ఆ పరిసరాలన్నీ అపరిశుభ్రమవుతున్నాయి. పోరుమామిళ్ల పంచాయతీలోని ఉద్దికట్టవీధిలో, శివాలయం సమీపంలో చెత్తకుప్పలు అలాగే ఉన్నాయి. సామూహిక మరుగుదొడ్డి ప్రాంతంలో పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంతో దోమలు ఎక్కువయ్యాయి. ఆవైపు వెళ్లాలన్నా దుర్గంధం వెదజల్లడంతో ఆ వీధిన వెళ్లాలంటేనే ప్రజలు జంకుతున్నారు. అలాగే స్టార్‌హైస్కూలు సమీపంలో మురుగునీరు కూడా నిల్వ ఉండటంతో దోమలు అధికమయ్యాయి. గతంలో బెస్తవీధిలో కొందరికి జ్వరాలు కూడా సోకాయి. బెస్తవీధిలోని మసీదు సమీపంలో చెత్తా చెదారాలు నిల్వ ఉండటంతో పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. 13వ వార్డులోని కొత్తవీధిలో కొందరు రోడ్లపైనే చెత్తా చెదారాలు వేయడంతో పందులు గుంపులు గుంపులుగా చేరి ఆ పరిసరాలను కలుషితం చేస్తున్నాయి. ఆదారివెంట ఎవరు వెళ్లాలన్నా ముక్కుమూసుకొని వెళ్లాల్సిందే. ప్రధానవీధుల్లో పందులు గుంపులు గుంపులుగా తిరుగాడుతున్నాయి. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి రోడ్లపైన ఉన్న చెత్తలను తొలగించి పందులను ఊరికి దూరంగా తరలించేలా చర్యలు తీసుకోవాలి.


ఉద్దికట్టవీధిలో అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలు...పందుల స్వైరవిహారం


శివాలయం సమీపంలో పూడుకుపోయిన మురుగునీటి కాలువ

దుర్గందం భరించలేకున్నాం



రోడ్లపైనే చెత్తా, చెదారాలు వేయడంతో పందులు తిరుగాడుతున్నాయి. ఆ ప్రదేశం నుంచి వచ్చే దుర్గంధాన్ని భరించలేకున్నాం. పందులు ఊరికి దూరంగా తిరిగేలా చర్యలు తీసుకోవాలి.

-కొండయ్య, కొత్తవీధి, పోరుమామిళ్ల.

పందులను ఊరికి దూరంగా ఉంచాలి



ఇటీవల పోరుమామిళ్లలో పందుల బెడద ఎక్కువ అయింది. నివాసాల దగ్గర పందులు తిరుగాడటంతో జ్వరాలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. పంచాయతీ వారు చెత్తను తరలించేందుకు రిక్షాలను ఏర్పాటు చేసినా కొందరు దానిని ఉపయోగించకపోవడంతో రోడ్లపైనే చెత్తను పడేస్తున్నారు. అలా వేయకుండా పంచాయతీ అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలి.

-కళ్యాణ్, కొత్తవీధి, పోరుమామిళ్ల.

పందులను తరలించేందుకు చర్యలు తీసుకుంటాం



పోరుమామిళ్ల పంచాయితీలో పందులను ఊరికి దూరంగా తరలించేందుకు చర్యలు తీసుకుంటాము, వీధుల్లో చెత్తా, చెదారాలను తొలగించేందుకు ట్రాక్టర్‌ను ఏర్పాటు చేశాము, కొన్ని వీధుల్లో తోపుడు రిక్షాలను కూడా ఏర్పాటు చేశాము, ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలి.

-లక్ష్మీనరసింహులు, పంచాయితీ కార్యదర్శి, పోరుమామిళ్ల.

ప్రశాంతవాతావరణంలో పండుగ జరుపుకోవాలి

గోపవరం : వినాయక చవితి పర్వదినాన్ని పల్లెల్లో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తహసీల్దార్ నరసింహులు పేర్కొన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో వినాయక చవితి పర్వదిన నిర్వహణపై శాంతికమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ గ్రామాన గణేష్ ప్రతిమలను ఏర్పాటు చేసి ఘనంగా ఉత్సవాలు చేస్తుంటారని, అయితే ఉత్సవాలు చేసే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా అధికారుల అనుమతులు తీసుకోవాలన్నారు. నిమజ్జనానికి నీటి సమస్య ఎక్కువగా ఉన్న కారణంగా, ఎక్కువ విగ్రహాలను ఏర్పాటు చేసి ఇబ్బందులు పడే కంటే గ్రామానికి ఒక్క విగ్రహాన్ని ఏర్పాటు చేసుకొని గ్రామస్థులంతా సమైక్యంగా ఉత్సవాలు చేసుకుంటే బాగుంటుందన్నారు. ట్రాన్స్‌కో ఏఈ జయచంద్ర మాట్లాడుతూ ఉత్సవాల నిర్వహణలో విద్యుత్తు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయని, దీనిని దృష్టిలో ఉంచుకొని నిర్వాహకులు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. ఏర్పాట్లకు విద్యుత్తు కనెక్షన్ తీసుకోవాలంటే అనుమతి తప్పనిసరి అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ దస్తగిరి, వార్డు కౌన్సిలర్ సుబ్బరాయుడు, హెడ్‌కానిస్టేబుల్ చెంచురామయ్య, సురేష్, వీఆర్వోలు జగదీశ్వరరెడ్డి, నరసింహులు పాల్గొన్నారు.


శాంతి సమావేశం నిర్వహిస్తున్న తహసీల్దార్ నరసింహులు

టంగుటూరి ప్రకాశం పంతులుకు ఘన నివాళి

పోరుమామిళ్ల : ఆంధ్రకేశరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు స్థానిక వెంగమాంబ ఉన్నత పాఠశాలలో బుధవారం పాఠశాల డైరెక్టర్ పుల్లప్పనాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పుల్లప్పనాయుడు ప్రకాశంపంతులు గురించి విద్యార్థులకు వివరించారు. స్వాతంత్ర్య సంగ్రామంలో బ్రిటీష్ వారిని ఎదిరించి పోరాడారని, సైమన్ గోబ్యాక్ అని నినదించడమేగాక, బ్రిటీష్‌వారి తుపాకీగుండ్లకు కూడా భయపడకుండా ఎదురొడ్డి నిలబడ్డ గొప్ప వ్యక్తి అన్నారు. అందుకే ఆయనకు ఆంధ్రకేశరి అని బిరుదు ఇచ్చారని, ఆయన పేరుతో ఒంగోలు జిల్లాకు ప్రకాశం జిల్లా అని పేరుపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటర్ నాగలింగేశ్వరరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు సౌజన్య, తదితరులు పాల్గొన్నారు. అలాగే జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక పెన్షనర్స్ అసోషియేషన్ రామచంద్ర రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో టంగుటూరి ప్రకాశం పంతులు 146వ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో ఏవీవీ అధ్యక్షుడు జమ్ములుభాష, ఉపాధ్యక్షుడు మస్తాన్, పెన్షనర్స్ అసోషియేషన్ కార్యదర్శి ఎస్‌ఎస్ వల్లి, గౌరవాధ్యక్షుడు పెంచల్‌రెడ్డి, అవదానం, సుబ్రహ్మణ్యం, అబ్దుల్‌ఖాదర్, తదితరులు పాల్గొని ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.


ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పిస్తున్న పుల్లప్పనాయుడు, తదితరులు

తడి పొడి వ్యర్ధపదార్ధాలపై అవగాహన


మాట్లాడుతున్న సర్పంచ్ హబీబున్నీసా

పోరుమామిళ్ల : తడి, పొడి వ్యర్థ పదార్థాల ద్వారా వర్మీకంపోస్టు మొదలైనవి తయారు చేసుకోవచ్చని సర్పంచ్ హబీబున్నీసా, ఈఓపీఆర్డీ ముజరఫర్ రహీం, పంచాయతీ కార్యదర్శి దూదేకుల లక్ష్మీనరసింహులు అన్నారు. బుధవారం సర్పంచ్ హబీబున్నీసా అధ్యక్షతన ఓఎల్‌ఎఫ్, హోలీ రోసరి స్కూళ్లలో వార్డుమెంబర్లకు, ఎంపీటీసీలకు, విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తడి, పొడి పదార్థాలను వేరుచేసి, ఉపయోగకరంగా ఉపయోగించుకోవచ్చన్నారు. పచ్చిపేడ ద్వారా వర్మీ కంపోస్టు తయారు చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాళ్లపల్లె నరసింహులు, ఎంపీటీసీ శెట్యం ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం

గోపవరం : ఇటీవల జరిగిన బదిలీలో మం డలంలోని చెన్నవరం ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయురాలు సునీత ఇదే మండలంలోని గోపవరం కాలనీ-1కు బదిలీ అయ్యారు. ఈసందర్భంగా బుధవారం చెన్నవరం ప్రాథమిక పాఠశాలలో సునీతకు ఘనసన్మానం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంప్లెక్స్ చైర్మన్, రాచాయిపేట హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణశర్మ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బదిలీలు సర్వసాధారణమైనప్పటికీ, విద్యార్థులను భావిభార త పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రధానంగా ఉపాధ్యాయులపైనే ఉంటుందన్నారు. ఏపాఠశాలలో పనిచేసినా ఆపాఠశాల, విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషిచేసి అందరి మన్ననలు పొందాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, యశోధమ్మ, అంగన్వాడీ టీచర్ గౌరి, ఓబులేసు, విద్యార్థులు పలువురు తల్లిదండ్రులు పాల్గొన్నారు.


సునీతను ఘనంగా సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

60 మందికి కంటి పరీక్షలు


కంటి పరీక్షలు చేస్తున్న ఎయిమ్స్ వైద్యబృందం

కాశినాయన : జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమం కింద మండలంలోని మూలపల్లె లో బుధవారం డిల్లీఎయిమ్స్ కంటి వైద్య నిపుణులు డాక్టర్ ప్రసన్న ఆధ్వర్యంలో 60మందికి పరీక్షలు నిర్వహించినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ వెంకటసుబ్బయ్య తెలిపారు. ఇందులో భాగంగా ఇంటింటికి తిరిగి 50 సంవత్సరాలు పైబడిన వారందరికీ షుగర్ వ్యాధి పరీక్షలు కూడా నిర్వహించారన్నారు. ఈ సందర్భంగా 12మందికి శుక్లాలు ముదిరి ఉన్నట్లు గుర్తించి ఆపరేషన్ కోసం కడప రిమ్స్‌కు సిఫారస్సు చేశారన్నారు. కార్యక్రమంలో ఎయిమ్స్ వైద్యబృందంతోపాటు స్థానిక ఏఎన్ఎం దేవిరాణి, ఇతర వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

బుడగ జంగాలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

పోరుమామిళ్ల : పట్టణంలో ఆర్‌అండ్‌బీ బంగ్లా రోడ్డు సమీపంలో నివాసం ఉంటున్న బుడగజంగాల కుటుంబాలకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని తహసీల్దార్ శేషారాంసింగ్‌కు వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షుడు వీరయ్య వినతి పత్రం అందించారు. 20సంవత్సరాల నుంచి బుడగజంగాల వారు ఆ ప్రాంతంలో గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నారని, రేషన్, ఆధార్, ఓటరు కార్డులు ఉన్నా ఇంటి పట్టాలు ఇవ్వలేదని, వెంటనే వారికి ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలన్నారు.

రోగులకు అందుబాటులో ఆక్సిజన్ సిలిండర్లు

● జిల్లా ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీప్రసాద్



జిల్లా ఆస్పత్రిలో సిద్ధంగా ఉన్న సిరంజీల స్టాక్

ప్రొద్దుటూరు క్రైం: ప్రొద్దుటూరు జిల్లా ఆస్పత్రిలో రోగులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆక్సిజన్ సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని, అదే విధంగా అన్ని రకాల మందులు, సిరంజీలు అందుబాటులో ఉంచామని ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీప్రసాద్ చెప్పారు. ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ జిల్లా ఆస్పత్రిలో అత్యవసర విభాగం, చిన్నపిల్లల వార్డు, నవజాత శిశు కేంద్రం, ఆపరేషన్ థియేటర్, సర్జికల్ వార్డు తదితర విభాగాల్లో ఆక్సిజన్ సిలిండర్లు వినియోగిస్తామని, ఇక్కడ ఆక్సిజన్ సిలిండర్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇవే కాక అదనంగా మరో 7 ఆక్సిజన్ సిలిండర్లు ఉన్నాయని, కొన్ని ఆక్సిజన్ రిఫిల్‌లు కూడా రెడీగా ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా ఆక్సిజన్ సిలిండర్ల సరఫరాలో జిల్లా ఆస్పత్రికి ఎలాంటి ఇబ్బంది లేదని, కాంట్రాక్టర్‌కు ఈ ఏడాది మార్చి వరకు డబ్బులు పూర్తిగా చెల్లించి ఉన్నామని తెలిపారు. మిగిలిన నెలలకు కూడా బడ్జెట్ రాగానే చెల్లించడం జరుగుతుందన్నారు. జిల్లా ఆస్పత్రికి నెలకు 120 నుంచి 140 ఆక్సిజన్ సిలిండర్ల వాడకం ఉంటుందన్నారు. ఇక రోగులకు అందించే మందుల విషయంలోనూ ఎలాంటి కొరత లేదని, అన్ని రకాల మందులు ఉన్నాయని, కుక్క కాటు, పాము కాటుకు కూడా మందు ఉందన్నారు. సిరంజీల కొరత కూడా లేదన్నారు.

విద్యార్థులు సేవా దృక్పథం అలవర్చుకోవాలి



శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న స్టెప్ సీఈవో మమత

ప్రొద్దుటూరు టౌన్: విద్యార్థులు చదువుతో పాటు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని స్టెప్ సీఈవో మమత పేర్కొన్నారు. ఎస్‌సీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాలు జరుగుతున్నాయి. రెండవ రోజు ఫస్ట్ ఎయిడ్‌పై శిక్షణ ఇచ్చారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు సోషల్ సర్వీస్‌పై అవగాహన కలిగి ఉండాలని, సమాజ సేవ చేయాలని పేర్కొన్నారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ శివరాం ఫస్ట్ ఎయిడ్‌పై శిక్షణ ఇచ్చారు. పాముకాటు, కుక్కకాటు, హార్ట్‌ఎటాక్, కాలిన గాయాలకు ఏ విధమైన ప్రథమ చికిత్స చేయాలో వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.సుబ్బిరెడ్డి, కోఆర్డినేటర్ శివరామిరెడ్డి, ఎన్‌సీసీ ఆఫీసర్ మల్లికార్జునరాజు, అధ్యాపకులు పాల్గొన్నారు.

చెన్నమరాజుపల్లె స్కీం వ్యయభారం వల్లే మార్చాం

● ఎస్ఈ చర్చలు సఫలం
● విరమించిన నిరవధిక దీక్షలు

ప్రొద్దుటూరు అర్బన్: చెన్నమరాజుపల్లె వద్ద కుందూ నది నుంచి లిఫ్టు పద్ధతిలో పైపులైను ద్వారా నీటిని తీసుకురావడం ఎంతో వ్యయభారం కావడంవల్ల ఆ స్కీంను మైలవరం నుంచి తీసుకువచ్చామన్న విధంగా మార్చామని పబ్లిక్ హెల్త్ ఎస్ఈ శ్రీనాథరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం మున్సిపల్ కార్యాలయం వద్ద మూడు రోజులుగా నిరవధిక దీక్షలు చేపట్టిన కొవ్వూరు బాలచంద్రారెడ్డితో ఎస్ఈ శ్రీనాథ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, కమిషనర్ శేషన్నలు చర్చలు జరిపారు. ఈ చర్చల్లో బాలచంద్రారెడ్డి మాట్లాడుతూ చెన్నమరాజుపల్లె నుంచి తక్కువ వ్యయంతో పైపులైను ద్వారా నీళ్లను తీసుకురావచ్చన్నారు. ఎస్ఈ శ్రీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ కుందూలో ప్రవాహం తగ్గిందని, అవసరమైన నీళ్ల పంపింగ్ చేసుకున్నాక స్టోరేజీ ఉండాలన్నారు. ఒక లీటరుకు 15 పైసల నుంచి 25 పైసల వరకు ఖర్చు వస్తుందన్నారు. మూడు పంపింగ్ కేంద్రాలతో లిఫ్టులో సరఫరా చేస్తే 800 కిలోవాట్స్ విద్యుత్తు ఖర్చు అవుతుందన్నారు. అంతేకాక కుందూ నంది ప్రొద్దుటూరు పట్టణం కంటే తక్కువ ఎత్తులో ఉందని, పంపింగ్ సమస్య వస్తుందన్నారు. ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని ఎస్ఈ తెలపడంతో చర్చలు సఫలమయ్యాయి. బాలచంద్రారెడ్డి దీక్షలను విరమించారు. కార్యక్రమంలో కొవ్వూరు రమేష్‌రెడ్డి, ప్రజాచైతన్య సమాఖ్య నేతలు సందు శివనారాయణ, ఆనంద్, కృష్ణయ్యయాదవ్, పగిడాల దస్తగిరి, పుత్తా లక్ష్మిరెడ్డి, రాఘవేంద్రారెడ్డి జింకా మార్కండేయులు పాల్గొన్నారు.


బాలచంద్రారెడ్డితో చర్చిస్తున్న ఎస్ఈ శ్రీనాథరెడ్డి

దివ్యాంగులకు రాయితీ పాస్‌లు మంజూరు


దివ్యాంగులకు రాయితీ పాస్‌లు అందజేస్తున్న ఆర్టీసీ డీఎం హరి

ప్రొద్దుటూరు కల్చరల్: రోటరీ క్లబ్ వద్ద ఉన్న పీఎంఆర్‌ఈవై శిక్షణ కేంద్రంలో ఉన్న దివ్యాంగులకు ఆర్టీసీ డీఎం హరి రాయితీ పాస్‌లు అందజేశారు. బుధవారం 20 మందికి పాస్‌లు అందజేసి అనంతరం ఆయన మాట్లాడుతూ దివ్యాంగులందరూ రాయితీ పాస్‌లు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం నాయకులు షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల సొంత భవనాల నిర్మాణానికి

రూ.2.50 కోట్లు మంజూరు

● జిల్లా గ్రంథాలయ కార్యదర్శి శ్రీనివాసులరెడ్డి

ప్రొద్దుటూరు కల్చరల్: జిల్లాలోని 19 శాఖా గ్రంథాలయాలకు రూ.2.50 కోట్లతో సొంత భవనాలు నిర్మిస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ కార్యదర్శి శ్రీనివాసులరెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం హోమస్‌పేటలోని శాఖ గ్రంథాలయంలో రికార్డులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా 'ఆంధ్రజ్యోతి'తో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బొజ్జవారిపల్లె, కన్నెలూరు, ఓబుళవారిపల్లెతో పాటు మరో రెండు గ్రంథాలయాల నూతన భవనాల నిర్మాణాలకు రూ.50 లక్షలు మంజూరు చేశారు. రెండవ విడతలో పోరుమామిళ్ల, పెండ్లిమర్రి తదితర 15 గ్రంథాలయాల భవన నిర్మాణాలకు రూ.2 కోట్ల నిధులను రెండు రోజుల్లో ఇంజినీరింగ్ శాఖకు అప్పగించనున్నట్లు తెలిపారు. ఈ నిధులన్నీ జిల్లా గ్రంథాలయ శాఖవేనన్నారు. జిల్లాలో ఉన్న సెంట్రల్ లైబ్రరీలో మరమ్మతులతో పాటు ఇంటర్నెట్ వంటి సౌకర్యాల కోసం రూ.50 లక్షలు కేటాయించారన్నారు. జిల్లాలో గ్రంథాలయాలకు సొంత భవనాలు 7 మాత్రమే ఉన్నాయన్నారు.

మరికొన్ని గ్రంథాలయాలకు స్థలం కోసం చైర్మన్ కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సెంట్రల్ లైబ్రేరియన్ ప్రకాష్, స్థానిక లైబ్రేరియన్ అమీరుద్దీన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశం పంతులుకు నివాళి

రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి స్వర్గీయ టంగుటూరు ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేసి గ్రంథాలయ శాఖ కార్యదర్శి శ్రీనివాసులరెడ్డి నివాళులర్పించారు. వీరపునాయునిపల్లెలో 5 సెంట్ల స్థలంలో సొంత భవనాన్ని నిర్మించి ఇచ్చిన రిటైర్డు ఉద్యోగి సగిలి చెన్నారెడ్డి ఈ రోజు తమ సంస్థకు రిజిష్టర్ చేసి ఇచ్చారన్నారు.

మైలవరం ఉత్తర కాల్వ అభివృద్ధి నిధులు వృథా

జమ్మలమడుగు: నీటిపారుదల శాఖ అసంబద్ధ నిర్ణయాల వల్ల ఏటా మైలవరం ఉత్తర కాలువ అభివృద్ధికి కేటాయించిన నిధులు వృధా అవుతున్నాయి. మైలవరం జలాశయం ఉత్తర కాలువ కింద పది వేల ఎకరాల ఆయకట్టు ఉంది. (వాస్తవంగా అన్ని ఎకరాలకు నీరు పారడంలేదు). ఆయకట్టు చివరి భూములకు నీరు అందించాలనే ఉద్దేశ్యంతో ప్రతియేటా నీటిపారుదల శాఖ అధికారులు కాలువలోని పూడిక, జమ్మును తొలగిస్తున్నారు. తొలగించిన పూడికను ఆయకట్టు పొడవునా కాలువ అంచుల్లో పారవేస్తున్నారు. వర్షాకాలంలో కాలువ గట్టుపై వేసిన పూడిక తిరిగి కాలువల్లోకి చేరే ప్రమాదం ఉంది. కాలువ నుండి తీసిన పూడికను మరో ప్రాంతంలో డంపింగ్ చేయకపోవడం వలన ప్రతియేటా ప్రభుత్వం పూడిక తీతకు ఖర్చులు పెడుతుంది. తద్వారా ప్రజాధనం దుర్వినియోగం అవుతోంది. మైలవరం జలాశయపు ఉత్తర కాలువ కింద ఆరు ప్రధాన కాలువలు, రెండు డిస్ట్రిబ్యూటర్లు, 17 చిన్న చిన్న డైరెక్టు పైపులు ఉన్నాయి.


కాల్వ నుంచి పూడికతీసి గట్టుపై వేసిన దృశ్యం


ఉత్తర కాలువలో జమ్ము, పూడిక దృశ్యం

అంధకారంలో పాతబస్టాండు



అంధకారంలో ఉన్న ఆర్టీసీ బస్టాండు

కడప, మారుతీనగర్ : గ్రామీణ ప్రాంత ప్రయాణికులతో నిత్యం రద్దీగా ఉండే ఆర్టీసీ పాతబస్టాండు మూడు రోజులుగా రాత్రికాగానే అంధకారంలో ఉంది. దీంతో వివిధ ప్రాంతాలకు వెళ్ళే ప్రయాణికులు చీకట్లో ఇబ్బందులు పడుతున్నారు. ఏబస్సు ఎక్కడికి వెళుతుందో తెలియక వచ్చిన ప్రతి బస్సు వద్దకు ప్రయాణికులు పరిగెత్తుతూ అవస్థలు పడుతున్నారు. కొంత మంది వృద్ధులు, మహిళలు ఏ బస్సు ఎక్కితే ఇంటికెళతామో తెలియక ఇతరులను మరీ మరీ అడిగుతూ బతిమలాడుకునే పరిస్థితి నెలకొంది. ఇదిలావుండగా ఇతర ప్రాంతాలకు వెళ్ళే ప్రయాణికులు బస్టాండు వద్దకు ఆటోలలో వస్తుండడంతో ఓ వైపు బస్సులు, మరోవైపు ఆటోలతో చీకట్లో గందరగోళంగా మారింది. బస్సు, ఆటో, ద్విచక్రవాహనాల రూపంలో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో తెలియని పరిస్థితి. సందట్లో సడేమియా అన్నట్లుగా చీకటిని క్యాష్ చేసుకునేందుకు కొంత మంది దొంగలు బస్టాండు వద్ద వాలిపోతున్నారు. బస్సులెక్కే సమయంలో ప్రయాణికుల జేబుల నుంచి పర్సులను దొంగలించే వీలుంది.



చీకట్లో బస్సుల కోసం ప్రయాణికుల పాట్లు

బకాయి కట్టలేదని విద్యుత్ సరఫరా నిలిపివేత

పాత బస్టాండుకు వినియోగించే విద్యుత్ వాడకం బిల్లును సంబంధిత విద్యుత్‌శాఖకు బకాయిలు కట్టకపోవడంతో బస్టాండుకు విద్యుత్ సరఫరాను మూడు రోజుల క్రితమే నిలిపివేసినట్లు సమాచారం. దీంతో ఆర్టీసీ బస్టాండు అంధకారంలో మునిగింది.

ఆంధ్రకేసరి గొప్ప స్వాతంత్ర్యయోధుడు

కడప, అర్బన్ : టంగుటూరి ప్రకాశం పంతులు గొప్ప స్వాతంత్ర్యయోధుడని ఏపీఎస్‌పీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీరు శివప్రసాద్‌రెడ్డి అన్నారు. స్థానిక విద్యుత్ భవనంలో బుధవారం ఆంధ్రకేసరి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పడీసీఎల్ ఉద్యోగుల సిబ్బంది పాల్గొన్నారు.

ఆంధ్రకేసరి అడుగుజాడల్లో నడవాలి...

కడప, క్రైం : ప్రతి ఒక్కరూ ఆంధ్రకేసరి అడుగుజాడల్లో నడవాలని అడిషనల్ ఎస్పీ (పరిపాలన) ఎ.శ్రీనివాసరెడ్డి అన్నారు. టంగుటూరు ప్రకారం పంతులు జయంతి సందర్భంగా బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో టంగుటూరు ప్రకాశం చిత్రపటానికి ఏఎస్పీ పూల మాలలు వేసి ఘనంగా నివాళలు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ చంద్రశేఖర్, ఆర్ఎస్ఐ రాముడు, డీపీవో సిబ్బంది పాల్గొన్నారు.

మహనీయుడు టంగుటూరి...

కడప, మారుతీనగర్ : సమాజ సేవ కోసం సర్వం త్యాగం చేసిన మహనీయుడు ఆంధ్రకేసరి టంగుటూరు ప్రకాశం పంతులు అని జెమ్స్ జాతీయ ఉన్నత పాఠశాల సంచాలకుడు కె.మజహార్ అలీఖాన్ కొనియాడారు. టంగుటూరి ప్రకాశం జయంతి సందర్భంగా బుధవారం నాగరాజుపేటలోని ఆ పాఠశాలలో ప్రకాశం పంతులు చురుకైన భూమిక పోషించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని రమాదేవి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.





ఆంధ్రకేసరి ఘన నివాళలర్పిస్తున్న ఎస్ఈ శివప్రసాద్‌రెడ్డి తదితరులు, నివాళలర్పిస్తున్న ఏఎస్పీ శ్రీనివాసరెడ్డి

26న కేవీపీపీఎస్ ఆధ్వర్యంలో ధర్నా

కడప, ప్రకాష్‌నగర్ : మైదుకూరు డీఎస్పీ కార్యాలయం ఎదుట ఈ నెల 26న కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నామని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సునిల్ తెలిపారు. బుధవారం కెవిపీఎస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.కార్యక్రమంలో కెవిపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మరియమ్మ, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా, నా క్లైయింట్ M/S శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్, కడప బ్రాంచ్-I మేనేజర్ గారు ఇచ్చిన సూచనల మేరకు ఈ క్రింద కనబరచిన షెడ్యూల్ దాఖలా ఆస్తిని కడప టౌన్, మోచంపేట నివాసి సయ్యద్ హుస్సేన్ సాహెబ్ కుమారుడు సయ్యద్ ఖాదర్ మొహిద్దీన్ గారికి చెందినదనియూ సదరు ఆస్తిని రిజిష్టర్ తనఖా చేయించుకొని సదరు సయ్యద్ ఖాదర్ మొహిద్దీన్ గారికి ఋణము ఉంచుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించినటువంటి ఆక్షేపణలు, జప్తులు, క్లైయిమ్‌లు, తనఖాలు, అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నేటి నుండి 7 దినముల లోపల ఈ క్రింది చూపిన చిరునామాకు రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చిన అభ్యంతరములను నా కక్షిదారుడు బాధ్యులు కారు.

షెడ్యూల్

కడప డి. కడప సబ్.డి. కడప మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన నాగరాజుపల్లె గ్రామ పొలంలోని సర్వేనెం. 310/1 నందు గల 10 సెంట్ల స్థలం ఇందుకు డోర్‌నెం. 1/331గా కాంప్లెక్స్‌కు హద్దులు. తూర్పు : శ్మశాన వాటిక, పడమర : దస్తగిరి సాహెబ్ చెందిన స్థలం, ఉత్తరం : కాలువ, దక్షిణం : పబ్లిక్ రోడ్డు
పై చతుర్ధిశలకు లోనైన ఆస్తి

ఎం.సుధాకర్ బాబ్జీ, అడ్వకేట్, ఇందిరాభవన్, రాజారెడ్డివీధి, కడప

రేపు వీరభద్రాలయంలో గణపతి హోమం

రాయచోటిటౌన్: పట్టణంలోని భద్రకాళీ సమేత వీరభద్రాలయంలో ఈనెల 25వ తేదీన భాద్రపద శుక్లచవితి (వినాయక చవితి) పండుగను పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలోని గణపతికి అభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలు ఉంటాయని ఆలయ ఈవో మంజుల తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 6 గంటల నుంచి అభిషేకాలు, పూజలు, సాయంత్రం గణపతి హోమం ఉంటుందన్నారు. భక్తులు వినాయక చవితి పర్వదినాన ఈ పూజల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆమె కోరారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

గాలివీడు: గాలివీడుకు చెందిన ఇంజేటి రవికి నారాలోకేష్ సేన అధ్యక్షుడు రేవనూరి రాజ్‌కుమార్ సీఎం సహాయనిధి రూ.10 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది పేద వారి కుటుంబాల్లో సీఎం సహాయనిధి వెలుగును నింపుతోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో చుక్కా రాజేష్, బాబాజీ తదితరులు పాల్గొన్నారు.

'కృషి సంచయ్ యోజన'ను సద్వినియోగం చేసుకోండి

గాలివీడు: ప్రధాన మంత్రి కృషి సంచయ్ యోజనా పథకాన్ని సద్వినియోగం చేసుకుని భూసార సంరక్షణ శాఖ, జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఠాగూర్‌నాయక్ రైతులకు సూచించారు. బుధవారం మండలంలోని నూలివీడు పంచాయతీ కొత్తబండివాండ్లపల్లెలో భూసార సంరక్షణశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బోర్‌వెల్ రీసార్చ్ గుంతలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూగర్భజలాలు పెంపొందించడం కోసం బోర్‌వెల్ రీసార్చ్, ఇంకుడు గుంతలు, ఫారంపాండ్స్ వంటి వాటిని చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో రాయచోటి, లక్కిరెడ్డిపల్లె, బద్వేల్, కడప డివిజన్ పరిధిలో 50 క్లస్టర్లలో 500 బోర్‌వెల్ రీసార్చ్ గుంతలను ఏర్పాటు చేయనున్నామన్నారు. ఈ బోర్‌వెల్ రీసార్చ్ గుంతల ద్వారా అడుగంటిపోయిన బోర్‌వెల్‌ల్లో నీటి లభ్యతను అందించడమే ప్రధాన ఉద్దేశమన్నారు. ఒక్కొక్క బోర్‌వెన్ రీసార్చ్ గుంతకు రూ.35 వేలు అవుతుందని, ఇందులో రూ.17,500 ప్రభుత్వం రైతులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు.

తగ్గిన పంటల సాగు విస్తీర్ణం

ఈ ఏడాది సకాలంలో వర్షాలు పడకపోవడంతో ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో పంటలసాగు విస్తీర్ణం బాగా తగ్గిందని వ్యవసాయశాఖ జేడీఏ ఠాగూర్ నాయక్ తెలిపారు. సాధారణంగా జిల్లాలో 2 లక్షల హెక్టార్లు వివిధ రకాల పంటలు పండించే సాగు భూమి కలదని, ఇందులో 74 వేల హెక్టార్లలో పండ్ల తోటల పెంపకం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఒక లక్షా 26 వేల హెక్టార్లలో సాగుచేయాల్సి ఉండగా కేవలం 61 వేల హెక్టార్లలో పంటలను సాగుచేశారని పేర్కొన్నారు. 36 వేల హెక్టార్లలో వేరుశనగ సాగు చేయాల్సి ఉండగా 21 వెయ్యి 600 హెక్టార్లలో మాత్రమే సాగుచేశారని, 29 వేల హెక్టార్లలో పత్తిని సాగుచేయాల్సి ఉండగా 19 వేల హెక్టార్లలో సాగుచేశారని, 12 వేల హెక్టార్లలో కందిని సాగుచేయాల్సి ఉండగా 9 వేల హెక్టార్లలో సాగుచేశారని, 40 వేల హెక్టార్లలో వరిని సాగుచేయాల్సి ఉండగా కేవలం 6800 హెక్టార్లలో మాత్రమే సాగుచేశారన్నారు. జిల్లాలో 275 సబ్‌సాయిల్ లోతు దుక్కులు చేసే యంత్రాలను ఉచితంగా అందించామని, ఒకసారి లోతు దుక్కు చేస్తే తిరిగి మూడు సంవత్సరాల వరకు చేయకూడదన్నారు. కార్యక్రమంలో బీడీఏ శివప్రసాద్, ఏడీఏ నరిసిరెడ్డి, టీవో ఈశ్వర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



బోర్‌వెల్ రీసార్చ్ గుంతలను పరిశీలిస్తున్న జేడీఏ ఠాగూర్‌నాయక్

వ్యాపారులు కమర్షియల్ సిలెండర్లను వాడాలి

రాయచోటిటౌన్: ఈనెల 31లోగా హోటళ్లు, వ్యాపారులు, తోపుడు బండ్లపై ఇండ్లీలు, చికెన్‌పకోడా, బజ్జీలు వేసేవారు కమర్షియల్ సిలెండర్లను తప్పనిసరిగా తీసుకోవాలని కడప డివిజన్ పౌరసరఫరాల సహాయ అధికారి నాగార్జున్‌రెడ్డి, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్ తెలిపారు. పట్టణంలోని పలు హోటళ్లపై బుధవారం వారు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండు మార్గంలోని హరిత హోటల్, జాతీయ రహదారిలోని కనిష్క హోటల్‌పై దాడులు చేయగా హరితా హోటల్‌లో 6 చిన్న సిలెండర్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గృహ అవసరాలకు వాడే సిలెండర్లను వ్యాపారులు వినియోగిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి దాడులను తీవ్రతరం చేస్తామన్నారు. ఈ మేరకు అక్రమంగా సిలెండర్లు వాడుతున్న హరితా హోటల్ యాజమాన్యంపై కేసు నమోదు చేశారు.

విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

రాయచోటిటౌన్: ఈనెల 19వ తేదీన కర్నూలులో జరిగిన ప్రైవేటు పాఠశాల కరస్పాండెంట్‌పై విద్యార్థి సంఘాల నాయకుల దాడిని నిరసిస్తూ ఈనెల 24న విద్యాసంస్థల బంద్‌ను చేపడుతున్నట్లు బీపీఈడీ కళాశాలల రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మదన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణ పరిధిలోని గాలివీడు మార్గంలో ఉన్న అర్చనా బీపీఈడీ కళాశాలలో జరిగిన ప్రైవేటు విద్యాసంస్థల కరస్పాండెంట్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్నూలులో పదో తరగతి చదువుతున్న అమ్మాయి ఆత్మహత్య చేసుకోగా పరామర్శ కోసం ఆసుపత్రికి వెళ్లిన కరస్పాండెంట్లు పుల్లయ్య, శ్రీనివాసులరెడ్డిలపై ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు కిరాతకంగా దాడికి పాల్పడడం దారుణమన్నారు. దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లపై దాడికి నిరసనగా చేపట్టే విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాలలు, అపస్మా సంఘాల నాయకులు రామాంజులు, మనోహర్‌రెడ్డి, నాగేశ్వరరావు, ఇషాక్‌అలీఖాన్, నారాయణస్వామి, నాగమయ్యనాయుడు, అల్లాబకాష్, అమరనాథరెడ్డి, సౌకత్‌అలీ, అమీర్‌బాషా, నిస్సార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ మదన్‌మోహన్‌రెడ్డి

సీపీఎస్ మిలీనియం మార్చ్‌కు వెన్నంటి పీఆర్‌టీయూ

రాయచోటిటౌన్: కొత్తపెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలంటూ సెప్టెంబర్ 1వ తేదీన జరగనున్న సీపీఎస్ మిలీనియం మార్చ్‌కు పీఆర్‌టీయూ సంపూర్ణ మద్దతు ఇవ్వడంతో పాటు వెన్నంటి ఉంటుందని పీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు శ్రీనివాసరాజు అన్నారు. బుధవారం స్థానిక డైట్ కేంద్రంలో జరిగిన ఉపాధ్యాయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే సీపీఎస్ రద్దు కోసం కేంద్ర ఆర్థిక శాఖామంత్రి అరుణ్‌జైట్లీతో పీఆర్‌టీయూ రాష్ట్రశాఖ సంప్రదించగా ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. సీపీఎస్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1న జరిగే మిలీనియం మార్చ్‌కి ఉపాధ్యాయులే కాకుండా ఉద్యోగులు హాజరై విజయవంతం చేయాలన్నారు. అలాగే సీపీఎస్‌ను రద్దు చేయకపోతే పీఆర్‌టీయూ ఎలాంటి ఆందోళనలకైనా సిద్ధమన్నారు. ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడడానికి ఉద్యోగుల పక్షపాతిగా పీఆర్‌టీయూ రాజీలేని పోరాటాలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నరసింహారెడ్డి, పీఆర్‌టీయూ రాష్ట్ర, జిల్లా నాయకులు ఫణీంద్ర, రోశయ్య, యువరాజునాయుడు, వేణుగోపాల్‌రావు, మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు పక్కీరా, మురళీమోహన్‌రాజు, పలు మండలాల పీఆర్‌టీయూ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులనుద్దేశించి మాట్లాడుతున్న శ్రీనివాసరాజు

అర్హులందరికీ ఇళ్లు, ఇంటి స్థలాలివ్వాలి

రాయచోటిటౌన్: వివిధ ప్రాంతాల నుంచి ఉపాధి కోసం రాయచోటి పట్టణానికి వచ్చి అద్దె ఇళ్లల్లో నివాసం ఉంటూ జీవనం సాగిస్తున్న పేదలందరికీ ఇళ్లు, ఇంటి స్థలాలు ఇవ్వాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి విశ్వనాథ్ డిమాండ్ చేశారు. బుధవారం చిత్తూరు రోడ్డులోని మంగలిగుట్ట, ఎస్టీ కాలనీకి చెందిన పలువురు పేదలతో కలిసి తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తూరు మార్గంలో మంగలిగుట్ట వద్ద సుమారు వంద కుటుంబాల పేదలు గుడిసెలు వేసుకుని పట్టణంలో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. అలాగే ఎస్టీ కాలనీతో పాటు పట్టణంలోని పలు ప్రాంతాల్లో నివసించే పేదలు అద్దె కట్టలేక ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారులు వెంటనే ఇంటి స్థలాలు ఇవ్వడంతో పాటు పక్కా గృహాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ సుదర్శన్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు వెంకటేష్, రమణ, స్థానికులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న ప్రజలు

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి.

రాయచోటి	9985411187
రాయచోటి టౌన్	9441794427
రాయచోటిరూరల్	9676860131
సంబేపల్లె	9703163108
గాలివీడు	9441049010
చిన్నమండెం	8886297090
లక్కిరెడ్డిపల్లె	8897095884
రామాపురం	9441079032

వండాడి వీఆర్‌ఏ మృతి

చిన్నమండెం: మండలంలోని వండాడి వీఆర్‌ఏ షేక్ మహమ్మద్ (55) మృతి చెందాడు. ఈయన అనారోగ్యానికి గురికావడంతో చికిత్స నిమిత్తం బెంగుళూరుకు తరలించారు. బెంగుళూరులో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందగా బుధవారం స్వగ్రామమైన తూర్పుపల్లెకు తీసుకొచ్చారు. వీఆర్‌ఏ మరణవార్త తెలియగానే తహసీల్దార్ మల్లికార్జున, వీఆర్‌వోలు, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, వీఆర్‌ఏలు మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. అలాగే ప్రభుత్వం నుంచి దహనక్రియల కోసం రూ.12 వేలు కుటుంబ సభ్యులకు అందజేశారు.

టీడీపీ ప్రభుత్వానికి రుణపడి ఉంటాం

సంబేపల్లె: ఆర్‌యంపీ, పీయంపీ వైద్యులకు చట్టబద్ధత కల్పిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి తామెప్పుడూ టీడీపీకి రుణపడి ఉంటామని పీఎన్‌సీపీ జిల్లా కార్యదర్శి వీరశంకర్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా చట్టబద్ధత, హక్కులు, గుర్తింపు కోసం పోరాడుతున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, వైద్యారోగ్య మంత్రి కామినేని శ్రీనివాసులు, స్వచ్ఛాంధ్ర మిషన్ వైస్ చైర్మన్ పీఎన్ వెంకట్రావు, జిల్లా పీఎన్‌సీపీ అధ్యక్షుడు మధుకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మండల ఆర్‌యంపీ వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

సినిమాగ్రేడ్

రాయచోటి

ప్రసాద్	: జయజానకినాయక
గౌతమ్	: నేనేరాజు నేనేమంత్రి
సాయి	: లై
సోనీరాజ్	: జయజానకినాయక

గాలివీడు

పావని	: బాహుబలి-2

100 శాతం సబ్సిడీపై సూక్ష్మపోషకాలు పంపిణీ

Interview ఇంటర్వ్యూ — వ్యవసాయాధికారి బీవీ సురేష్‌రెడ్డి



గోపవరం : పంటలు సాగులో ఆధునిక పద్ధతులు పాటిస్తూ సూక్ష్మపోషకాలు అయిన జింక్, జిప్సం, బోరాన్‌లను వాడుట వలన అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయాధికారి బీవీ సురేష్‌రెడ్డి పేర్కొన్నారు. రైతులకు 100శాతం సబ్సిడీపై సూక్ష్మపోషకాలను పంపిణీ చేస్తున్నట్లు ఆయన ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

ప్రశ్న: ప్రస్తుతం మండలంలో సాగులో ఉన్న పంటలు ఏవి ?

జ : ఖరీఫ్ సీజన్‌లో గోపవరం మండలంలో 348హెక్టార్లు విస్తీర్ణంలో సజ్జపంట, 20 హెక్టార్ల విస్తీర్ణంలో పత్తిపంట, బోరుబావుల కింద 20 హెక్టార్లలో వరిపంటను రైతులు సాగు చేస్తున్నారు.

ప్రశ్న: సూక్ష్మపోషకాలు అయిన జింక్, జిప్సం రైతులకు ఎంత పంపిణీ చేశారు ?

జ : సూక్ష్మపోషకాల లోపాలను సవరించుటకు ప్రభుత్వం జింకు, జిప్సంలను 100 శాతం సబ్సిడీతో రైతులకు పంపిణీ చేయుటకు నిర్ణయించారు. మండలంలోని రైతులకు 2మెట్రిక్ టన్నుల జింక్, 7మెట్రిక్ టన్నులు జిప్సంను 100శాతం సబ్సిడీపై పంపిణీ చేశాం. మరో 5మెట్రిక్ టన్నుల జింక్, 14మెట్రిక్ టన్నుల జిప్సం అవసరం ఉన్నదని, ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగింది. త్వరలోనే ఇవి వస్తే రైతులకు అందజేస్తాం.

ప్రశ్న : వరిసాగు చేసే రైతులు ఏ రకాలు సాగు చేయవచ్చు ?

జ : ప్రస్తుతం వరి సాగు చేయదలిచిన రైతులు స్వల్పకాలిక రకాలైన ఎన్‌ఎల్‌ఆర్ 34449(నెల్లూరు సన్నాలు), జేజిఎల్ 1798, ఎంటీయూ 1010 రకాలు సాగుచేసుకోవచ్చు. ఈ రకాలు 120 రోజులలోపు పంట కోతకు వస్తాయి.

ప్రశ్న: వరిసాగు చేసే రైతులు పాటించాల్సిన జాగ్రత్తలు ఏమిటి ?

జ : వరిసాగు చేసే రైతులు తప్పకుండా మాంకోజెబ్ 3కిలోల విత్తనాలు లేక కార్బన్‌డిజం ఒక్క కిలో విత్తనంతో విత్తనశుద్ధి చేయాలి. వరిలో 2మీటర్లలో 2సెంటీమీటర్ల కాలిబాటలు తీస్తే దోమపోటును నివారించవచ్చు. వరిలో ఎరువులు, కలుపు మందులు పిచికారి చేసేందుకు సులువుగా ఉండటమే గాకుండా అధిక దిగుబడులు సాధించవచ్చు.

ప్రశ్న : వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద ఏయే యంత్ర పరికరాలు సరఫరా చేస్తున్నారు ?

జ : వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద చిన్న ట్రాక్టర్లు, రోటావేటర్లు, 7, 8 చెక్కల గొర్లు, స్ప్రేయర్లు 50శాతం సబ్సిడీతో సరఫరా చేస్తాం.

సమస్యల ముళ్లె.. పుల్లారెడ్డిపల్లె

కలసపాడు : మండలంలోని పుల్లారెడ్డిపల్లె సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతోంది. గ్రామంలో సరైన రోడ్లు, మురుగునీటి వ్యవస్థ లేదు. వీధిలైట్లు ఎక్కడా కన్పించవు. ఈ గ్రామంలో అత్యధికంగా సుమారు 800 మంది ఎస్సీలు నివశిస్తున్నారు. భూగర్భజలాలు అడుగంటిపోవడంతో గ్రామం లో తాగునీటిబోర్లు పూర్తిగా అడుగంటిపోయాయి. దాంతో గ్రామంలో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా సాగుతుంది. పంచాయతీ కేంద్రమైన పుల్లారెడ్డిపల్లెలో పంచాయతీ కార్యాలయం ఎప్పుడూ తెరుచుకోదు. కేవలం అలంకారప్రాయంగా మాత్రమే ఉంది. పంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలపై సమావేశాలు నిర్వహించాలి. అది ఏ మాత్రం జరగడం లేదు. దీంతో పంచాయితీ అభివృద్ధి కుంటుపడుతోంది. అలాగే గ్రామంలో ఎక్కడ చూసినా పారిశుధ్యలోపం కొట్టుచ్చినట్లు కన్పిస్తుంది. అలాగే గ్రామం మధ్యలో పేడదిబ్బలు, మురుగునీటి కుంటలు ఉన్నాయి. వాటిపై చర్యలు చేపట్టాల్సిన అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. పంచాయితీ అధికారులు తక్షణం స్పందించి గ్రామంలో వీధిలైట్లను వేయడంతోపాటు ఎస్సీకాలనీల్లో సిమెంట్ రోడ్లు నిర్మించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. అలాగే గ్రామాల్లో మధ్యలో ఉన్న పేడ దిబ్బలను తొలగించాలని కోరుతున్నారు.



పుల్లారెడ్డిపల్లె ఎస్సీకాలనీలో అధ్వానంగా ఉన్న రోడ్డు



తెరుచుకోని పంచాయతీ కార్యాలయం



గ్రామంలో వెలుగని విద్యుత్తు దీపాలు

ఉపాధ్యాయులకు సన్మానం

కాశినాయన : ఉపాధ్యాయుల పనితనానికి కొలమానమే పౌర సన్మానమని మండల విద్యాధికారి బాలఓబయ్య తెలిపారు. బుధవారం మండలంలోని పాపిరెడ్డిపల్లెలో బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయుడు బాలవెంకటరెడ్డికి, కోడిగుడ్లపాడులో క్రిష్ణుడు, వీరారెడ్డిలకు ఘనంగా అక్కడి ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు సన్మానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు వక్తలు ఉపాధ్యాయులు అందించినటువంటి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పలువురు ప్రభుత్వఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆర్‌ఎంపీల హర్షం

పోరుమామిళ్ల : గ్రామీణ వైద్యులుగా కొనసాగుతున్న ఆర్‌ఎంపీ, పీఎంపీలకు చట్టబద్ధత హక్కు కోసం 40 ఏళ్లుగా చేస్తున్న పోరాటానికి ప్రభుత్వం ముగింపు పలికిందని మండల గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా కార్యదర్శి మహబూబ్‌బాషా హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆర్‌ఎంపీలు, పీఎంపీలు 40 ఏళ్లుగా చేస్తున్న సేవలను గుర్తించి వారికి శిక్షణతో పాటు సర్టిఫికెట్లు అందజేయాలనే నిర్ణయానికి వచ్చి ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి కామినేని శ్రీనివాసరావు పేర్కొన్నారన్నారు. 6నెలలపాటు మెడికల్ కళాశాలలో శిక్షణతోపాటు, మూడు నెలలు ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేయాలని, మరో మూడు నెలలుపాటు 104, చంద్రన్న సంచార వైద్యచికిత్సల ద్వారా గ్రామీణ వైద్యసేవలు అందించాలని తెలిపారన్నారు.

సిమెంట్‌రోడ్డు పనులకు శ్రీకారం

పోరుమామిళ్ల : స్థానిక ఆర్టీసీ బస్టాండులో ఎమ్మెల్యే నిధుల నుంచి రూ.20లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిమెంట్‌రోడ్డు పనులకు లెవలింగ్ పనులకు బుధవారం శ్రీకారం చుట్టారు. పోరుమామిళ్లలోని ఆర్టీసీ బస్టాండులో సిమెంట్‌రోడ్డు వేసేందు కు జేసీబీతో లెవలింగ్ పనులను ప్రారంభించారు. అలాగే మట్టిని అంతా ఆర్టీసీ బస్టాండు వెనుకవైపున అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలను శుభ్రం చేసేందుకు ట్రాక్టర్లతో మట్టికుప్పలను వేశారు. గురువారం ఉదయం ఈ కుప్పలను యంత్రాలతో చదునుచేసి పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు.

వరి సాగులో సూచనలు పాటిస్తే.. అధిక దిగుబడులు సాధ్యం

కాశినాయన : వరిసాగులో వ్యవసాయ అధికారుల సూచనలను పాటిస్తే అధిక దిగుబడులను సాధించవచ్చని మండల వ్యవసాయ విస్తరణాధికారి ధనలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని నర్సాపురం మిద్దెల గ్రామాల్లో వరిసాగుచేసిన పొలాలను ఆమె పరిశీలించి రైతులతో మాట్లాడారు. వరి నాటేటప్పుడు నారు కొనలను తుంచి నాటడంతోపాటు అవసరమైన కాంప్లెక్స్ ఎరువులను దుక్కిలోనే వేసుకోవాలన్నారు. తప్పనిసరిగా వరిలో కాలిబాటలు ఏర్పాటు చేయాలని, వీటి మూలంగా గాలి, వెలుతురు బాగాసోకి చీడ పీడలు ఆశించకుండా పంట ఏపుగా పెరుగుతుందన్నారు.

ఘనంగా ఆంధ్రకేసరి జయంతి

బి.కోడూరు : మండల పరిధిలోని ఐత్రంపేట జిల్లాపరిషత్తు హైస్కూలు లో బుధవారం ఆంధ్రకేశరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని, ప్రధానోపాధ్యాయుడు చాట్ల ఎల్లయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదరికంలోపుట్టి, చిన్నతనంలోనే తండ్రి మరణించగా, తల్లిపోషణలో పెరిగి ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన టంగుటూరి ప్రకాశం పంతులను ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ రాజంపేట సీనియర్ సివిల్ జడ్జి (ఫాస్ట్‌ట్రాక్ కోర్టు, బద్వేలు) వారి కోర్టులో
I.A.No.48/2017
O.S.No.53/2017
మీనిగచెంచు వెంకటరమణ సాయిబాబప్రసాద్, తండ్రి మీనిగ బాలచెంచయ్య, వయస్సు 60సం॥, రిటైర్డ్ అసిస్టెంట్ మేనేజర్, మెయిన్‌బజార్, పోరుమామిళ్ల టౌన్, కడప జిల్లా - పిటిషనరు
V/s
1.మీనిగ చెంచురామచంద్రన్, తండ్రి మీనిగ బాలచెంచయ్య, వయస్సు 70 సం॥ రిటైర్డ్ హెడ్‌మాస్టర్
2.మీనిగ చెంచు క్షీరసాగర్, తండ్రి మీనిగ చెంచురామచంద్రన్, వయస్సు 45 సం॥ పై ఇద్దరిది 12/336, హుస్సేన్‌పీరా దర్గ దగ్గర, మెయిన్‌బజార్, పోరుమామిళ్ల టౌన్, కడప జిల్లా - 1,2 రెస్పాండెంట్లు
పై నెంబరు దావాలో పిటిషనరు, రెస్పాడెంట్లు అయిన మీ పైన దావాదాఖల ఇంటి పైన టెంపరవరీ ఇంజక్షన్ కోరుతూ పిటిషన్‌ను దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకేమైనా ఆక్షేపణలున్న యెడల 31-8-2017 ఉదయం 10-30 గం॥ పై కోర్టు వారి ఎదుట ఖుద్దునగాని, వకీలు ద్వారా కాని తెలుపుకొనవలెను. లేనంతట మీ పరోక్షమున పిటిషన్‌ను తీర్మానించబడును.
ప్రదీప్‌కుమార్ పవార్, అడ్వకేట్, బద్వేలు

మహారాజశ్రీ రాజంపేట సీనియర్ సివిల్ జడ్జి (ఫాస్ట్ ట్రాక్ కోర్టు బద్వేలు) వారి కోర్టులో
O.S.No.53/2017
మీనిగ చెంచువెంకటరమణ సాయిబాబ ప్రసాద్ తండ్రి మీనిగ బాల చెంచయ్య, వయస్సు 60 సం. రిటైర్డ్ అసిస్టెంట్‌మేనేజర్, మెయిన్‌బజార్, పోరుమామిళ్ళ టౌన్, కడపజిల్లా -వాది
V/s
1) మీనిగ చెంచురామచంద్రన్ తండ్రి మీనిగ బాల చెంచయ్య వయస్స 70 సం. రిటైర్డ్ హెడ్‌మాస్టర్, 2) మీనిగ చెంచు క్షీరసాగర్ తండ్రి మీనిగ చెంచురామ చంద్రన్ వయస్సు 45సం. పై ఇద్దరిది 12/336, హుస్సేన్‌పీరా దర్గ దగ్గర, పోరుమామిళ్ళ టౌన్, మెయిన్ బజార్, కడపజిల్లా -1,2 ప్రతివాదులు
పై నెంబరు దావాలో వాది, ప్రతివాదులైన మీపైన దావా దాఖలు ఇంటిపైన తన హక్కును కోరుతూ మరియు పర్మినెంట్ ఇంజక్షన్ కోరుచూ వేసిన పై నెంబరు దావాలో మీకేమైన ఆక్షేపణలున్న యెడల 31-8-2017వ తేది ఉదయం 10.30 గంట ఖుద్దునకాని, వకీలు ద్వారా కాని హాజరు కావలెను. లేనంతట మీ పరోక్షముగా దావాను తీర్మాణించబడును.
ప్రదీప్‌కుమార్ పవార్, అడ్వకేట్, బద్వేలు

మట్టి గణపతిని పూజిద్దాం.... పర్యావరణాన్ని కాపాడుదాం

బద్వేలు : మట్టి గణపతినే పూజిద్దాం... పర్యావరణాన్ని కాపాడుదామంటూ బుధవారం బద్వేలు పట్టణంలో డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీవైఎఫ్‌ఐ మాజీ జిల్లా అధ్యక్షుడు పీవీ రమణ, జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.చిన్నిలు మాట్లాడుతూ వినాయక చవితి విశిష్ఠతను కాపాడేందుకు అందరూ సమిష్టిగా కృషిచేస్తే ఒక గొప్పమార్పును సాధించవచ్చన్నారు. సహజరంగులతో మట్టివిగ్రహాలను తయారు చేయడం స్వచ్ఛతకు చిహ్నామేగాకుండా ఖర్చు ఉండదన్నారు. చెరువులు, జలవనరుల రక్షణ అందరి బాధ్యత అన్నారు. వీటిలో విషరసాయనాలు, వ్యర్థాల కారణం వలన వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు ప్రవీన్, భరత్ రమణ తదితరులు పాల్గొన్నారు.



డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

గోపవరం : జాతీయ రహదారిపై పీపీకుంట వద్ద 16వ తేదీ జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ పెంచలయ్య అలియాస్ చిరంజీవి మృతి చెందాడు. 16వ తేదీ ద్విచక్రవాహనంలో దుస్తుల వ్యాపారం చేసుకునేందుకు వెళుతున్న సంగసముద్రానికి చెందిన పెంచలయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఇతన్ని తిరుపతి స్విమ్స్‌లో చేర్పించగా చికిత్సపొందుతూ బుధవారం మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో మృతి చెందినట్లు అతని బంధువులు తెలిపారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. పెంచలయ్య మృతిపట్ల ఎంపీపీ శిరీష, టీడీపీనేత ప్రభాకర్‌రెడ్డిలు తమ సంతాపం తెలియజేశారు. ప్రభుత్వపరంగా పెంచలయ్య కుటుంబాన్ని ఆదుకునేందుకు తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు.

ఈ నెల 30లోగా దరఖాస్తు చేసుకోండి

జమ్మలమడుగు రూరల్: ప్రభుత్వం బ్రాహ్మణ సంక్షేమం కోసం పేద బ్రాహ్మణులకు కశ్యప ఆహార ఆశ్రయ కల్పన పథకం ప్రవేశపెట్టిందని జమ్మలమడుగు నియోజకవర్గ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ సమన్వయకర్త భూతమాపురం సుబ్బారావు తెలిపారు. ఈ పథకానికి 14 సంవత్సరాలలోపు అనాథపిల్లలు, 60 సంవత్సరాల వృద్ధులు అర్హులన్నారు. ప్రతి నెల రూ.1000 చొప్పున అర్హులైన వారికి ఇస్తారన్నారు. దరఖాస్తుదారులు ఆధార్‌కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, తెల్లరేషన్‌కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, బ్యాంక్ అకౌంట్, పాస్‌పోర్టు సైజు ఫొటోలు తీసుకుని రావాలన్నారు. అర్హులైన బ్రాహ్మణులు ఆగస్టు 30వ తేదీలోపు దరఖాస్తు ఇవ్వాలని ఆయన కోరారు.

మోడల్ స్కూల్స్‌కు మహర్దశ

- మండలంలో 13 స్కూల్స్ ఎంపిక
- ప్రతి క్లాసుకు ఒక ఉపాధ్యాయుడు, ఒక గది
- ఆధునిక వసతుల ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం



చిలంకూరులోని 4వ వార్డు ప్రాథమిక పాఠశాలకు వేసిన రంగులు


పాఠశాల ఆవరణలో మొక్కలు నాటిన దృశ్యం


ఆడుకుంటున్న విద్యార్థులు

ఎర్రగుంట్ల: మోడల్‌స్కూల్స్‌కు మహర్దశ పట్టనుంది. మండలంలోని 13 మండల ప్రజా పరిషత్ పాఠశాలలు మోడల్ స్కూల్స్‌గా ఎంపికయ్యాయి. ఎర్రగుంట్ల నగర పంచాయతీలోనే 8 పాఠశాలలు అత్యధికంగా ఎంపికకావడం విశేషం. ఈ పాఠశాలకు భవిష్యత్తులో మహర్దశ లభించనున్నది. మోడల్ స్కూల్స్‌గా ఎంపికైన వీటన్నింటికి ప్రత్యేక మౌళిక వసతులు, ఇతర సౌకర్యాలు కల్పించనున్నారు. కార్యక్రమాలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. మోడల్ స్కూల్స్‌గా ఎంపికైన వాటికి రంగు పడింది.

మండలంలోని మోడల్ స్కూల్స్ ఇవే

ఎర్రగుంట్ల నగర పంచాయతీలో ప్రకాష్‌నగర్, స్టేషన్ స్కూల్, వినాయకనగర్, శ్రీరాములపేట, దొండపాడు, మెయిన్‌స్కూల్, సీసీకాలనీ స్కూల్, ఎర్రగుంట్ల నాల్గవ వార్డు, చిలంకూరులోని 2వ, 4వ వార్డులు, మాలేపాడు, పోట్లదుర్తిలోని 2,3వ వార్డుల్లోని ఎంపీపీఎస్ పాఠశాలలు ఎంపికయ్యాయి.

- అన్ని పాఠశాలలకు రంగులు వేయడం దాదాపు పూర్తయింది. దీంతో పాఠశాలలన్నింటికి కొత్త కళ వచ్చింది. క్లాస్ రూములతో పాటు ప్రహరీలకు, మెయిన్‌గేట్లకు కూడా వేయడంతో పాఠశాలలు చూడముచ్చటగా తయారయ్యాయి. పాఠశాలలకు ఎంతోకాలంగా రంగు వేయకపోవడంతో కళా విహీనంగా ఉన్న పాఠశాలలు నేడు కళకళలాడుతున్నాయి.
- ప్రతి పాఠశాలలో ఒక తరగతికి ఒక ఉపాధ్యాయుడు, ప్రత్యేక గదిని ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు బెంచీలు, ప్రత్యేక పుస్తకాలతో పాటు డిజిటల్ క్లాసులు కూడా ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. దీంతో విద్యార్థులకు బాగా అర్థమయ్యే రీతిలో విద్యాబోధన జరగనున్నది. విద్యాప్రమాణాలను పెంచాలన్న ప్రభుత్వ ధ్యేయానికి అనుగుణంగా వీటిని తీర్చిదిద్దేందుకు ప్రయత్నాలు మొదలయ్యాయి.

ఆధునిక వసతులు కల్పిస్తారు : ఎంఈవో

మండలంలోని 13 మోడరన్ పాఠశాలలకు ఆధునిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. ఒక్కొక్కటిగా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నారు.

అన్ని పాఠశాలలకు కంప్యూటర్లను ఏర్పాటు చేయనున్నది. విద్యార్థుల్లో మానసికోల్లాసం పెంచేందుకు కూడా ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రంథాలయం, ఆటవస్తువులు కూడా ఏర్పాటు చేసే అవకాశం వుంది.

'బీసీ డిమాండ్లను ప్రభుత్వానికి తెలియజేయండి'



ఎర్రగుంట్ల తహసీల్దార్ కార్యాలయం వద్ద బీసీ మహాసభ నాయకులు

ఎర్రగుంట్ల: బీసీ డిమాండ్లను ప్రభుత్వానికి తెలియజేయాలని ఏపీ బీసీ మహాసభ రాష్ట్ర కన్వీనర్ అవ్వారు మల్లికార్జున కోరారు. బుధవారం ఎర్రగుంట్ల తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా బీసీ మహాసభ జాతీయ కమిటీ ఆధ్వర్యంలో బీసీ రాజకీయ సంకల్పయాత్ర రాష్ట్ర వ్యాప్త యాత్రలో భాగంగా ఎర్రగుంట్లకు చేరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీకే మునెయ్య, రామచంద్ర, జి.నరసింహులు, సుంకర నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకుడిని పూజిద్దాం



గాంధీ విగ్రహం వద్ద మాట్లాడుతున్న డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్

జమ్మలమడుగు రూరల్: మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని కాపాడుదామని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనల శివకుమార్ సూచించారు. బుధవారం ఉదయం జమ్మలమడుగు పట్టణంలో ఆయన విద్యార్థులతో మట్టి వినాయకుడిని పూజిద్దాం, పర్యావరణాన్ని కాపాడుదాం అంటూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు రానున్నాయని, కుల, మతాలకతీతంగా ఈ ఉత్సవాలను అందరూ కలిసి మెలిసి జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ కార్యదర్శి యల్లయ్య, రవి, నాగరాజు, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆటో బోల్తా : ఒకరి మృతి


మృతి చెందిన గురు ప్రసాద్

ఎర్రగుంట్ల: మండలంలోని కదిరివారిపల్లె గ్రామ శివార్లలో ఆటో బోల్తా పడిన సంఘటనలో శూలం గురుప్రసాద్ (24) మృతి చెందాడు. పి.వెంకటాపురానికి చెందిన ప్రసాద్ ఆటో పెట్టుకుని జీవిస్తున్నాడు. ప్యాసింజర్లను తీసుకుని కదివారిపల్లెకు వెళ్లి వస్తుండగా ఆటోబోల్తా పడింది. దీంతో గాయాలైన ప్రసాద్‌ను ప్రొద్దుటూరు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందినట్లు ఎస్ఐ వెంకటనాయుడు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సర్వేయర్‌పై దాడి

కొండాపురం: మండలంలోని ఏటూరు గ్రామంలో గండికోట సర్వేయర్ రాఘవేంద్రపై బుధవారం దాడి చేసినట్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అజయ్‌కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన నాగేంద్రారెడ్డి, నాగిరెడ్డి అనే రైతులు తమ పొలంలో సర్వే చేయడానికి వచ్చిన సర్వేయర్‌పై దాడిచేసినట్లు ఆయన ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తాళ్లప్రొద్దుటూరు ఎస్ఐ కృష్ణయ్య తెలిపారు.

సీపీడబ్ల్యూఎస్ స్కీంకు విద్యుత్ సరఫరా


మోటార్ల ద్వారా నీటిని అందిస్తున్న దృశ్యం

మైలవరం: మైలవరం నుంచి సీపీడబ్ల్యూఎస్ స్కీంకు ఎట్టకేలకు విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ కనెక్షన్ ఇచ్చారు. మైలవరం నుంచి సీపీడబ్ల్యూఎస్ స్కీం ద్వారా మైలవరం, పెద్దముడియం, జమ్మలమడుగు మండలాల్లోని దాదాపు 40 గ్రామాలకు సరఫరా అయ్యే మోటార్లకు విద్యుత్ బకాయిలు చెల్లించాలంటూ విద్యుత్తు శాఖ అధికారులు విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, బుధవారం సీపీడబ్ల్యూఎస్ స్కీంకు విద్యుత్తు సరఫరా నిలిపివేత అనే శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో వార్త ప్రచురితమైంది. గ్రామాల్లో ప్రజలు నీటి సమస్యతో ఇబ్బందులు పడకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సీపీడబ్ల్యూఎస్ స్కీం మోటార్లకు విద్యుత్ కనెక్షన్లు ఇచ్చినట్లు విద్యుత్తు శాఖ ఏఈ శ్రీనివాసులు తెలిపారు. దీంతో మైలవరం సీపీడబ్ల్యూఎస్ స్కీం నుంచి యథావిధిగా నీటిని అందిస్తున్నారు.

రైతులకు సూక్ష్మపోషకాలు పంపిణీ

ముద్దనూరు: మండల పరిధిలోని ఒంటిగారిపల్లె, రాఘవాపురం గ్రామంలో బుధవారం నిర్వహించిన చంద్రన్న రైతుక్షేత్రంలో రైతులకు సూక్ష్మపోషకాలు పంపిణీ చేసినట్లు ఏఓ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. అభ్యుదయ రైతులు సాగు చేస్తున్న వేరుశనగ పంటలలో అవరోధాలను, సాగు సమస్యలను అధిగమించేందుకు సూక్ష్మపోషకాలను అందిస్తున్నట్లు తెలిపారు. వంద శాతం రాయితీలో 5 కిలోల టెక్నోడెర్మా ఎరిడీ, 200 కిలోల జిప్సం, 50 కిలోల వేప చెక్క రైతులకు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సత్యాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛాంధ్రప్రదేశ్ అమలు కాని ఆర్డీవో కార్యాలయ ఆవరణం

జమ్మలమడుగు: డివిజన్ కేంద్రమైన జమ్మలమడుగు ఆర్డీవో కార్యాలయ ఆవరణలోని వెనుక భాగం బురద, నీరు, పిచ్చిమొక్కలతో అపరిశుభ్ర వాతావరణంతో నిండుకుంది. ఇప్పటి వరకు ఆర్డీవోలుగా పనిచేసిన అధికారులు ఆర్డీవో కార్యాలయ ఆవరణలోని వెనుక మైదానాన్ని పరిశుభ్రంగా ఉంచాలనే ఆలోచన రాకపోవడం దురదృష్టకరం. అన్ని శాఖల కార్యాలయాలకు స్ఫూర్తినివ్వాల్సిన ఆవరణం అపరిశుభ్రతకు, దోమలకు మారుపేరుగా మారింది. ఆర్డీవో కార్యాలయ ఆవరణలో స్వచ్ఛాంధ్రప్రదేశ్‌ను అమలు చేసిన దాఖలాలు లేవు. ఇటీవల ఛార్జి తీసుకున్న ఆర్డీవో దేవేందర్‌రెడ్డి అయినా కార్యాలయ పరిసరాలు, అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఐకమత్యానికి ప్రతీకలు.. పండుగలు

ముద్దనూరు: పండుగలు ఐకమత్యానికి ప్రతీకలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పండుగలు జరుపుకోవాలని ఎస్ఐ నరసింహారెడ్డి తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద బుధవారం వినాయకచవితి, బక్రీద్ పండుగలు పురస్కరించుకొని మత పెద్దలు, నాయకులతో శాంతి సమావేశం నిర్వహించారు. అందులో భాగంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తావివ్వకుండా పండుగ కార్యక్రమాలు నిర్వహించుకోవాలన్నారు. అసభ్యకరమైన నృత్యాలు, డ్యాన్స్ నిర్వహించకూడదన్నారు. చెక్క భజన, హరిభజన కార్యక్రమాలు, బ్యాండ్ వాయిద్యాలకు పోలీసుల అనుమతి పొందాలన్నారు. అందుకోసం బ్యాంకు చలాన చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


శాంతి సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ నరసింహారెడ్డి

జిల్లాలో అభివృద్ధి పనులు వేగవంతం

విజయవంతంగా వనం-మనం కార్యక్రమం: కలెక్టర్

కడప, కోటిరెడ్డిసర్కిల్ : జిల్లాలో ఉపాధి హామీ పథకం, వివిధశాఖల సమన్వయంతో చేపట్టిన పనులు వేగవంతం అయ్యాయని కలెక్టర్ బాబూరావునాయుడు అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న ప్రభుత్వ కార్యక్రమాల అమలు తీరుపై ఆయన సమీక్షించారు. కలెక్టర్ ఆయా ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు.జిల్లాలో మలేరియా, డెంగ్యూ వ్యాధులు నియంత్రణలో ఉన్నాయన్నారు. వనం-మనం కార్యక్రమం కింద ఇప్పటి వరకు 4 లక్షల 46 వేల మొక్కలు నాటారన్నారు. ఇంకా 30 లక్షల మొక్కలు నాటేందుకు గుంతలు తవ్వించినట్లు చెప్పారు.
వివిధ నర్సరీల్లో 57 లక్షల మొక్కలు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ప్రొహిబిషన్ అండర్ ఎక్సైజ్ శాఖ డీసీ చైతన్య మురళీ మాట్లాడుతూ 13 లిక్కర్‌షాపులపై వచ్చిన ఆరోపణలను పరిశీలించి 5 షాపులపై సస్పెన్షన్ వేటు వేశామన్నారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి నరసింహారావు, సీపీవో తిప్పేస్వామి, డీపీవో సుబ్రహ్మణ్యం, డీఆర్‌డీఏ పీడీ రామచంద్రారెడ్డి, డ్వామా పీడీ విజయ్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ సంజీవరావు, డిప్యూటీ సీఈవో ఖాదర్‌బాష, నగర కమిషనర్ చంద్రమౌళీశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

బ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం



మాట్లాడుతున్న బ్రాంచి మేనేజర్

కడప, వినాయకనగర్ : ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే తమ బ్యాంకు లక్ష్యమని ఇండియన్ బ్యాంకు కడప బ్రాంచి మేనేజర్ మురళీధరాచారి చెప్పారు. బుధవారం బ్యాంకు ఆవరణలో జరిగిన కస్టమర్స్ మీట్ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడుతూ బ్యాంకులో ఉన్న వివిధ సౌకర్యాలను ఖాతాదారులకు ఆయన వివరించారు. తమ బ్యాంకు గృహ, వాహన బంగారు ఆభరణాలపై రుణం, వ్యాపారులకు వ్యాపారం రుణం మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఖాతాదారులు, బ్యాంకు అధికారులు ప్రసాద్, ప్రత్యూష, జోసెఫ్ పాల్గొన్నారు.

వినాయక విగ్రహాల ఏర్పాటుకు సన్నాహాలు





ఎన్జీవో కాలనీలో ఏర్పాటు చేస్తున్న భారీ మండపం

కడప, కోటిరెడ్డిసర్కిల్ : నగరంలో వినాయకచవతి ఏర్పాట్లు ముమ్మరమయ్యాయి.
వీధులలో విగ్రహాల ఏర్పాటుకు మండపాలు ఏర్పాటు చేస్తున్నారు. ఎన్జీవో కాలనీలో భారీ గా సెట్స్‌తో మండపాన్ని ఏర్పాటు చేస్తున్నారు. నగరంలో ఇది ఆకర్షణీయంగా నిలుస్తోంది. విగ్రహన్ని హైదరాబాద్ నుంచి తీసుకొస్తున్నారు. నగరంలోని ఊరగాయల వీధిలో వంకధార రాము ప్రతి సంవత్సరం వివిధ ఆకారాల వస్తువులతో వినాయక విగ్రహం ఏర్పాటు చేస్తున్నారు. ఈ సంవత్సరం ప్రత్యేకగా అనంత పద్మనాభ స్వామి అలంకారంలో బంగారు గణపతిని ఏర్పాటు చేశారు. అలాగే వీధులలో తమకు తగ్గట్టుగా విగ్రహాలను మూడు అడుగుల నుంచి పది అడుగుల ఎత్తు గల విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. నగరంలోని మున్సిపల్ మైదానం పాత బైపాస్, బిల్డప్, మరియాపురం తదితర ప్రాంతాల్లో వివిధ ఆకారాల వినాయక విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.





అనంత పద్మనాభ స్వామి ఆకారంలో



విద్యా విధానం సక్రమంగా ఉంటేనే దేశాభివృద్ధి

కడప, ఎర్రముక్కపల్లె : విద్యావిధానం సక్రమంగా ఉంటేనే దేశాభివృద్ధి జరుగుతుందని ఇంటర్మీడియట్ విద్య ఆర్జేడీ సుగుణమ్మ పేర్కొన్నారు. కడప ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమెమాట్లాడుతూ విద్యార్థి దశలో కష్టపడితే తర్వాత ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ మస్తాన్‌సాహెబ్ ప్రసంగించారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ అధ్యాపకుల రాష్ట్ర అధ్యక్షుడు రామక్రిష్ణారెడ్డి, ఎక్సైజ్ సీఐ వెంకటరమణ, అధ్యాపకులు ఏ.రామంజులరెడ్డి, నీలవేణి, శ్రీవాణి పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఆర్జేడీ సుగుణమ్మ

రాయలసీమ అభివృద్ధిపై నిర్లక్ష్యం తగదు

ఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు అమ్మిరెడ్డినాగేంద్రరెడ్డి

కడప, ఎర్రముక్కపల్లె : వెనుకబాటు తనానికి గురైన రాయలసీమ ప్రాంతంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే సహించమని ఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు అమ్మిరెడ్డినాగేంద్రరెడ్డి హెచ్చరించారు. కడప బాలాజీ ఎంబీఏ కళాశాలలో రాయలసీమ అభివృద్ధి పాలకలు నిర్లక్ష్యం. అనే అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1937 శ్రీభాగ్ ఒప్పందం నుంచి విభజన చట్టంలోని అంశాలు ప్రస్తుత పాలకులు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. పాలకులు కేవలం అభివృద్ధి అంతా అమరావతికే కేంద్రీకరిస్తూ సీమను అన్యాయం చేస్తున్నారని తెలిపారు. రాయలసీమ అభివృద్ధిపై అందరం ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా పాలకులు విభజన చట్టంలోని అంశాలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రొఫెసర్లు లక్ష్మీ, సంపత్‌కుమార్, నరసింహా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మట్కాతో జీవితాలు నాశనం



మాట్లాడుతున్న డీఎస్పీ

కడప, క్రైం : మాట్కా జీవితాలను నాశనం చేస్తుందని కడప డీఎస్పీ షేక్‌మాసూమ్ బాష అన్నారు. పరివర్తన కార్యక్రమంలో భాగంగా ఒన్‌టౌన్ సీఐ టీ.వి. సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం కడప ఎర్రముక్కపల్లెలో కళాజాగృతి బృందంతో నాటక ప్రదర్శన ఇచ్చారు. ఈ కార్యక్రమానికి డీఎస్పీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్పీ బాబూజీ చేపట్టిన పరివర్తన కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ తోడ్పాటు ఉండాలన్నారు. మట్కా వల్ల వారి కుటుంబాలు రోడ్డున పడడంతో పాటు సమాజంలో వారి పట్ల గౌరమర్యాలు ఉండవన్నారు. జిల్లాను మట్కా రహిత బీటర్ల పై నిఘా కొనసాగుతుందని ప్రతి మట్కా నిర్వహకుడు పరివర్తనం చెందాలన్నారు. ఈ సందర్భంగా ఎస్‌బీ ఈఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, మాట్లాడుతూ మట్కా వదలి కుటుంబ సభ్యులతో సంతోషంగా జీవించాలన్నారు. అనంతరం కళాజాగృతి బృందం మట్కా నిర్మూలనపై నాటక ప్రదర్శన ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాజాగృతి, ఎస్సై సిరాజుద్దీన్1, ఒన్‌టౌన్ ఎస్సై హుస్సేన్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ప్రకాశం పంతులు ఎంతో గొప్పవారు

కడప కోటిరెడ్డిసర్కిల్: ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరు ప్రకాశం పంతులు 146వ జయంతి సందర్భంగా టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి వికాస్ హరిక్రిష్ణ, నగర అధ్యక్షుడు జిలానీబాష కడప నగరం 7 రోడ్ల సర్కిల్‌లో గల టంగుటూరు ప్రకాశం పంతులు విగ్ర హానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వికాస్ హరిక్రిష్ణ మాట్లా డుతూ ఆంధ్రకేసరిగా తెలుగు ప్రజలకు ఎంతో సుపరిచితులైన టంగుటూరు ప్రకాశం పంతులు ఎంతో గొప్పవారని, స్వాతంత్ర్య కాంక్షను ప్రజల్లో కలిగించారన్నారు. నగర అధ్యక్షుడు జిలానీ బాష మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి ప్రకాశం పంతుల గొప్పతనానికి రాష్ట్ర ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ప్రకాశం పంతులు జయంతిరోజును రాష్ట్రపండుగగా ప్రకటించారన్నారు. కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్రకేసరికి నివాళులర్పిస్తున్న వికాస్‌హరి

రిమ్స్‌లో చికిత్స పొందుతూ వరలక్ష్మి మృతి

సింహాద్రిపురం: బి చెర్లోపల్లె వాసి ఎం వరలక్ష్మి (35) రిమ్స్‌లో చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందింది. సింహాద్రిపురం ఎస్‌ఐ సంజీవరెడ్డి సమాచారం మేరకు వరలక్ష్మి 11న క్రిమిసంహారిణి తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లింది. ఆమెను చికిత్స నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్‌ఐ తెలిపారు. ఆమె క్రిమిసంహారిణి తాగేందుకు భర్త ఓబులేసు వివాహేతర సంబంధమే కారణమని వివరించారు. వరలక్ష్మిని వేధిస్తుండడంతో ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. వరలక్ష్మి తండ్రి ఫిర్యాదు పై ఓబులేసు, మరో ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

విగ్రహ ఏర్పాటుకు అనుమతించం

ముతుకూరులో సీఐ కౌన్సెలింగ్ ● పండుగ సామరస్యంగా చేసుకోవాలి : సీఐ

వేంపల్లె: ముతుకూరులో వినాయక విగ్రహం ఏర్పాటుకు అనుమతిచ్చేది లేదని పులివెందుల రూరల్ సీఐ రామకృష్ణుడు స్పష్టం చేశారు. వినాయక విగ్రహం ఏర్పాటు విషయంలో వివాదం రేగడంతో ఇరువర్గాలను వేంపల్లె పోలీస్‌స్టేషన్‌కు పిలిపించారు. సీఐ ప్రస్తుతం గ్రామంలో వివరాలను అడిగి తెలుసుకున్నారు. వివాదంపై విచారించారు. చిన్న చిన్న సంఘటనలకు వివాదం సృష్టించడం మంచిదికాదని హెచ్చరించారు. గ్రామంలోని ముఖ్యనేతలంతా సామరస్యంగా చేసుకుంటామని ఐక్యంగా ముందుకు వస్తే అప్పుడు ఆలోచిస్తామని అంత వరకు అనుమతించేది లేదని సీఐ వారితో చెప్పారు. ఒకవేళ అందరూ కలిసి వచ్చినా డీఎస్పీ అనుమతి కోరాల్సి ఉంటుందని ముతుకూరు వాసులకు స్పష్టం చేశారు. ఇప్పటి వరకు అలవలపాడులో కూడా వినాయక విగ్రహానికి అనుమతి ఇవ్వలేదని సీఐ పేర్కొన్నారు.



ముతుకూరు వాసులతో మాట్లాడుతున్న సీఐ రామకృష్ణుడు

సామరస్యంగా పండుగ చేసుకోవాలి

వినాయక చవితి, బక్రీదు పండుగలను సామరస్యంగా చేసుకోవాలని సీఐ రామకృష్ణుడు శాంతికమిటీ సభ్యులకు సూచించారు. వేంపల్లె పోలీస్‌స్టేషన్‌లో వేంపల్లె పంచాయితీ పరిధి శాంతి కమిటీ సభ్యులతో బుధవారం నిర్వహించిన సమావేశంలో సీఐ మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి కమిటీ సభ్యులు కృషి చేయాలని కోరారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. అన్ని అనుమతులు తీసుకున్న నిర్వాహకులే వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనుమతులు లేకుండా విగ్రహాలను ఏర్పాటు చేయకూడదని సూచించారు. ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే నిర్వాహకులదే బాధ్యత అన్నారు. మూడు, ఐదు రోజుల్లోపు నిమజ్జనం పూర్తిచేయాలని తెలియజేశారు. ఎస్‌ఐలు చలపతి, నరేంద్రకుమార్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఉపసర్పంచు మునీర్

వేంపల్లె: ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని డీఆర్‌డీఏ అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ నాగరాజు, వేంపల్లె ఉపసర్పంచు మునీర్, టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షబ్బీర్ పేర్కొన్నారు. స్థానిక షాదీ ఖానాలో వేంపల్లె పంచాయితీ ఈఓ నాగభూషణంరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన జాగృతిలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హాజరైన అధికారులు, ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని వాటిని ఉపయోగించుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. చంద్రన్న బీమా పేద కుటుంబాలకు ఎంతో ఆసరాగా ఉంటుందన్నారు. సాధారణ మరణమైతే రూ. 2లక్షలు, ప్రమాదమరణమైతే రూ. 5లక్షలు పరిహారం అందుతుందన్నారు. ఇప్పటి వరకు చంద్రన్న బీమా చేయించుకోని వారు కొత్తగా నమోదు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్య, ఉపాధి, వ్యవసాయ, వెలుగు తదితర శాఖల ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాల గురించి ఆయా అధికారులు తెలియజేశారు. స్థానిక గాజులపేటకు చెందిన కోనేటి అంజి మృతిచెందడంతో చంద్రన్న బీమా పథకం ద్వారా ఆయన సతీమణి భాగ్యలక్ష్మికి రూ. 5లక్షల చెక్కును పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో దేవస్థాన ఛైర్మన్ ఎద్దుల కొండ్రాయుడు, వెలుగు ఏపీ వసంతకుమారి, ఏపీఎం ఖాదర్‌వల్లి, ఏఓ జ్యోత్స్న, ఏపీఓ పుష్పలత, ఎంఈఓ ప్రభావతి, హెచ్‌ఎం మేరీ, ఐకఆర్డీ యశోద, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రత్నకుమారి, డ్వాక్రా మహిళలు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

ఐఓఎల్ స్కానింగ్ యంత్రాన్ని అందించండి

కలెక్టర్‌ను కోరిన ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్



జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న హేమాద్రిరెడ్డి

పులివెందుల టౌన్: పులివెందుల ఏరియా ఆస్పత్రికి ఐఓఎల్ స్కానింగ్ యంత్రాన్ని మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ బాబూరావు నాయుడును ఏరియా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ హేమాద్రిరెడ్డి కోరారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో హేమాద్రిరెడ్డి కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందించారు. పులివెందుల ఏరియా ఆస్పత్రిలో సామాన్య ప్రజలకు వైద్యం అందించేందుకు అన్ని విధాలా కృషిచేస్తున్నామన్నారు. ఇక్కడ అవసరమైన పరికరాలను, డాక్టర్లను సమకూర్చేందుకు తన వంతు కృషిచేస్తున్నానన్నారు. పేదలకు కంటి పరీక్షలు నిర్వహించేందుకు ఐఓఎల్ స్కానింగ్ యంత్రం అవసరం ఉందన్నారు. ప్రస్తుతం రాజారెడ్డి ఆస్పత్రిలో ఈ యంత్రం ఉందన్నారు. అక్కడే కంటి పరీక్షలు నిర్వహించి ఆపరేషన్లు కూడా చేస్తున్నారన్నారు. కానీ ఈ యంత్రం లేక ప్రభుత్వ ఆస్పత్రిలో కంటి పరీక్షలు, ఆపరేషన్లు జరగడం లేదన్నారు. రిమ్స్‌లో ఉన్న యంత్రాన్ని గానీ, కొత్త యంత్రాన్ని గానీ సమకూర్చాలని కలెక్టర్‌ను కోరానన్నారు. అందుకు కలెక్టర్ స్పందిస్తూ తప్పకుండా పులివెందుల ఏరియా ఆస్పత్రికి ఐఓఎల్ స్కానింగ్ యంత్రాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారన్నారు. పులివెందుల ఏరియా ఆస్పత్రి అభివృద్ధి కోసం, పేద ప్రజలకు వైద్యం అందేందుకు అన్ని విధాలా కృషిచేస్తున్నామన్నారు.

పల్లెనిద్రపై అవగాహన సదస్సు

తొండూరు: మండలంలోని అన్ని శాఖల అధికారులకు పల్లెనిద్రపై సమావేశం నిర్వహించినట్లు ఎంపీడీఓ మల్లీశ్వరి తెలిపారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎంపీడీఓ తెలిపారు. వచ్చేనెల రెండో సోమవారం అన్ని గ్రామ పంచాయితీల్లో ఆ గ్రామాల్లో ఉన్న సమస్యలను నివేదిక తయారుచేసుకుని సర్పంచు, గ్రామ ప్రజలు అడిగి సమస్యలేమైనా ఉంటే ఒక నివేదిక రూపంలో తయారుచేసుకుని కలెక్టర్‌కు పంపుతామన్నారు. కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

తరలుతున్న వినాయకుడు

లింగాల: శుక్రవారం వినాయక చవితి పండుగ పురస్కరించుకుని మండలంలోని అన్ని గ్రామాల్లో వేడుకలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే పట్టణాల నుంచి విగ్రహాలకు పల్లెలకు తరలిస్తున్నారు. ఈ వేడుకలు మూడు రోజులు నిర్వహించనున్నారు. పోలీసులు కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా విగ్రహ కమిటీ నిర్వాహకులకు కౌన్సెలింగ్ నిర్వహించారు.

'సీబీఆర్'లో నిమజ్జనం చేయరాదు

పులివెందుల టౌన్: వినాయక చవితి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసుకున్న విగ్రహాలను సీబీఆర్ డ్యాంలో నిమజ్జనం చేయరాదని పీబీసీ ఈఈ కిరణ్‌కుమార్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీబీఆర్ డ్యాం నుంచి నిత్యం తాగునీటి కోసం 7 పథకాల నుంచి అనంతపురం, కడప జిల్లాలకు తాగునీటిని పంపింగ్ చేసుతన్నారన్నారు. కావున వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు వినాయకుడిని డ్యాంలో నిమజ్జనం చేయరాదని, ఇందుకు కమిటీ నిర్వాహకులు సహకరించాలన్నారు.

కుక్కల బెడదపై చర్యలు

పులివెందుల టౌన్: మున్సిపాలిటీ పరిధిలో వందల సంఖ్యలో కుక్కల బెడద తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ కమిషనర్ మధుసూదనరెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించి పట్టణంలో ప్రత్యేక బృందాలతో కుక్కలను పట్టి వాటిని అడవిలో వదిలే చర్యలు తీసుకుంటున్నామన్నారు. బుధశారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో తిరుగుతున్న కుక్కలను పట్టుకున్నారు. మున్సిపాలిటీలో కుక్కలు సంచరించకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం సాగింది.

దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



వేంపల్లెలో విలేకరులతో మాట్లాడుతున్న ముస్లిం మైనార్టీ నేతలు

వేంపల్లె: నంద్యాల ఉప ఎన్నిక సందర్భంగా కౌన్సిలర్ అబ్దుల్‌పై దాడి చేసి ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసిన టీడీపీ నేతలపై చర్యలు తీసుకోవాలని వైసీపీ ముస్లిం మైనార్టీ నేతలు డిమాండ్ చేశారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆ పార్టీ మండల ముస్లిం మైనార్టీ కన్వీనర్ మునీర్, మాజీ కోఆప్షన్ సభ్యులు సాధక్‌వల్లి, షేక్షావల్లి, ఎంపీటీసీలు హబీబ్, టోపీవల్లి, మాజీ ఉపమండలాధ్యక్షుడు టిబాషు విలేకరులతో మాట్లాడుతూ ఓట్ల కోసం అరాచకానికి పాల్పడడం టీడీపీ నేతలకు తగదన్నారు. ముస్లిం మైనార్టీల మనోభావాలను దెబ్బతీయాలని చూస్తే తీవ్ర పరిణామాలుంటాయని వారు హెచ్చరించారు. మొదటి నుంచి చంద్రబాబునాయుడు, టీడీపీ నేతలు ముస్లింలకు వ్యతిరేకంగానే ఉన్నారని, దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోకపోతే ఆందోళనచేస్తామని స్పష్టం చేశారు.

మొండిబకాయిలు వసూలు చేయండి

సింహాద్రిపురం: విద్యుత్ మొండి బకాయిలు వసూలు చేయాలని ఏడీఈ శ్రీకాంత్ సిబ్బందికి సూచించారు. బుధవారం సింహాద్రిపురం సబ్ స్టేషన్‌లో విద్యుత్ సిబ్బంది సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సంస్థకు రావాల్సిన ఓవర్‌లోడ్ బకాయిలు, సాధారణ బకాయిలు, ఎస్సీ కాలనీ బకాయిలను రాబట్టేందుకు కృషిచేయాలని సూచించారు. మండలంలో ఇప్పటికే వినియోగదారులు స్వచ్ఛందంగా ఓవర్‌లోడ్ బకాయిలను చెల్లించారు. ఇంకా మిగిలిన బకాయిలను వెంటనే రాబట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఏఈ రమేష్‌కుమార్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సినిమా గ్రిడ్

పులివెందుల	
మారుతి	: ఫిదా
లక్ష్మీ	: ఆనందోబ్రహ్మ
రాఘవేంద్ర	: లై
శ్రీనివాస	: జయ జానకి నాయక
సుజాత	: వివేకం
వేంపల్లె	
తిరుమల	: శమంతకమణి
వెంకటేశ్వర	: ఫిదా
నూర్జహాన్	: గౌతంనంద

లౌకిక ప్రజాస్వామ్యంపై దాడి చేస్తే సహించం

బ్రహ్మంగారిమఠం : లౌకిక ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే విధంగా సామాజిక కార్యకర్తలపై ఆర్ఎస్ఎస్, ఏపీఈపీ, బీజేపీ మతోన్మాదులు చేసే దాడులను తిప్పికొడదామని అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు అప్సర్ పేర్కొన్నారు. బుధవారం బి.మఠంలో మతోన్మాదులకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. విద్య, వైద్యం, ఉపాధి హక్కులకోసం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా లాంగ్‌మార్చ్ ఉద్యమాలు నిర్వహిస్తున్నామని, ఈయాత్ర పశ్చిమబెంగాల్‌కు చేరుకుంటుందన్నారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి ఈశ్వరయ్య, జి మద్దిలేటి, నారాయణ, ప్రభాకర్, వెంకటేష్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ రుణాలకు రాజకీయ గ్రహణం

చాపాడు: నిరుద్యోగుల సబ్సీడీ రుణాలకు రాజకీయ గ్రహణం పట్టింది. దీంతో లబ్ధిదారుల ఎంపిక ఒక ప్రహసనంగా మారింది. ప్రభుత్వం ఎంపిక చేసిన లబ్ధిదారుల వివరాలను ఆన్‌లైన్‌లో ఉంచేందుకు ఈనెల 21వ తేదీ చివరి రోజుగా నిర్ణయించింది. ఈ నిర్ణీత కాలంలో అధికారులు లబ్ధిదారుల ఎంపికను చేయలేకపోయారు. అందువల్ల ఆయా కార్పొరేషన్లకు లబ్ధిదారుల వివరాలను పంపలేకపోయారు. దీంతో ఒక్క నిరుద్యోగికి కూడా సబ్సిడీ రుణం వచ్చే అవకాశం లేకుండా పోయింది. ప్రభుత్వం నిర్ణయించిన తేదీ ముగిసింది. నిరుద్యోగులు ఎంతగానో ఆశగా ఎదురుచూస్తున్న సబ్సిడీ రుణాలు వచ్చే పరిస్థితులు లేవు. దీంతో వారు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం మండలానికి బీసీలకు 43, ఎస్సీలకు 35, ఎస్టీలకు 4, మైనార్టీలకు 15, కాపులకు 30 యూనిట్లను మంజూరు చేసింది. వీటికోసం సుమారు 650 మంది దరఖాస్తులు చేసుకున్నారు. ఈనెల 8న నిరుద్యోగులకు అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు ప్రభుత్వం మండలస్థాయిల జన్మభూమిని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ కన్వీనర్‌గా ఎంపీడీవో రాందాసు, సభ్యులుగా మండలాధ్యక్షురాలు వెంకటలక్షుమ్మ, జడ్పీటీసీ బాలనరసింహారెడ్డి, సోమాపురం, మడూరు ఎంపీటీసీలు లక్ష్మీదేవి, వెంకటసుబ్బయ్య, నాగులపల్లె, ఖాదర్‌పల్లె, చియ్యపాడు గ్రామ సర్పంచులు ఓబులేసు, నాయబ్‌రసూల్, లక్ష్మినారాయణ రెడ్డిలు, సోషల్ వర్కర్లుగా రవీంద్ర, మోహన్, రామమోహన్‌లు ఉన్నారు. ఎంపీపీ, జడ్పీటీసీ వైసీపీకి చెందినవారు. మిగిలిన వారంతా టీడీపీకి చెందినవారు. ఇంటర్వ్యూల తర్వాత వరుసగా నాలుగు రోజులు సెలవులు రావడం, మధ్యలో అధికారులు సెలవులు పెట్టడంతో లబ్ధిదారుల ఎంపికకు అసౌకర్యం ఏర్పడింది. మండలంలో బీసీలు సుమారు 3,500 కుటుంబాలు, ఎస్సీలు 4వేల కుటుంబాల వారు ఉన్నారు. వీరి జనాభాకు తగిన విధంగా యూనిట్లు మంజూరు కాలేదు. అందువల్ల రుణాల కోసం డిమాండ్ ఏర్పడింది. ఎవరిని ఎంపిక చేయాలో కమిటీవారికి తలనొప్పిగా మారింది. జిల్లా అధికారులు చాలీచాలని యూనిట్లను మంజూరు చేశారు. జిల్లా అధికారులు గడువు తేదీ మళ్లీ కొద్దిరోజులు పొడిగించాలని నిరుద్యోగులు కోరుతున్నారు.



ఇంటర్వ్యూకోసం క్యూలో ఉన్న నిరుద్యోగులు (ఫైల్‌ఫొటో)

● ఎంపీడీవో వివరణ

ఈ విషయమై ఎంపీడీవో రాందాసును వివరణ కోరగా జన్మభూమి కమిటీవారు లబ్ధిదారుల ఎంపికను పూర్తి చేస్తే లిస్టును పంపేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఈనెల 21వ తేదీ చివరి తేదీ ముగిసిందన్నారు.

మరుగు గుంతలపై చర్యలు తీసుకోండి



మున్సిపల్ కమిషనర్ నరసింహులుకు వినతి పత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

మైదుకూరు : పట్టణంలోని సీతారామాంజపురం, ఇందిరమ్మకాలనీ, శ్రీరామ్‌నగర్ తదితర ప్రాంతాల్లో మరుగుకుంటలు ఉన్నాయని, తగిన చర్యలు తీసుకోవాలని సీపీఐ నాయకులు పి.శ్రీరాములు, టీపీ నరసింహులు, బీవి శ్రీనివాసులు, జేసీ చెన్నయ్య, సంజీవమూర్తి తదితరులు కలసి కమిషనర్ కృష్ణారెడ్డికి వినతి పత్రం అందచేశారు. ఖాళీ ప్రదేశాలల్లో నీళ్ల నిలవడం వల్ల దోమల వ్యాప్తి చెంది వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, స్థల యజమానుల అడ్రస్సు, ఫోన్ నెంబర్లు కూడా ఇస్తున్నామని, వారిపై తగిన చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఇందిరమ్మకాలనీ పోయే దారిలో లోతట్టు బావి ఉందని, దానికి రక్షణ గోడ ఏర్పాటు చేయాలని కోరారు.

వినాయక చవితి పండుగను ప్రశాంతంగా జరుపుకోండి



సమావేశంలో మట్లాడుతున్న ఎస్ఐ శివశంకర్

చాపాడు: మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు వినాయక చవితి పండుగను ప్రశాంతంగా చేసుకోవాలని ఎస్ఐ శివశంకర్ తెలిపారు. పోలీసు స్టేషన్‌లో బుధవారం పండుగను పురస్కరించుకొని సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మసీదుల దగ్గర విగ్రహాలు పెట్టవద్దన్నారు. గ్రామస్తులు అంతా ఐకమత్యంతో పం డుగను జరుపుకోవాలన్నారు. విగ్రహాల ఏర్పాటుకు తప్పకుండా అనుమతి తీసుకోవాలన్నారు. పోలీసులు అన్ని గ్రామాలు అందుబాటులో ఉండి సహకరిస్తామన్నారు. సమావేశంలో చాపా డు, సీతారామపురం, విశ్వనాథపురం, చియ్యపాడు తదితర గ్రామాల కమిటీసభ్యులు పాల్గొన్నారు.

పాముకాటుకు వ్యక్తి మృతి

బ్రహ్మంగారిమఠం : మండలంలోని మద్దిరెడ్డిపల్లెకు చెందిన లెక్కల సుబ్బిరెడ్డి(52) అనే వ్యక్తి పాముకాటుకు గురై మృతి చెందినట్లు హెడ్‌కానిస్టేబుల్ రాజు తెలిపారు. వివరాల మేరకు మద్దిరెడ్డిపల్లెలో నివాసం ఉంటున్న లెక్కల సుబ్బిరెడ్డి భార్యతోపాటు పొలానికి నీరు కడుతుండగా పొలంలో ఉన్న గట్టుపై నుంచి పాము ఎడమచేతికి కాటువేసిందని, వెంటనే కడప ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు వారు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కొరకు కడప రిమ్స్‌కు తరలించామన్నారు.

రిమ్స్‌లో చికిత్స పొందుతూ మహిళ మృతి

సింహాద్రిపురం: బి.చెర్లోపల్లె వాసి ఎం వరలక్ష్మి (35) రిమ్స్‌లో చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందింది. సింహాద్రిపురం ఎస్ఐ సంజీవరెడ్డి సమాచారం మేరకు వరలక్ష్మి 11న క్రిమిసంహారిణి తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లింది. ఆమెను చికిత్స నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్ఐ తెలిపారు.

సినిమాగైడ్

మైదుకూరు	
విజయ్	: లై
భారత్	: నేనే రాజు నేనే మంత్రి
వెంకటేశ్వర	: జయ జానకి నాయక
ఖాజీపేట	
రాజ్	: జయ జానకి నాయక
దువ్వూరు	
రాయల్	: నేనే రాజు నేనే మంత్రి

నిరుద్యోగులను మోసం చేసిన ముఖ్యమంత్రి

బ్రహ్మంగారిమఠం : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల ప్రచారంలో నిరుద్యోగభృతి, ఇంటికో ఉద్యోగం కల్పిస్తామని యువతకు ఇచ్చిన హామీలను విస్మరించి మోసం చేశారని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ అప్సర్ పేర్కొన్నారు. బుధవారం బి.మఠంలో జరుగుతున్న 3వ రోజు ఏఐవైఎఫ్ శిక్షణా తరగతులకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలుపైనే అవుతున్నా, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను ఏ ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. టీటీడీలో 6వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేయాలన్నారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి ఈశ్వరయ్య మాట్లాడుతూ జిల్లాలో యువతకు ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, ఉక్కుపరిశ్రమను ఏర్పాటు చేస్తే నిరుద్యోగసమస్య తీరుతుందన్నారు. ఈ శిక్షణ తరగతులకు సీపీఐ సీనియర్ నేత మద్దినేని వెంకయ్య , ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శి మద్దిలేటి, జిల్లా ఉపాధ్యక్షుడు నారాయణ, వెంకటేష్, ప్రభాకర్, మహేష్, హృదయనాథ్ తదితరులు పాల్గొన్నారు.

పందులను తరలించక పోతే కఠిన చర్యలు



పందుల యజమానులతో మాట్లాడుతున్న అధికారులు

మైదుకూరు : పలు మార్లు చెప్పినా పందులను పట్టణ వెలుపలికి తరలించడం లేదని, ఇది చివరి అవకాశమని లేక పోతే కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనరు కృష్ణారెడ్డి, పారిశుధ్యపు అధికారి శ్రీనివాసరెడ్డిలు పందుల యజమానులను హెచ్చరించించారు. బుధవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో నివాసం ఉంటున్న పందుల యజమానుల ఇళ్ల వద్దకు వెళ్లి వారికి హెచ్చరికలు చేశారు. గతంలో పందులను ఇతర ప్రాంతాలకు తరలిస్తే మేమెలా బతకాలంటూ అడ్డుకున్నారని, త్వరలో తరలిస్తామని చెప్పి ఇంత వరకు తరలించలేదని, కావాలంటే మీకు ఇతర జీవనోపాది కల్పిస్తామని,అందుకు దరఖాస్తులు పెట్టుకోవాలని పందుల యజమానులను కోరారు.

టీడీపీ ప్రభుత్వంలో ముస్లింలకు పెద్దపీట



మున్నీర్ అహమ్మద్‌ను సన్మానిస్తున్న పుట్టా,రెడ్యం

ఖాజీపేట: తెలుగుదేశం ప్రభుత్వంలో ముస్లింలకు పెద్దపీట వేసి వారి అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని మైదుకూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పుట్టాసుధాకర్ యాదవ్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రెడ్యం వెకంట సుబ్బారెడ్డిలు పేర్కొన్నారు. మండల పరిధిలోని సర్వర్‌ఖాన్‌పేటకు చెందిన మాజీ సర్పంచ్ మున్నీర్ అహమ్మద్ వారి కుటుంబ సభ్యులు హజ్‌యాత్రకు బయలు దేరారు. ఈ సందర్భంగా మిత్రులకు శ్రేయోభిలాసులకు, బంధువులకు విందు ఏర్పాటు చేశారు. ఈ విందులో వారు పాల్గొని మున్నీర్ అహమ్మద్ కుటుంబ సభ్యులను పుట్టా, రెడ్యం ఆయన సతీమణి లక్ష్మీప్రసన్న ఘనంగా సన్మానించారు. క్షేమంగా వెళ్ళి దైవాను గ్రహం పొంది లాభంగా తిరిగి రావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అద్యక్షుడు రెడ్యంచంద్రశేఖర్‌రెడ్డి, దేశంనేతలు బండివెంకటేశు, రెడ్యంఆదినారాయణరెడ్డి, మామిళ్ళ క్రిష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనానికి నీళ్లు కరవు



వెలవెలబోతున్న గురప్పస్వామి చెరువు



డెడ్‌స్టోరేజీలో మైలవరం జలాశయం

మైలవరం: హిందువులు నిర్వహించుకునే ముఖ్యమైన పండుగ వినాయక చవితి. ఈ పండుగను వాడవాడలా హిందు, ముస్లింలు కలిసి నిర్వహించుకోవడం ఆనవాయితీ. గ్రామాల్లో సైతం వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి ఘనంగా పండుగ చేయడం, చివరలో గణనాయకున్ని నిమజ్జనం చేసేందుకు చెరువులు, నదులకు వెళుతుంటారు. కాగా ఈ ఏడాది నిమజ్జనానికి నీళ్లు కరువయ్యాయి. మండల పరిధిలోని చెరువులు, బావులు వర్షాలు లేక ఈ ఏడాది వెలవెలబోతున్నాయి. దీంతో వినాయక చవితి సందర్భంగా విగ్రహాలను ఎక్కడ నిమజ్జనం చేయాలో దిక్కుతోచక గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, భక్తులు ఆందోళనకు గురవుతున్నారు. మూడేళ్లుగా మైలవరం జలాశయంలో నీళ్లలేక అధికారులు నిమజ్జనాన్ని నిలిపివేశారు. పూర్వం పట్టణాల్లో మాత్రమే వినాయక చవితి వేడుకలను నిర్వహించేవారు. ప్రస్తుతం అన్ని గ్రామాల్లో వేడుకలు నిర్వహిస్తున్నారు. మండలంలో మైలవరం జలాశయం, గురప్పని చెరువు, తలమంచిపట్నం, బెస్తవేముల, తదితర గ్రామాల్లోని చెరువులు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. ఆయా చెరువుల్లో వినాయక విగ్రహాలను గతంలో నిమజ్జనం చేసేవారు. సంబంధిత గ్రామాల్లో ఏర్పాటు చేసిన విగ్రహాలే కాక చుట్టుపక్కల విగ్రహాలను కూడా ఆయా చెరువుల్లో నిజ్జనం చేసేవారు. ఈ ఏడాది ఆ పరిస్థితి లేదు. సరైన వర్షాలు పడకపోవడంతో చెరువుల్లోకి నీరు రావడంలేదు. మూడేళ్లగా మండలం నుంచి పెద్దముడియం మండలం లోని కుందూ వద్ద వినాయక విగ్రహాలను నిమజ్జనం చేస్తున్నారు. ఈ ఏడాది కూడా నిమజ్జనానికి పెద్దముడియం మండలానికి వెళ్లాల్సిందేనని ఉత్సవ కమిటీ నిర్వాహకులు చెబుతున్నారు.

పునరావాస కేంద్రాలకు పాత పేర్లే పెట్టాలి

కొండాపురం: ఇది వరకు ఏ గ్రామంలో ఉన్నామో ఆ పంచాయితీ పేరే పునరావాస కేంద్రాలకు పెట్టాలని సుగుమంచిపల్లె, దత్తాపురం, చౌటిపల్లె గ్రామస్థులు కోరారు. ఇప్పటికే కలెక్టర్‌కు ఒక పర్యాయం గ్రామస్తులు అర్జీలు ఇవ్వడంతో ఈ మేరకు బుధవారం అధికారులు గ్రామసభ నిర్వహించారు. జమ్మలమడుగు డీపీఎల్వో దివాకర్ రెడ్డి సుగుమంచిపల్లెలో సభ నిర్వహించారు. గ్రామంలో నివాసముంటున్న దత్తాపురం గ్రామస్థులు తమ గ్రామానికి దత్తాపురం పేరునే పునరావాస కాలనీకి పెట్టాలని అధికారులను కోరారు. శెట్టివారిపల్లె పునరావాస కాలనీలో నివాసముంటున్న చౌటిపల్లె గ్రామస్థులు కాలనీకి తమ గ్రామం పేరే పెట్టాలని అధికారులను కోరారు.



మా గ్రామం పేరే పెట్టాలని చేతులెత్తుతున్న దత్తాపురం గ్రామస్థులు

ఎర్రగుడిలో సోషల్ ఎకనామిక్ సర్వే

కొండాపురం: ఎర్రగుడిలో సోషల్ ఎకనామిక్ సర్వే బుధవారం సాయంత్రం ప్రారంభమైంది. సర్వేను జమ్మలమడుగు ఆర్డీఓ దేవేందర్‌రెడ్డి పరిశీలించారు. తహసీల్దార్ల నేతృత్వంలో టీంలుగా ఏర్పడి సర్వే నిర్వహిస్తున్నారు. ఇప్పటికే మండలంలోని చామలూరులో ఈ సర్వే ప్రారంభమైంది. రెండో విడత ముంపు గ్రామాల్లో మొత్తం 8 గ్రామాల్లో సర్వే చేయాల్సి ఉండగా ఈ రెండు గ్రామాల్లో మాత్రమే గ్రామస్థులు అంగీకరించడంతో సర్వే నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రభాకర్‌రెడ్డి, ఇతర తహసీల్దార్లు పాల్గొన్నారు.



సర్వే నిర్వహిస్తున్న అధికారులు

సీటీ-100 బైక్ ప్రారంభం

జమ్మలమడుగు రూరల్: స్థానిక తాడిపత్రి రోడ్డులో బజాజ్ షోరూం వద్ద బుధవారం మధ్యాహ్నం ఎలక్ట్రిక్ స్టార్ట్ కలిగిన సరికొత్త సిటి100 వాహనాన్ని స్థానిక ఆంధ్రాబ్యాంకు మేనేజర్ అనిల్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూం యజమాని మహేంద్రరెడ్డి మాట్లాడుతూ ఆటో మొబైల్ తయారీ సంస్థ కమ్యూటర్ శ్రేణిలో అత్యంత ప్రజాదరణ పొందిందన్నారు. వినియోగదారులు గ్రహించాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



బైకును ప్రారంభిస్తున్న ఆంధ్రబ్యాంకు మేనేజర్ అనిల్‌కుమార్

రైతులు గులాబీ పురుగును గమనించాలి

జమ్మలమడుగు రూరల్: పత్తి రైతులు గులాబీ పురుగును, దాని ఉధృతిని గమనించాలని వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ జి.కరుణాసాగర్, ప్రిన్సిపల్ సైంటిస్టు ఏరువాక సమన్వయకర్త అంకయ్యకుమార్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం జమ్మలమడుగు మండలం ఎస్.ఉప్పలపాడులో వారు పత్తి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పత్తిపంట ఈసారి బాగానే ఉందన్నారు. అయితే పత్తిపంటలో గులాబీ పురుగు ఉన్నప్పుడు వెంటనే గమనించాలన్నారు. వేసవిలో పత్తి పండించే రైతులు గులాబీ పురుగుమీద అప్రమత్తంగా ఉండాలన్నారు. దీని నివారణకు లింగాకర్షక బుట్టలను, ఎరలను ఎకరాకు 4 చొప్పున అమర్చాలని, పురుగు ఉత్పత్తి అధికమైనప్పుడు క్లోరిఫైరిపాస్ 25 ఎం.ఎల్. లేదా ప్రొఫినోపాస్ రెండు ఎంఎల్, కయోడికార్ఫ్ ఒక గ్రాము మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. మంచి ఫలితం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈవో శివకుమార్‌రెడ్డి, ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.



పత్తిపంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

నేడు మండల మీట్

కొండాపురం: కొండాపురం మండల సమావేశం ఉదయం 11 గంటలకు స్థానిక ఎంపీడీఓ సభాభవనంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ అమర్‌నాథరెడ్డి తెలిపారు. ఎంపీపీ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో ప్రధానంగా అన్ని సమస్యలపైన చర్చిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

చలో విజయవాడకు తరలిన వీఆర్ఏలు

జమ్మలమడుగు రూరల్: పాత బస్టాండు నుంచి వివిధ గ్రామాల వీఆర్ఏలు వేతనాల పెంపు తదితర సమస్యల పరిష్కారం కోరుతూ విజయవాడలో తలపెట్టిన రిలే నిరాహార దీక్షకు బుధవారం మధ్యాహ్నం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయవాడ అలంకార్ సెంటర్ లో రిలే నిరాహార దీక్షలు ప్రారంభం అవుతాయన్నారు. గత ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తిస్తామని, కనీస వేతనం రూ.15 వేలు ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు వాగ్దానం చేశారన్నారు. అధికారంలోకి వచ్చి మూడేళ్లు దాటుతున్నా ఇచ్చిన హామీ నెరవేర్చలేదన్నారు. అందుకోసం రాష్ట్రంలోని నలుమూలల నుంచి వీఆర్ఏలు సమస్యల సాధన కోసం విజయవాడకు తరలి వెళుతున్నట్లు వారు తెలిపారు.

చెత్త రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి

మైలవరం: వేపరాల పంచాయితీని చెత్తరహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు సర్పంచ్ కొండయ్య, రీసోర్స్ పర్సన్ మోహన్ తెలిపారు. బుధవారం వేపరాలలోని పలు వీధుల్లో రోడ్డుకు ఇరువైపుల చెత్తాచెదారం, పిచ్చిమొక్కలను తొలగించి చెత్తబండిలో వేసి చెత్తనుంచి సంపద తయారు చేసే కేంద్రానికి తరలించే కార్యక్రమం చేపట్టారు. సర్పంచ్ కొండయ్య ప్లాస్టిక్ కవర్లు కానీ, చెత్తాచెదారం ఇంటి బయట వేయకుండా ప్రతి ఇంటికీ పంచాయతీ అధికారులు పంపిణీ చేసిన తడి, పొడి చెత్తబుట్టల్లో వేసుకుని ఇంటి వద్దకు వచ్చే చెత్తబండిలో వేయాలని కోరారు. చెత్తనుంచి సంపద తయారు చేయు కేంద్ర, జిల్లా రోసోర్స్ పర్సన్ మోహన్, సర్పంచ్ కొండయ్య, పంచాయతీ కార్యదర్శి మాధవరెడ్డితోపాటు మరో పది మంది కార్మికులు చెత్తను తొలగించడంతోపాటు ఇండ్లవద్ద వారికి అవగాహన కల్పిస్తున్నారు.



చెత్తను తొలగిస్తున్న దృశ్యం

పాఠశాల అభివృద్ధికి కృషి

మైలవరం: పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల సంఖ్య పెంచేందుకు సంపత్‌కుమార్ కృషి చేశారని, ఇన్‌ఛార్జి ఎంఈఓ చిన్నయ్య తెలిపారు. బుధవారం చిన్నకొమెర్ల ప్రాథమిక పాఠశాలలో పని చేస్తూ బదిలీ అయిన ఉపాధ్యాయులు సంపత్‌కుమార్‌కు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ఎంఈఓ చిన్నయ్య మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి గత ఏడాది విద్యార్థులకు ఆంగ్లమాధ్యమాన్ని ప్రారంభించారన్నారు. కార్యక్రమంలో ఎస్సీ కాలనీ హెచ్ఎం జయరాజు, సీఆర్‌పీ సుబ్బరాయుడు, ఉపాధ్యాయులు సునంద, రేణుకా, లీలావతి పాల్గొన్నారు.



సంపత్‌కుమార్‌ను సన్మానిస్తున్న ఎంఈఓ, ఉపాధ్యాయులు

మట్కా పర్యవసానాలపై వ్యాసరచన పోటీలు

పెండ్లిమర్రి: మండల పరిధిలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం మట్కా, దాని పర్యవసానాలపై ఎస్ఐ రోషన్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారిని కడపనగరంలో జరిగే వ్యాసరచన పోటీలకు పంపామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మట్కా నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నామన్నారు.

జోరుగా ఇసుక అక్రమ రవాణా

పెండ్లిమర్రి: మండల పరిధిలోని సోగలపల్లె గ్రామ సమీపంలోని పాపాగ్నినది వద్ద నుంచి జోరుగా ఇసుక అక్రమ రవాణా సాగుతోంది. పగలు, రాత్రి తేడా లేకుండా ట్రాక్టర్లలో తరలిస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. ట్రాక్టర్ల వేగానికి అడ్డూఅదుపు లేదని, ఎక్కడ ప్రమాదాలు జరుగుతాయోనని భయమేస్తోందన్నారు. ఏరు దాటి రోడ్డుపైకి వచ్చేంత వరకు వేగానికి అదుపు లేదని తెలిపారు. ప్రభుత్వ ఇసుక క్వారీ మండలంలో ఎక్కడా లేకపోవడంతో ప్రస్తుతం అక్రమ రవాణా ఊపందుకుంది. ఇప్పటికే బోరుబావుల్లో నీటిమట్టం గణనీయంగా తగ్గిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఇసుక అక్రమ రవాణా ఇలాగే కొనసాగితే తాగునీటికి కష్టాలు తప్పవని సోగలపల్లె, తంగేడుపల్లె గ్రామాల ప్రజలు వాపోతున్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి.

కమలాపురం రూరల్	9618839425
వల్లూరు	7989554548
పెండ్లిమర్రి	9550811311
వీఎన్‌పల్లె	9490987063
సీకే దిన్నె	9866078351
చెన్నూరు	9966813830

చెన్నూరు అభివృద్ధికి రూ.100 కోట్లు

● త్వరలో రూ.11.50 కోట్లతో భూగర్భ డ్రైనేజీ పనులు ● నియోజకవర్గంలోనే ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు కృషి ● పుత్తా నరసింహారెడ్డి


భూగర్భ డ్రైనేజీ మ్యాపును పరిశీలిస్తున్న పుత్తా

చెన్నూరు: కమలాపురం నియోజకవర్గంలో ఏ మండలానికి ఇవ్వనన్ని నిధులు చెన్నూరు మండలానికి ఇవ్వడం జరిగిందని, ఐదేళ్ళు పూర్తియ్యేలోగా రూ.100 కోట్ల నిధులు వస్తాయని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పుత్తా నరసింహారెడ్డి అన్నారు. చెన్నూరుకు బుధవారం సాయంత్రం వచ్చిన ఆయన త్వరలో మండల కేంద్రంలో చేపట్టబోయే భూగర్భ డ్రైనేజీ విషయమై పంచాయతీరాజ్ డీఈ శివసాగర్‌రెడ్డి, ఏఈ సుధాకర్‌రెడ్డి, డ్రైనేజీ కోసం ప్రణాళిక సిద్ధం చేసిన హైదరాబాద్‌కు చెందిన కార్తికేయ అసోసియేట్స్ చైర్మన్ రమేష్‌తో మాట్లాడారు. అలాగే చెన్నూరులో ఏయే వీధులలో ఎలా ఏర్పాటు చేయాలి, నీటివాలు ఎలా ఉండాలి, తదితర విషయాలకు సంబంధించిన మ్యాపును పరిశీలించారు. అనంతరం పుత్తా మాట్లాడుతూ నివేదికను మంత్రితో పాటు సంబంధిత అధికారులకు నిధుల మంజూరు కోసం పంపడం జరుగుతుందని, త్వరలో పనులు కూడా మొదలవుతాయన్నారు. ఫలితంగా చెన్నూరు ప్రజలకు మురుగు సమస్య తొలగి ఆరోగ్యంగా వుంటారన్నారు. అలాగే మండలానికి గత పాలకులు ఇవ్వని నిధులు ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అడిగిందే తడవుగా ఇస్తున్నారని తెలిపారు. ఇప్పటికే హజ్‌హౌస్‌కు రూ.12 కోట్లు, ఆర్అండ్‌బీ రోడ్డుకు రూ.4కోట్లు, మండల గోదాముకు రూ.1.06 కోట్లు, గ్రామీణ వైద్యశాల భవనానికి రూ.2.06 కోట్లు, సిమెంటు రోడ్లు, గ్రావెల్‌రోడ్లు, నీరు-చెట్టు, దోబీఘాట్‌లు, శ్మశానాలకు ప్రహరీలు, పక్కాగృహాలు, రైతులకు సబ్సిడీతో ట్రాక్టర్లు, పరికోత మిషన్, అంగన్‌వాడీ భవనాలు, నీటిపథకాలు, పింఛనుల ఇలా కోట్లాది రూపాయలు వచ్చిందన్నారు. డ్వాక్రా మహిళలకు పదివేలు, రైతులకు రూ.50 వేల మేరకు రుణమాఫీ ఇలా ఎన్నో ప్రయోజనాలు నిధుల రూపంలో ఇవ్వడం జరిగిందన్నారు. ఇంకా అభివృద్ధి పనులకు నిధులు వస్తాయని మండల వ్యాప్తంగా ప్రతి గ్రామ పంచాయతీలో పూర్తిస్థాయిలో అభివృద్ధి పనులు జరిపించడమే తన లక్ష్యమన్నారు. ప్రజలు ఏ సమస్యలున్నా నిరభ్యంతరంగా చెప్పుకోవాలన్నారు.

నియోజకవర్గంలో ఉక్కు కర్మాగారం

విభజన చట్టంలో పొందుపరిచిన విధంగా కడపకు వచ్చే ఉక్కు కర్మాగారం కమలాపురం నియోజకవర్గంలోనే ఏర్పాటయ్యేందుకు కృషి చేస్తామని పుత్తా తెలిపారు. ఇప్పటికి ఆరువేల ఎకరాలు సేకరించడం జరిగిందన్నారు. ఓబులవారిపల్లె మండలం గాదెలలో వున్న ఇనుప ఖనిజం, పెండ్లిమర్రి మండలంలో ఇనుప ఖనిజం ఉక్కు కర్మాగారానికి ఉపయోగపడగలదన్నారు. పైగా రవాణా మార్గాలు, రైలు, విమాన, ఓడరేవులు అందుబాటులో వున్నాయని తెలిపారు. ఈ మేరకు త్వరలో కమిటీ వచ్చే అవకాశం వుందన్నారు.

దౌలతాపురం వద్ద ఇంటి స్థలాలు

మండలంలోని దౌలతాపురం వద్ద ఇంటి స్థలాలు లేని పేదలందరికి స్థలాలు ఇస్తామని ఇందుకోసం 280 మంది అర్హులుగా గుర్తించామన్నారు. అలాగే వీఆర్‌ఏలకు ఇస్తామన్నారు. ఆ ప్రాంతంలో ఓ మోడల్ కాలనీ ఏర్పాటు కాగలదన్నారు. అలాగే శాటిలైట్ సిటీ వద్ద హైవే రహదారిలో ఇళ్ళు కోల్పోయిన 115 మందికి అదే ప్రాంతంలోనే గదులు కేటాయిస్తామని, ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకుపోగా మూడు నాలుగు రోజుల్లో పరిశీలనకు రానున్నాయని తెలిపారు.

ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు

కర్నూలు జిల్లా నందికొట్కూరు వద్ద ఉన్న ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం ద్వారా కేసీకి నీరు వస్తుందన్నారు. ప్రస్తుతమున్న పీహెచ్‌సీని అప్‌గ్రేడ్ చేసి సీహెచ్‌సీగా మార్చినందున, మండలంలో పీహెచ్‌సీ ఏర్పాటు చేసుకోవాల్సివుందన్నారు. ఇందుకోసం రామనపల్లెలో ఏర్పాటు చేస్తే బాగుంటుందని డీఎంహెచ్‌వోతో పాటు వైద్య ఆరోగ్యశాఖ రాష్ట్ర అధికారులు, మంత్రితో కూడా మాట్లాడగలన్నారు. మరోకోటికి పీహెచ్‌సీ తరలిపోకుండా చూస్తామన్నారు. ఇప్పటికే మండల వ్యాప్తంగా దాదాపు 700 పక్కా గృహాల మేరకు ఇవ్వడం జరిగిందని, అన్ని ప్రారంభం కావాలన్నారు. ఎవరు కట్టుకోకపోయినా నెలరోజుల గడువు ఇవ్వాలన్నారు. ఆ తరువాత రద్దు చేసి ఇంకొకరికి ఇస్తామన్నారు. కార్యక్రమంలో కడప మార్కెట్‌యార్డు చైర్మన్ శివారెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కె.విజయభాస్కర్‌రెడ్డి, తహసీల్దార్ సత్యానందం, ఎంపీడీవో మహబూబ్‌బీ, ఈవోఆర్డీ పరమేశ్వర్‌రెడ్డి, ఇంజనీర్లు గోపాలక్రిష్ణ, గురురాజుప్రసాద్, కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ పి.వీరారెడ్డి, ఏపీఎం వెంకటరాధిక, ఏపీవో రేష్మ, సర్పంచులు బాష, సుదర్శన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మోహన్‌రెడ్డి, రామమూర్తిరెడ్డి, జాఫర్‌హుసేన్, ఆకుల ప్రసాద్ బాబు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పి.ప్రతాప్‌రెడ్డి, షబ్బీర్, ఖాజాహుస్సేన్, గౌస్‌పీర్, ముండ్ల నరసింహారెడ్డి, అల్లాడు రామశేఖర్‌రెడ్డి, సోమేసుల శ్రీను, పర్వత్‌రెడ్డి, కొండపేట సుధాకర్‌రెడ్డి, కటారి వీరన్న, రవి, చెంగల వెంకటసుబ్బయ్య, పాలగిరి సుదర్శన్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, సురేంద్రనాథ్‌రెడ్డి, అల్లాడురమణారెడ్డి, ఓబుల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నాగలక్ష్మిదేవికి డాక్టరేట్ ప్రదానం

వీరపునాయునిపల్లె: యోగివేమన యూనివర్సిటీ తెలుగు విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వినోదిని పర్యవేక్షణలో ఒక దశాబ్దపు రాయలసీమ, సాహిత్య విమర్శ, ఒక అధ్యయనం 1981-90 అనే అంశంపై పరిశోధన చేసిన నాగలక్ష్మిదేవి డాక్టరేట్ పొందారు. ఈమె జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో దాదాపు 40కి పైగా పాల్గొని పత్ర సమర్పణ చేశారు. ప్రస్తుతం ఈమె వీరపునాయునిపల్లె వీఆర్ఎస్ డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకురాలిగా సేవలందిస్తున్నారు. కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ సుబ్బానాయుడు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

సోలార్ పంపుసెట్లతో కరెంటు లేకుండా సాగునీరు

వల్లూరు: వసోలార్ పంపుసెట్లతో విద్యుత్ లేకుండానే పంటలకు సాగునీరు అందించవచ్చని ఎంపీడీవో సాంబశివారెడ్డి, ఏపీడీ విజయకుమారి తెలిపారు. మండల పరిధిలో ఎన్టీఆర్ జలసిరి ద్వారా సోలార్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసి విద్యుత్ లేకుండా బోర్ల నుంచి నీటిని పంటలకు సాగు చేపడుతున్నారు. ఇది విజయవంతం కావడంతో బుధవారం పైదుకూరు క్లస్టర్‌లోని రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏపీడీలు రాఘవేంద్రనాథ్,హరినాథ్, ఏపీవో రాధిక, నెడ్‌క్యాప్ బీఎం సత్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.

భార్యను తిట్టాడని అన్నపై దాడి

● పోలీసుస్టేషన్‌లో ఇరువురి ఫిర్యాదు

చెన్నూరు: భార్యను తిట్టాడని పైగా ఒంటిపై వేసుకున్న బట్టలు చిరిగిపోయేందుకు కారణమయ్యాడంటూ ఆగ్రహించిన తమ్ముడు అన్నపై దాడి చేయడం జరిగింది. ఈ విషయమై స్థానిక పోలీసుస్టేషన్‌లో అన్నదమ్ములు ఇరువురు ఫిర్యాదు చేసుకోగా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వినోద్‌కుమార్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు... బుచ్చంపల్లెకు చెందిన సుబ్బన్న, చైతన్య అన్నదమ్ములు. వీరిలో అన్నయ్య మైదుకూరులో, తమ్ముడు కమలాపురంలో వివాహం చేసుకున్నారు. గత కొంత కాలంగా తమ్ముడి భార్యకు, అన్న సుబ్బన్నకు మాట పట్టింపులొచ్చాయని, అవికాస్తా పెద్దవి కావడంతో మంగళవారం రాత్రి తమ్ముని భార్యను తిట్టడంతో పాటు ఆమె ఒంటిపై వేసుకున్న నైటీ చిరిగిపోయేందుకు కారణమయ్యాడు. విషయం తెలిసిన తమ్ముడు చైతన్య అన్న తలపై కర్రతో కొట్టడంతో తీవ్రగాయాలయ్యాయి. ఈ మేరకు ఇరువురు ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకోగా కేసులు నమోదు చేయడం జరిగింది.

ఆసుపత్రి అభివృద్ధికి అందరి సహకారం అవసరం

పెండ్లిమర్రి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం అభివృద్ధికి అందరి సహకారం అవసరమని ఆసుపత్రి సలహా కమిటీ చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆసుపత్రిని పరిశీలించి అక్కడి వైద్యసిబ్బందితో మాట్లాడారు. ఏవైనా సమస్యలు వుంటే తెలపాలని, టీకాలు, మందుల కొరత వుంటే చెప్పాలన్నారు. సిబ్బంది మాట్లాడుతూ ముఖ్యంగా ఆసుపత్రిలో తాగునీటి సమస్య వుందని, ఏఎన్ఎం పోస్టు ఖాళీగా వుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు గంగిరెడ్డి, మార్కెట్‌యార్డు డైరెక్టర్ అయ్యవారురెడ్డి, నారాయణరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, రామనాథ్ పాల్గొన్నారు.

భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించాలి

సీకేదిన్నె: పంటలు సాగు చేసే ముందు భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించాలని జేడీఏ ఠాగూర్‌నాయక్ తెలిపారు. బుధవారం బోడెద్దులపల్లె గ్రామంలో జేడీఏ వ్యవసాయశాఖ అధికారులతో కలిసి చంద్రన్న రైతు క్షేత్రాలను పరిశీలించి మాట్లాడారు. వ్యవసాయంలో యాంత్రీకరణను ఉపయోగించుకొని కూలీల ఖర్చు, సమయం ఆదా చేసుకోవాలన్నారు. రసాయనిక ఎరువులు విరివిగా వాడడంతో పాటు పంట మార్పిడి చేయకపోవడం వల్ల భూసారం నిర్వీర్యమైపోయిందని, తిరిగి భూసారాన్ని పెంపొందించేందుకు పాత పద్ధతుల్లో ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు. ఏడీఏ నరసింహారెడ్డి మాట్లాడుతూ ఒక నాటు ఆవును పెంచుకోవడం వల్ల పదెకరాలు వ్యవసాయం చేయవచ్చన్నారు. ప్రభుత్వం రైతులకు సీతాఫలం, ఉసిరి, జామ తదితర మొక్కలను పొలాలు, పెరట్లో పెంచుకునేందుకు ఉచితంగా అందజేస్తోందన్నారు. అనంతరం శ్రీవరిసాగును పరిశీలించారు. వరిసాగులో కాలిబాట వల్ల గాలి, వెలుతురు ప్రసరించి పంటను తెగుళ్ల బారి నుంచి కాపాడుతుందన్నారు. కార్యక్రమంలో ఏవో సుమలత్‌రెడ్డి, ఏవోలు గంగాధర్‌రెడ్డి, కవిత, ఎంపీఈవోలు పావని, శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.


చంద్రన్నరైతుక్షేత్రంలో పంటను పరిశీలిస్తున్న జేడీఏ ఠాగూర్‌నాయక్

చట్టసభలలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి

● బీసీ సంకల్పయాత్రలో అవ్వారు మల్లికార్జున

కమలాపురం రూరల్/వల్లూరు: చట్టసభల్లో బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించాలని బీసీ మహాసభ జాతీయ కన్వీనర్ అవ్వారు మల్లికార్జున తెలిపారు. బీసీ మహాసభ జాతీయ కన్వీనర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీసీ రాజకీయ సంకల్పయాత్ర బుధవారం కమలాపురం, వల్లూరుకు చేరుకుంది. ఈ సందర్భంగా అవ్వారు మాట్లాడుతూ దేశ జనాభాలో 50శాతం, రాష్ట్ర జనాభాలో 53 శాతం బీసీలు వున్నారని, రాజ్యాంగ పరమైన హక్కులు వున్నప్పటికీ అమలుకు నోచుకోలేదన్నారు. దీనికి పాలక ప్రభుత్వాలు అస్తవ్యస్త విధానాలే కారణమన్నారు. పాలక ప్రభుత్వాలను నిలదీసే సత్తా వున్నప్పటికీ నాయకత్వం అనైక్యత వల్ల పాలకులు మభ్యపెట్టి మోసం చేసి బీసీ ఓట్లు దండుకుంటున్నారని, చట్టసభల్లో రిజర్వేషన్లపై పార్లమెంట్‌లో సాధించుకునేందుకు బీసీ నాయకత్వంలో ఐక్యం రావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. బీసీ ఉద్యోగులకు పదోన్నతులు, రిజర్వేషన్లు అమలు చేయాలి, బీసీ సబ్‌ప్లాన్ అమలు చేయాలి, ఇతరులను బీసీలో చేర్చే ప్రయత్నాలు వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాలు సమర్పించారు. కార్యక్రమంలో బీసీసంఘం రాయలసీమ అధ్యక్షుడు కె.మునెయ్య, నరసింహులు, సుంకర నాగేశ్వరరావు, రామమోహన్, తదితరులు పాల్గొన్నారు.

వినాయక చవితికి పోలీసుల అనుమతి తప్పనిసరి

సింహాద్రిపురం: చవితి సందర్భంగా వినాయక ప్రతిమలను నిలబెట్టే వారు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ సంజీవరెడ్డి పేర్కొన్నారు. అనుమతి కావాలనుకున్న వారు ఐదుగురు కమిటీ సభ్యులు స్టేషన్‌కు వచ్చి పేరు నమోదు చేసుకోవాలన్నారు. లేనిపక్షంలో ఎలాంటి సంఘటనలు చోటుచేసుకున్నా సభ్యులే బాధ్యులవుతారన్నారు. ఆర్కెస్ట్రా తదితర కార్యక్రమాలు ఏర్పాట్లు చేసుకునే వారు పోలీస్ స్టేషన్‌లో తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. విద్యుత్ అధికారులతో కూడా అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని ఎస్ఐ సూచించారు.

మట్కాతో జీవితం నాశనం చేసుకోవద్దు

వేంపల్లె: మట్కాతో జీవితం నాశనమవుతుందని, జూదానికి దూరంగా ఉండాలని పులివెందుల రూరల్ సీఐ రామకృష్ణుడు విజ్ఞప్తి చేశారు. మట్కా సమూల నిర్మూలనపై పోలీస్ యంత్రాంగం చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా పరివర్తన పేరుతో ఆటోలకు పోస్టర్లను వేయించారు. స్థానిక పోలీస్‌స్టేషన్ వద్దకు ఆటో డ్రైవర్లను పిలిపించి వారి ద్వారా ఆటోలకు మట్కా ఆడితే జీవితం నాశనం అవుతుంది అన్న నినాదాల పోస్టర్లను అతికించారు. కార్యక్రమంలో ఎస్ఐలు చలపతి, నరేంద్రకుమార్, హెడ్‌కానిస్టేబుళ్లు రమణారెడ్డి, బాలయ్య, బాబయ్య, సిబ్బంది పాల్గొన్నారు.



ఆటోలకు మట్కా నిర్మూలనపై పోస్టర్లను వేయిస్తున్న సీఐ రామకృష్ణుడు

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

చక్రాయపేట: మట్కా జూదం - వాటి దుష్ఫలితాలపై బుధవారం ఎంఈఓ రవీంద్రనాయక్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో చక్రాయపేట హైస్కూల్ నుంచి అంజన్ గురివిరెడ్డి, అశ్వర్థ్, హరివిష్ణు, గండి గురుకుల పాఠశాల నుంచి హరినాథ, సుబ్బరాయుడు, అభిషేక్, కస్తూర్బా పాఠశాల నుంచి గాయత్రి, శ్రీవాణి, అంజలి, నాగులగుట్టపల్లె పాఠశాల నుంచి జగన్‌మోహన్‌రెడ్డి, గురువర్మ, భూమిక, చిలేకాంపల్లె పాఠశాల నుంచి చంద్ర, సుప్రియ, మానస, మహదేవపల్లె పాఠశాల నుంచి నరేంద్ర, జ్యోతి, లోకేశ్వర్‌రెడ్డి ఎంపికయ్యారు. విజేతలకు ఎస్ఐ గోవిందరెడ్డి బహుమతులు అందించారు. కార్యక్రమంలో కస్తూర్బా ప్రిన్సిపాల్ సులోచనమ్మ, హెచ్ఎంలు రమణమ్మ, మునీశ్వర్‌రెడ్డి, భాస్కర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సునందనరావు ప్యానల్‌ను గెలిపించాలి



సునందనరావు ప్యానల్‌ను గెలిపించాలని కోరుతున్న దృశ్యం

పులివెందుల టౌన్: హౌస్ బిల్డింగ్ సొసైటీ ఎన్నికల్లో తమ ప్యానల్ అభ్యర్థులను గెలిపించాలని సునందనరావు ప్యానల్ నేతలు ప్రచారం నిర్వహించారు. బుధవారం పట్టనంలోని పలువురు ఓటర్ల వద్దకు తమ ప్యానల్ డైరెక్టర్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. తమ ప్యానల్ డైరెక్టర్ అభ్యర్థులను గెలిపిస్తే హౌస్ బిల్డింగ్ సొసైటీలో జరిగిన అక్రమాలను వెలికితీసి అర్హులకు న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు సునందనరావు, నరేష్, సతీష్‌కుమార్, రమణారెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శనీయుడు టంగుటూరి

పీసీసీ ఉపాధ్యక్షుడు తులసిరెడ్డి



టంగుటూరికి నివాళులర్పిస్తున్న తులసిరెడ్డి తదితరులు

వేంపల్లె: టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం అందరికీ ఆదర్శనీయమని పీసీసీ ఉపాధ్యక్షుడు నర్రెడ్డి తులసిరెడ్డి కొనియాడారు. ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని పురస్కరించుకుని వేంపల్లెలో తులసిరెడ్డి ఆధ్వర్యంలో టంగుటూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్ నేతలు ధ్రువకుమార్‌రెడ్డి, డాక్టర్ సుబ్రహ్మణ్యం, చెన్నకేశవ, మురళి, నరసింహారెడ్డి, సుబ్బరాయుడు, ఉత్తన్న, ప్రసాద్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ బాలుర, బాలికల హైస్కూళ్లలో టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించారు. ఉపాధ్యాయులు వెంకటేశం శెట్టి, శ్రీనివాసులు, మహేష్‌బాబు, ప్రసాద్ పాల్గొన్నారు.

గ్రంథాలయాల అభివృద్ధికి దాతలు సహకరించాలి

రూ. 5లక్షలు విలువైన స్థలం, భవనం రిజిస్ట్రేషన్ చేయించిన వైనం



స్థలం, భవనం పత్రాలను కార్యదర్శికి అందిస్తున్న దాత చెన్నారెడ్డి

వేంపల్లె: పది మందికి పరిజ్ఞానాన్ని పంచే గ్రంథాలయం ఏర్పాటుకు దాత ముందుకొచ్చాడు. రూ. 5లక్షల విలువైన స్థలం, భవనం గ్రంథాలయానికి రిజిస్ట్రేషన్ చేయించారు. వీరపునాయునిపల్లె మండల కేంద్రంలో శాఖాగ్రంథాలయానికి దాత సగిలి చెన్నారెడ్డి స్థలం, భవనం రిజిస్ట్రేషన్ పత్రాలను బుధవారం వేంపల్లె సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో గ్రంథాలయ శాఖ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులరెడ్డికి అందించారు. వేంపల్లెలో రిజిస్ట్రేషన్ చేయించిన అనంతరం పత్రాలను గ్రంథాలయ సంస్థకు అప్పగించినట్లు దాత చెన్నారెడ్డి తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రమణారెడ్డి దాతలు గ్రంథాలయ అభివృద్ధికి కృషిచేయాలని చేసిన విజ్ఞప్తి మేరకు స్పందించి స్థలాన్ని అప్పగించినట్లు అధికారులు తెలిపారు. దాతను కార్యదర్శి శ్రీనివాసులరెడ్డి అభినందించారు. వీరపునాయునిపల్లె లైన్‌మెన్ సుబ్రహ్మణ్యం, ప్రకాష్, శేఖర్, వేంపల్లె లైబ్రేరియన్ అబ్దుల్ షకూర్ పాల్గొన్నారు.

విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈఓ ప్రభావతి, ఎస్టీయూ నేత నరసింహారెడ్డి తదితరులు

వేంపల్లె: విద్యార్థులను భావిపౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని ఎంఈఓ ప్రభావతి, ఎస్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు నరసింహారెడ్డి పేర్కొన్నారు. వేంపల్లె క్రిస్టియన్ కాలనీలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు రెడ్డిమాలతి, శ్రీదేవి బదిలీ అయ్యారు. బుధవారం వారిని సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నాగన్న, జడ్పీ హైస్కూల్ హెచ్ఎం మేరీ పాల్గొన్నారు.

రాజీవ్‌కాలనీలో...

రాజీవ్‌కాలనీ ప్రాథమిక పాఠశాలలో బదిలీ అయిన ఉపాధ్యాయులు రాజానాయక్, కౌషిక్, ఓబుళరెడ్డిని సత్కరించారు. ఎస్టీయూ నేత సంగమేశ్వర్‌రెడ్డి, ఎంఈఓ ప్రభావతి, ఉపాధ్యాయులు గోవర్దన్ తదితరులు పాల్గొన్నారు. బదిలీ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులకు అతిథి భోజనం ఏర్పాటుచేశారు.

మట్టి విగ్రహాలనే వాడాలి

పులివెందుల టౌన్: వినాయక చవితి ఉత్సవాల్లో మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసి పర్యావరణాన్ని కాపాడాలని పర్యావరణ పరిరక్షకుడు రమణారెడ్డి తెలిపారు. గణపతి ఉత్సవాల్లో వినాయకుడిని మట్టితోనే తయారు చేసి నెయ్యితో దీపాలు వెలిగించి పూజలు చేయాలని సూచించారు. తద్వారా ప్రకృతి వనరులకు దెబ్బలేకుండా ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలపై దృష్టిపెట్టి పర్యావరణాన్ని కాపాడేందుకు నడుం బిగించాలని కోరారు.

వినియోగదారుల మన్ననలు పొందాలి

వేంపల్లె: వినియోగదారుల మన్ననలు పొందేలా వ్యాపార లావాదేవీలు నిర్వహించాలని వేంపల్లె ఎస్ఐ నరేంద్రకుమార్, టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర మాజీ కార్యదర్శి షబ్బీర్ సూచించారు. స్థానిక పులివెందుల రోడ్డులోని సమీర్ మోటార్స్, బజాజ్ షోరం ఆధ్వర్యంలో నూతన బైకులను ఎస్ఐ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన సేవలందిస్తే తప్పకుండా ఆదరిస్తారన్నారు. దేవస్థాన ఛైర్మన్ ఎద్దల కొండ్రాయుడు, మాజీ కోఆప్షన్ సభ్యులు సాధక్‌వల్లి, రఫిబాష, నిర్వాహకులు సమీర్, ఆరీఫా మస్తాన్, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



సమీర్ మోటార్స్ షోరూంలో నూతన బైకులను ఆవిష్కరిస్తున్న ఎస్ఐ నరేంద్రకుమార్

ప్రతి ఉద్యోగికీ బదిలీ తప్పనిసరి

లింగాల: ప్రతి ప్రభుత్వ ఉద్యోగికీ బదిలీ తప్పనిసరిగా ఉంటుందని పలువురు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. మురారిచింతల పాఠశాలలో ఉపాధ్యాయుడు నాగేంద్ర కోవరంగుట్టపల్లెకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నాగేంద్రకు తోటి ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుడు నాగేంద్రను సన్మానిస్తున్న తోటి ఉపాధ్యాయులు

పగటిపూటే విద్యుత్ సరఫరా చేయండి

ఏడీఈకి ఇడుపులపాయ రైతుల విజ్ఞప్తి

వేంపల్లె: రాత్రివేళల్లో విద్యుత్ సరఫరా చేయడం వలన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వరిమడుల్లో నీరు పారగట్టుకోవాలంటే భయాందోళనకు గురవుతున్నారని విద్యుత్ ఏడీ శ్రీకాంత్‌కు ఇడుపులపాయ రైతులు విజ్ఞప్తి చేశారు. ఉపసర్పంచు పోతిరెడ్డి శంకరయ్య, మాజీ ఉపసర్పంచు చలపతి, రైతులు బుధవారం ఏడీఈ శ్రీకాంత్‌ను కలిసి వినతిపత్రం అందించారు. రాత్రివేళల్లో వ్యవసాయపొలాల్లో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, పగటిపూట విద్యుత్ సరఫరా చేయించాలని విజ్ఞప్తిచేశారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని సానుకూల నిర్ణయం తీసుకోవాలన్నారు.